www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 48 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఆశ్వీయుజ శుద్ధ పంచమి

07-13 అక్టోబర్ 2024

వెల : ₹20/-

## మన సెక్యులరిజం

## ప్రజాశ్రేయస్సూ పర్వదిన పరమార్థమే!

అందరికీ
దుర్గాష్టమి, విజయదశమి
శుభాకాంక్షలు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

AllPhotos.Com




అదనపు కాపీల కోసం పాఠకులు, ఏజెంట్లు అక్టోబర్ 16లోగా జాగృతి కార్యాలయానికి 9959997013 నంబరుకు ఫోన్ చేసి లేదా వాట్సప్‌లో సంప్రదించవచ్చు.

పేజీలు : 250
వెల : 125/-

- 25 నుంచి 50 కాపీలు ఆర్డరు చేసిన వారికి 30 శాతం
- 51 నుంచి 99 కాపీలు ఆర్డరు పెట్టుకున్న వారికి 35 శాతం
- 100, ఆ పైన కాపీలకు 40 శాతం డిస్కౌంట్ లభిస్తుంది.
- పార్శిల్ ఖర్చులు అదనం

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

తెలంగాణ ఆడబిడ్డలందరికీ

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ..

హిందూ బంధువులందరికీ..

## దసరా శుభాకాంక్షలు



# అర్వింద్ ధర్మపురి

పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్**
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

**డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ**

### చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

**- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి**

'కు మారా! ఇక నీవు రాజ్యభారం స్వీకరించి, మాకు విశ్రాంతినివ్వాలి! నువ్వు కాదనకూడదు!' అని వృద్ధ పాలకుడు కోరడం, అందుకు యువరాజావారు 'మీ ఆజ్ఞ తండ్రి!' అంటూ ఎక్కడ లేని వినయంతో ఆ భారాన్ని మోయడానికి ఉరకడం, ఆపై పట్టాభిషేకం ఇవన్నీ కథలలో చదువుతాం. దీని పేరు రాచరికం. కానీ 2024లో కూడా ఆ సన్నివేశాలే పునరావృతమవుతున్నాయి. తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్‌కు పదోన్నతి కల్పించడం అలాంటి పాత కొత్త కథే. ఉప ముఖ్యమంత్రి అంటే, నాకు సహాయకుడు అని కాదు, ప్రజాసేవ కోసం చిరకాలంగా అతడు ప్రదర్శిస్తున్న సమరోత్సాహానికి గుర్తింపు అన్నారు ముఖ్యమంత్రి స్టాలిన్. సెప్టెంబర్ 28న డీఎంకే వజ్రోత్సవాలలో పట్టాభిషేక వార్త ప్రకటించి, పార్టీ శ్రేణులను ఆనంద సాగరంలో తేలియాడించారు. రెండురోజుల క్రితమే రిమాండ్ నుంచి వచ్చిన సెంథిల్‌బాలాజీ సహా నలుగురుకి మంత్రిపదవి ద్వారా ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారు.

నిరుడు ఇదే సెప్టెంబర్‌లో సనాతన ధర్మం గురించి అవాకులు చెవాకులు పేలినందుకు ఉదయనిధి రాజకీయ భవిష్యత్తుకు తెర పడిందని అంతా భ్రమపడ్డారు. సుప్రీంకోర్టు మంత్రిగా ఉంటూ ఒక మతం మీద అలాంటి వ్యాఖ్యలు చేయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలని తెలియదా? అని నిగ్గతీసింది. కానీ సనాతన ధర్మాన్ని అతడు డెంగ్యూతో, మలేరియాతో పోల్చడం, కరోనా వంటిదని వ్యాఖ్యానించడం దీర్ఘకాలిక యోజనతోనేనని ఇప్పుడు తేలింది. ధర్మాన్ని తూలనాడి హఠాత్తుగా డీఎంకే కీలక నేత అయిపోయాడు ఉదయుడు. మంత్రిమండలిలో నెంబర్ 2గా ఎదిగాడు. ఇప్పుడు ఇంకో అడుగు వేసి ఉప ముఖ్యమంత్రి అయ్యాడు. సనాతన ధర్మాన్ని దూషించినందుకు డీఎంకే అతడికిచ్చిన కానుక ఇది.

అప్పుడు కరుణానిధి అనారోగ్యం వల్ల సహాయకుడిగా తన కుమారుడు స్టాలిన్‌ని ఉప ముఖ్యమంత్రిని చేశారు. ఇప్పుడు ఐదు దశాబ్దాలుగా పార్టీలో పనిచేసిన వారందరినీ పక్కన పెట్టి తన కుమారుడినే స్టాలిన్ ఎందుకు ఉప ముఖ్యమంత్రిని చేశారో చెప్పాలని కోయంబత్తూరు ఎమ్మెల్యే, బీజేపీ మహిళా మోర్చా జాతీయ

**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఆశ్వీయుజ శద్ధ పంచమి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**మన సెక్యులరిజం**

కథ

**నేటి ఉద్యోగి**

- గంటి భానుమతి

20లో

ప్రత్యేక వ్యాసం

**ప్రజాశ్రేయస్సూ పర్వదిన పరమార్థమే!**

26లో

# జాగృతి

## సంపాదకీయం

అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్ సూచించారు. బీజేపీ నేత అడిగారు కాబట్టి ఈ ప్రశ్న నిరర్థకమని అనలేం. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, సమన్యాయం గురించి మాట్లాడే ఈ రాజకీయ పక్షానికి మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని తెలుసా? డీఎంకే అనే ఏమిటి? నిన్న యూపీఏ ఇప్పుడు ఇండీ కూటమి పార్టీలన్నీ వారసత్వ రాజకీయాలకు యథాశక్తి ప్రోత్సాహం కల్పించినవే, కల్పిస్తున్నవే. సోనియా రాహుల్‌గాంధీకి పట్టం కట్టింది. నిజానికి నెహ్రూ నుంచి ఈ 'కట్టడం' గాంధీ కుటుంబంలో పటిష్టంగా సాగుతోంది. శరద్ పవార్ తన కుమార్తె సుప్రియా సూలేకు పగ్గాలు అప్పగించారు. ములాయం సింగ్ యాదవ్ కుమారుడు అఖిలేశ్‌కు

## నాస్తిక బానిసత్వం

పట్టాభిషేకం చేసి ప్రశాంతంగా కన్నుమూశారు. లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వికి పార్టీని అప్పగించి నిశ్చింతగా జైలుకి వెళ్లారు. కశ్మీర్‌లో ఎన్‌సీ, పీడీపీ; జార్ఖండ్‌లో జేఎంఎం; తెలంగాణలో బీఆర్ఎస్ వారసులను జాతికి అంకితం చేశాయి.

ఉదయనిధి 2021లో చపాక్-తిరువళికేణి స్థానం నుంచి అసెంబ్లీకి వెళ్లారు. అన్నట్టు ఇక్కడ నుంచే వారి పితామహులు కరుణానిధి మూడుసార్లు ఎన్నికయ్యారు. ఆ వెంటనే యువరాజుని మంత్రివర్గంలోకి తీసుకుని రాష్ట్రాన్ని గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రగతిపథంలో పరిగెత్తించే అవకాశం ఇవ్వాలని పార్టీ శ్రేణులు పట్టుపడుతూ సలిపేశాయట. తప్పేదేముంది? ప్రజాభీష్టమాయె! డిసెంబర్ 2022లో యువజన సంక్షేమం, క్రీడల శాఖ ఇచ్చారు. కుమారుడి ప్రతిభా పాటవాలకి మెచ్చి తరువాత ప్రత్యేక కార్యక్రమాల అమలు, దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం, గ్రామీణ రుణభారం వంటి విభాగాలు కూడా కట్టబెట్టారు. స్టాలిన్‌లా కాకుండా ఉదయనిధి అటు పార్టీలోను, ఇటు మంత్రిమండలిలోను శరవేగంతో ఎదిగాడు. పువ్వు పుట్టగానే పరిమళించడం అంటే ఇదే మరి! స్టాలిన్ 1973 నుంచి పార్టీ పదవులలో ఉన్నప్పటికీ 2006లో జనరల్ కౌన్సిల్‌కు ఎన్నికై తరువాత తండ్రి మంత్రిమండలిలో నింపాదిగా చోటు దక్కించుకున్నారు. ఇంత జాప్యం తన కుమారరత్నానికి అవసరమా? అంత నిరీక్షణలో ఉంచడం భావ్యమా? గుర్తించిన వెంటనే ప్రతిభకు పట్టం కట్టొద్దా! ఇవేమీ కాకున్నా 2026లో జరిగే శాసనసభ ఎన్నికలకీ, తరువాత డీఎంకే ప్రభుత్వానికి (ఒకవేళ వస్తే) నాయకత్వం వహించడానికీ ఈ మాత్రం ముందుచూపు అవశ్యం. స్టాలిన్ చర్యలో కాస్త త్యాగం ఉంది. తండ్రి మాదిరిగా సుదీర్ఘకాలం పాలించిన సీఎం అన్న బిరుదు కోసం వెంపర్లాడకుండా ఒక్క దఫాతోనే సంతృప్తి పడి, పగ్గాలు కొడుక్కి ఇచ్చేస్తున్నారు. ఈ దఫా పదవీకాలం పూర్తి కాకుండానే ఎన్నికలకి కాస్త ముందు ఉదయుడిని ముఖ్యమంత్రిని చేసినా ఆశ్చర్యం లేదు.

పార్టీలో అనుభవజ్ఞులకు గుర్తింపు లేదు సరే. కుటుంబంలో ఉన్న అనుభవాన్ని కూడా ఖాతరు చేయలేదు స్టాలిన్. అన్న అళగిరి, సోదరి కనిమొళి, బావలూ, వారి సంతానమూ ఉన్నారు. కానీ ప్రతిభ ఉదయుడి సొత్తని స్టాలిన్ నమ్మారు. ఉదయుడి పట్టాభిషేకం పట్ల ప్రజలు ఎదురు చూసేటట్టు చేసే బాధ్యత డీఎంకే మీడియా విజయవంతంగా నిర్వహించింది. సమన్యాయం, సాంఘిక న్యాయం కోసం పోరాటమంటూ వచ్చిన ద్రవిడ ఉద్యమాన్ని చీల్చుకు వచ్చిన డీఎంకేలో అది మచ్చుకైనా ఉందా? ఆ పార్టీ మహిళలకు, దళితులకు ఇస్తున్న స్థానం ఏపాటిది? ఈ పోకడలు ఇంత యథేచ్ఛగా సాగడానికి పార్టీలనే కాదు, వాటి శ్రేణులనీ, ఆఖరికి ప్రజలనీ కూడా తప్పు పట్టవలసిందే. ★

40లో

కథ

**మన ఇంటి పాదరింటి పువ్వు**

- బి.ఎల్.గాయత్రి





దేవుళ్ల ఆస్తులకు ఏదీ జవాబుదారీ? (దైవమాన్యం) - 11
వరద బీభత్సంలోనూ రైల్వేల అంకితభావం (జాతీయం) - 14
జనం వద్దకు బీజేపీ.. సభ్యత్వ నమోదు ముమ్మరం (ఆంధ్రప్రదేశ్) - 16
గురువును మించిన శిష్యులు (అంతర్జాతీయం) - 24
'సంస్కృతి అంటే వివిధ సంస్కారాల ప్రాతినిధ్యశక్తి' - 30
పెడనలో అర్ధరాత్రి అరాచకం (ఉన్మాదం) - 32
'గురుకులాల పునఃఆవిష్కరణే మార్గం' (సవనవోన్మేషం) - 34
"పోస్ట్" (ప్రత్యేక వ్యాసం) - 36
చదరంగ 'విశ్వగురువు' భారత్! (క్రీడ) - 43
వెండితెరను ఎరుపెక్కించిన 'దేవర'! (సినిమా) - 50



సెక్యులరిజం అన్న మాట వినగానే సాధారణ ప్రజానీకం బూతుపదం విన్నట్టు ముఖం చిట్లించుకునేటట్టు చేసిన ఘనత భారత ప్రతిపక్షాలది. సెక్యులరిజం అంటే దగాకు పర్యాయపదంగా మార్చేసిన ఘనత కాంగ్రెస్, కమ్యూనిస్టులకు చెరిసగం దక్కుతుంది. ఓట్ల కోసం మైనారిటీలను బుజ్జగించడానికి చాలా పార్టీలు మోగించే నాదస్వరమే ఇక్కడి సెక్యులరిజం. దేశాన్ని దోచుకున్నా, ఆర్థిక అవకతవకలతో ప్రజలు చీకొట్టినవారు, కుటుంబ పార్టీల వాళ్లు కూడా సెక్యులరిజం పేరుతో మళ్లీ గద్దెనెక్కడానికి ప్రయత్నించడం ఈ దేశ దౌర్భాగ్యం. సెక్యులరిజం అనే ఒకే ఒక్క భూతాన్ని చూపించి ఈ దేశ ప్రగతిని మూడు దశాబ్దాలు వెనక్కి నెట్టేసిన ఘనత విపక్షాలది. సెక్యులరిజం గురించి ప్రశ్నిస్తే, విభేదిస్తే, ఆఖరికి దాని మూలాలను చర్చించే ప్రయత్నం చేసినా రౌరవాది నరకాలు పట్టిపోతారన్నంతగా శాపనార్థాలు వర్షిస్తాయి. ఇంతకీ సెక్యులరిజం అంటే విపక్ష శిబిరానికి తెలిసిన అర్థం ఏమిటి? దాని మూలాలు ఎక్కడివి? స్ఫూర్తి ఏమిటి? విపక్షాలకి తెలిసినది కేవలం హిందూత్వను తిట్టడమే. ఆర్ఎస్ఎస్, బీజేపీ, సంఘపరివార్ సంస్థలను దుమ్మెత్తి పోయడం. ఇందుకు తాజా ఉదాహరణ తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి దేశంలోని సెక్యులరిజానికి వ్యతిరేకంగా చేసిన ఒక వ్యాఖ్య, ఆ వెనుకే విపక్ష శిబిరం పెట్రేగిపోయిన తీరు.

సెక్యులరిజం ఐరోపా నుంచి వచ్చిన ఆలోచన. దానికి భారతదేశంలో స్థానం లేదు అంటూ తమిళనాడు గవర్నర్ రవి చేసిన వ్యాఖ్య పెద్ద దుమారమే లేపింది. రాజ్యాంగ పదవికి ఇలాంటి వ్యక్తిని ఎలా నియమిస్తారు అంటూ వెంటనే విమర్శలు వెల్లువెత్తాయి. ఇప్పుడు సెక్యులరిజం భారత్‌కు అవసరం లేదంటున్న ఈ వ్యక్తి రేపు అసలు రాజ్యాంగమే అవసరం లేదని అన్నా ఆశ్చర్యపోనక్కర లేదని పలువురు విపక్ష నాయకులు వీరంగం వేశారు. కన్యాకుమారిలో సెప్టెంబర్ 24న జరిగిన ఒక కార్యక్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్య చేశారు. గవర్నర్ వ్యాఖ్య పట్ల బీజేపీయేతర పక్షాలన్నీ కత్తులు దూశాయి. డీఎంకే ప్రభుత్వంతో గవర్నర్‌కు ఉన్న విభేదాలు ఈ వివాదానికి ఇంత ప్రచారం తెచ్చాయి తప్పితే, ఇది ఇంత దుమారం రేపవలసిన అంశం కానేకాదు. సెక్యులరిజం నిజరూపం, సెక్యులరిస్టుల ముసుగు గురించి ఈ దేశానికి ఎప్పుడో అర్థమైంది. కాంగ్రెస్, స్వయం ప్రకటిత మేధావి వర్గం ఈ దేశ ప్రజల మీద అనేక అవాంఛనీయ పోకడలను రుద్దింది. అందులో ఒకటి వక్రభాష్యాలతో జుగుప్సాకరంగా తయారైన సెక్యులరిజం. అసలు అది మన దేశ అంశమే కాదు, ఐరోపావారిది అన్నారు గర్నవర్. ఐరోపాలో చర్చ్‌కీ, రాజ్యానికీ మధ్య మొదలైన అధిపత్య పోరు నుంచి సెక్యులరిజం జనించింది. భారత్ మౌలికధర్మంలోనే సెక్యులరిజం ఉంది. ఆ ధర్మం నుంచి ఈ నేల ఎందుకు దూరంగా జరుగుతుంది? అందుకే సెక్యులరిజం భారత్‌కు అవసరం లేదు అన్నారు గవర్నర్.

1950 ఆమోదించిన రాజ్యాంగంలో లేని సెక్యులరిజం పదాన్ని 1976లో దేశంలో అత్యవసర పరిస్థితి, వాక్ స్వాతంత్ర్యం లేని కాలంలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నాటి ప్రధాని ఇందిరా గాంధీ చొప్పించిన విషయాన్ని కూడా గవర్నర్ గుర్తు

ఆర్.ఎన్.రవి

# మన సెక్యులరిజం

చేశారు. వెంటనే దాడి మొదలయింది. సెక్యులరిజం లేదా రాజకీయాల నుంచి మతాన్ని దూరంగా ఉంచడం అనేది భారత రాజ్యాంగంలో అంతర్భాగ మని సీపీఎం నాయకురాలు బృందా కారత్ సెలవిచ్చారు. నాకు తెలిసి గవర్నర్ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవి చేపట్టారు. రేపు రాజ్యాంగం కూడా విదేశీ అనవచ్చు. ఆర్ఎస్ఎస్ అవగాహన ఇంతవరకే అని ఆమె అన్నారు. ఆయనొకసారి రాజ్యాంగం చదవాలి అని నిరక్షరకుక్షులైన డీఎంకే నాయకులు పాఠాలు మొదలెట్టేశారు. సెక్యులరిజం మౌలిక ధర్మం పరమత సహనం అనే లక్షణాన్ని గాలికి వదిలి హిందూ ధర్మాన్ని డెంగ్యూతో, కరోనాతో పోల్చిన పార్టీ ఇది. హత్యల మీద హత్యలు చేసినవాడు కూడా సెక్యులరిస్టును అని ప్రకటించుకుంటే అతడిని రాజ్యాంగ పరిరక్షకునిగా చూడాలన్నదే నేటి విపక్ష శిబిర ప్రధాన సూత్రం.

అయోధ్య ఉద్యమం ఈ దేశంలో సెక్యులరిజం అనే మేడిపండును తునాతునకలు చేసింది. దాని పొట్ట పగిలిన తరువాత బయటకొచ్చిన పురుగులు జనానికి రోత కలిగించాయి. అయినా ఇంకా ఆ పురుగులనే ప్రేమించి తీరాలని చెబుతున్నారు సెక్యులరిస్టులు.

సెక్యులరిజం లేదా లౌకికవాదం ప్రథమ ప్రధాని నెహ్రూ 'జేబుబొమ్మ' అని పలువురు వ్యంగ్యంగా చెబుతూ ఉండేవారు. ఈ భావనను దేశ ప్రజల మీద రుద్దినవారు ఆయనే. అయినా నాటి కాంగ్రెస్‌లో సెక్యులరిజం అనే భావన మీద కాని, అసలు నెహ్రూ ప్రవచించిన సెక్యులరిజం మీద ఏకాభిప్రాయం లేనేలేదు. ఒక ప్రశ్న మాత్రం ఎప్పటికీ వినిపిస్తుంది. రాజ్యాంగ నిర్మాతలు/జవాహర్‌లాల్ నెహ్రూ పరిహరించిన 'సెక్యులరిజం' అన్న పదాన్ని, , రాజ్యాంగ రచన జరిగిన సరిగ్గా పాతకేళ్లకు ఇందిరాగాంధీ ఎందుకు జొప్పించారు? కొత్తగా స్వేచ్ఛను పొందిన భారత్ సెక్యులర్ అన్న పదాన్ని రాజ్యాంగంలో చేర్చుకోవడానికి నిరాకరించింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆ పదానికి వ్యతిరేకి. కానీ అత్యవసర పరిస్థితి వంటి నియంతృత్వంలో దొడ్డిదారిని రాజ్యాంగంలోకి చొరబడిన సెక్యులర్ అన్న పదానికి ఎందుకీ రాచమర్యాద? నాడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన చర్చ ఆ పదాన్ని నిరాకరిస్తే, 1976 నాటి పచ్చి నియంతృత్వం జాతి నెత్తిన పెట్టింది. ఇది భారత చరిత్రలో కనిపించే పెద్ద వైరుధ్యం.

1961 మొదట్లో నాటి కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డి భావనగర్‌లో సెక్యులరిజం అనే అంశం గురించి వ్యక్తీకరించిన భావాలు ఎలా ఉన్నాయో చూద్దాం. అవి నెహ్రూ జీవించి ఉన్న రోజులే కూడా. మన విజ్ఞానం ఆధ్యాత్మిక బీజాలు కలిగి ఉంటుంది. కానీ మన రాజ్యాంగం విమత పద్ధతిని అనుకరిస్తూ ఉంటుంది. ఇది ఆశ్చర్యం కలిగించే మాట నిజమే. కానీ ఇక్కడ సెక్యులరిజం అంటే విమత తత్వమని గాని, భౌతిక వాంఛలకు ప్రాధాన్యం ఇచ్చేదిగా గాని భావించడం సరికాదు. అది అన్ని మతాల పరమార్థం ప్రకటించేది అని గమనించాలి. ఇలాంటి ఒక విశ్వమతాన్ని సాధించేందుకు భిన్న భిన్న మార్గాలు ఉంటాయని, చారిత్రకంగా మనమంతా వేర్వేరు మతాలకు చెందిన వారమే అయినా ఒకే భగవానుని కుటుంబంలోని వారమని అనుకోవాలి. ఇదే రాజ్యాంగంలోని సెక్యులర్ భావనకు అర్థం. ఇదే సంజీవరెడ్డి ఉపన్యాస సారాంశం. కాబట్టి వసుధైక కుటుంబకం అన్న భావనే మన సామాజిక చోదకశక్తిగా ఉండాలి. ఇది నాటి కేంద్ర ప్రభుత్వం అనుసరించిన విధానానికి పూర్తి భిన్నమైన దృక్పథం. స్థూలంగా చెప్పాలంటే గాంధీజీ కల్పన అయిన రామరాజ్య స్థాపనకు కూడా కాంగ్రెస్ కపోల కల్పిత సెక్యులరిజంలో చోటులేదు. నెహ్రూ ముద్రిత సెక్యులరిజం అంటే వట్టి రాజకీయ చింతన లేదా ఆర్థికాంశాలతో కూడినదే. దీని నుంచి కొంచెం బయటపడాలన్నదే సంజీవరెడ్డి భావనగా కనిపిస్తుంది.

భారతభూమిలో అనాదిగా రాజ్యానికీ, ఆధ్యాత్మిక చింతనకీ నడుమ ఉన్న బంధం ఎలాంటిది? అంటే రాజకీయాలకీ, అది సమాజం మీద చూపే ప్రభావానికీ మధ్య దూరం ఎంత? అది వసిష్ఠునికీ, రామచంద్రుడికీ; కృష్ణార్జునులకీ, చాణక్య చంద్రగుప్తులకీ, విద్యారణ్య, బుక్కరాయలకీ; సమర్థ రామదాసు, శివాజీలకీ నడుమ ఉన్న బంధం మాత్రమే. మన స్వరాజ్యం రామరాజ్యంగా ఆవిర్భవించాలి. మానవ ప్రయత్నంతో సాధ్యంకాని పనులు ప్రార్థన చేత దైవం ప్రసాదిస్తాడని గాంధీజీ పలు సందర్భాలలో చెప్పడం నాటి కాంగ్రెస్ నేతల అనుభవంలోనిదే. మౌర్య చంద్రగుప్తుడు అంత్యదశలో

జైనం స్వీకరించి, శ్రావణబెళగొలా చేరుకున్న సంగతి తెలిసినదే. ఆయన వంశానికే చెందిన అశోక చక్రవర్తి ఆనాడే మతాల మధ్య సామరస్యం గురించి ప్రస్తావించడం గొప్ప అంశం. అయితే ఆ పరిణామాలు, వాటి పునాదులు విదేశీ చింతన ఆధారంగా ఏర్పడినవి కావు. ఆ అవకాశం నాడు లేదు, నిజమే. కానీ వాటి దృష్టికోణం నేడు చెబుతున్న సెక్యులరిజం కంటే విశాలమైనది. భారతీయత సర్వధర్మ సమభావన అనే సూత్రం మీద నిర్మించారు. ఇది విదేశీ సెక్యులరిజం అన్న భావనకు ఎంతో పూర్వం వచ్చింది. దీనినే గాంధీజీ ముందుకు తీసుకువచ్చారు. మధ్య యుగాలలో చర్చ్ స్వరూపం, రాజ్య పరిధి మధ్య గీత బాగా పలచనిది. అమెరికా, బ్రిటన్, జర్మనీ, టర్కీ ఇవన్నీ కూడా మత ప్రమేయాన్ని, రాజ్యం స్వేచ్ఛనీ ఒక ప్రయోజనంతో, ఆధునిక దృష్టితో అంచనా వేశారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత సెక్యులరిజం స్వరూపం ఇంకాస్త మారింది. ఇందుకు కారణం ఉదారవాదం. రెండో ప్రపంచ యుద్ధం తరువాత వలసలు పెరిగాయి. వలస వచ్చినవారికి, లేదా దేశ ప్రజలు తెచ్చుకున్నవారికి హక్కులు వచ్చాయి. వీరి కోరికలు ఇప్పుడు వెర్రి తలలు వేసి ఉండవచ్చు. కానీ ఆ రోజున అంతా సామరస్యంగా జీవించడానికి వీలుగా సెక్యులరిజం పట్ల విశేషం నమ్మకం ప్రదర్శించారు. కానీ నేడు ఆ నమ్మకం పాశ్చాత్య దేశాలలో సడలిపోతున్నది. అందుకు వలస వచ్చిన దృక్పథంలో వచ్చిన మార్పు. మళ్లీ మతం, అది కూడా ఒక మతం వేరే రూపంలో ఆధిపత్యం చెలాయించడానికి రక్తపాతంతో కూడిన కుట్రలకు పాల్పడుతున్న నేపథ్యంలోనే సెక్యులరిజం గురించి పునరాలోచనకు ఆస్కారం ఏర్పరిచింది. ఈ పరిణామాన్ని అంచనా వేయడం దగ్గర భారత

జస్టిస్ పతంజలిశాస్త్రి

సెక్యులరిస్టులు, ఉదార వాదులు దారుణంగా విఫలమయ్యారు.

అశోకుడి శిలాశాసనాలు కొన్ని గుర్తించారు. మన ఎర్రగుడిలో కూడా కొన్ని ఉన్నాయన్న సంగతి మనందరికీ తెలుసు. అశోకుని పన్నెండవ శిలాశాసనంలోని ఒక ప్రస్తావన ఆధునిక సెక్యులరిస్టులకు కనువిప్పు. 'అందరు మతస్థులను, ఆ మతంలోని సన్యాసులను, గృహస్థులను దానాలతో గౌరవించాలి. అన్ని మతాల వారి ఆధ్యాత్మిక శక్తి వృద్ధికావడం అత్యంత అవసరం. నీ వాక్కును నీవు పరిరక్షించుకో. నీ మతాన్ని నీవు శ్లాఘించుకో. కానీ అన్య మతాలను దూషించకు. అవసరమైనప్పుడు అన్య మతాలను, దాని అవలంబీకులను సముచిత రీతిన సత్కరించు. ఇందుకు భిన్నంగా వ్యవహరించినట్టయితే నీ సొంత మతానికీ అన్య మతానికీ అపచారం చేసినట్టే. అన్ని మతాల పట్ల సమన్యాయ, సమత్వమే పూజనీయం'. ఇది ఆధునిక భారతీయ సెక్యులరిజంలో కనిపిస్తుందా? గుడ్డెద్దు చేలో పడినట్టు వ్యవహరించే ఇవాళ్టి సెక్యులరిస్టులకు అర్థమవుతుందా? ఇది గొంతు తప్ప ఆత్మ లేని శుష్కవాదమనేది అందుకే. సెక్యులరిజం అన్ని మతాలను సమంగా గౌరవించేదిగా ఉండాలి. సెక్యులరిజం ఇచ్చిన స్వేచ్ఛను ఉపయోగించుకుని తమ మతం వారికి (ఆశ్రయం ఇచ్చిన గడ్డ మీదనే) వేరే దేశం కావాలని కోరేందుకు దోహదపడేదిగా, వేర్పాటువాదానికి ఆయుధంగా ఎవరూ అర్థం చేసుకునేదిగా ఉండరాదు. ఇలా ఎందుకు అర్థం చేసుకుంటున్నారు? పెడార్థాలు తీస్తున్నారు? ఈ జాఢ్యం ఇప్పటిది కూడా కాదు. భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పతంజలిశాస్త్రి మే 17,1955న తిరువయ్యూర్ దేవస్థానం ఏర్పాటు చేసిన అఖిల కేరళ హిందూ మత సాంస్కృతిక మహాసభలలో చేసిన ప్రారంభోపన్యాసాన్ని 'జాగృతి' (మే 27,1955,పే.11) వ్యాసరూపంలో అందించింది. మన కుహనా సెక్యులరిస్టుల జాఢ్యానికి ఇందులో సమాధానం దొరుకుతుంది. అటు చారిత్రక జాడ, ఇటు రాజ్యాంగ నిర్మాతల స్ఫూర్తి మేళవిస్తూ ఆయన వెల్లడించిన అభిప్రాయాలు శిరోధార్యాలు.జస్టిస్ పతంజలిశాస్త్రి భారత రెండో (నవంబర్ 7,1951–జనవరి 4,1954) ప్రధాన న్యాయమూర్తి.

తమిళనాడు గవర్నర్ చెప్పినట్టు సెక్యులరిజం అన్న మాట రాజ్యాంగంలో చేరినది 1976లోనే. కానీ అప్పటికే నెహ్రూ పుణ్యమా అని ఈ అంశం మీద తీవ్ర వాదోపవాదాలు సాగాయి. వాటి సారాంశం దురదృష్టవశాత్తు మన దేశ చరిత్ర, దాని తాత్వికతలతో సంబంధం లేకుండా, పాశ్చాత్య భావనలకు దాస్యం చేసేవిగా రూపుదిద్దుకున్నాయి. ఈ ప్రమాదకర ధోరణిని, విధ్వంసాన్ని గుర్తించిన

వారు పలువురు ఉన్నారు. తన పాలనాకాలంలో వ్యవస్థలకు భారతీయత అంటకుండా నెహ్రూ జాగ్రత్త పడిన మాటను కాదనలేం. సెక్యులరిజం కూడా అలాంటిదే. చాలా వ్యవస్థలు, ఆలోచనలు ఆయన తదనంతరం కొంత మారాయి. కానీ సెక్యులరిజం మరింత ప్రమాదకరంగా పరిణమించింది.

'మన రాజ్యం సెక్యులర్ రాజ్యమని చెబుతున్నారు. చాలా అపార్థాలకు గురి అవుతున్న మాట ఇది. రాజ్యాంగంలో ఎక్కడా ఉపయోగించని మాట' అన్నారు జస్టిస్ పతంజలిశాస్త్రి. అది ఆనాటికి రాజ్యాంగం లేదు కాబట్టి ఆ మాటనూ జోడించారాయన. వారి అభిప్రాయాలు ఇలా సాగాయి:

సెక్యులర్ అంటే 'మత ప్రమేయం లేని' అని అర్థం. రాజ్యానికి సంబంధించినంత వరకు 'రాజ్యమతం లేని' అని వ్యాఖ్యానించుకోవడం సమంజసం. అంటే, రాజ్యం ఒక మతాన్ని సమర్థించదు. ఎట్టి విచక్షణా లేకుండా అన్ని మతాలను సమానంగా పరిగణిస్తుంది అని చెప్పుకోవచ్చు. ఇంకా, ప్రభుత్వం నిర్వహించే విద్యా సంస్థలలో ఆధ్యాత్మిక విద్యను బోధించడం ఉండదు అని కూడా చెప్పాలి. మత బోధన తరగతులకు ఎవరినీ నిర్బంధంగా పంపరాదన్న సూత్రమూ ఉంది. విభిన్న మతాలు ఉన్న దేశాలలో ఇది అనివార్యం కావచ్చు. అయినా సెక్యులర్ అన్న పదాన్నీ, భావననీ పూర్తిగా అపార్థమే చేసుకున్నారు అని ఆయన చెప్పారు. కానీ శ్రేయోరాజ్యం అంటే ఆధ్యాత్మిక విలువలను నిర్మూలించి, భౌతికావసరాల మీద ఆధారపడిడే సాంఘిక సౌధం' అని రాజ్యాంగం ఎక్కడా చెప్పలేదంటారాయన. ఇంకొక మాటలో చెప్పాలంటే ఆధ్యాత్మిక విలువలకు విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉండే తత్వాన్ని రాజ్యాంగం సమర్థిస్తు

న్నదని నిర్ధారించుకుంటున్నారు. సెక్యులరిజాన్ని ఈ కోణం నుంచి అర్థం చేసుకోవడమంటే మానవ సమాజాన్ని గురించి దాని శ్రేయస్సు గురించి సంకుచితంగా అర్థం చేసుకోవడమేనని తేల్చి చెప్పారు జస్టిస్ పతంజలిశాస్త్రి. ఆధునాతన వైజ్ఞానిక శాస్త్రాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రస్తుత కాలంలో మానవ జీవిత సౌకర్యానికి వాడుకోవాలనేది నిరాకరించలేని సత్యమే అయినా, చక్కని నైతిక, ఆధ్యాత్మిక ప్రణాళిక లేకుండానే మానవ సమాజ వైభవానికి ఇదే ఏకైక మార్గమని భావిస్తే పెద్ద పొరపాటేనని అంటారాయన. అలాంటి పొరపాటులో నుంచి పుట్టినవి అటం, హైడ్రోజన్ బాంబులు అన్నారాయన. అసలు ఆధ్యాత్మిక ప్రవృత్తిని నిర్లక్ష్యం చేసి భౌతికశాస్త్ర విజ్ఞానాన్ని పెంచుకోవడం, మానవాళిని ఈ గోళం నుంచి తుడిచివేయడమే అవుతుందన్న సత్యాన్ని ప్రపంచం గుర్తిన్తున్న మాటను ఆయన ప్రస్తావించారు. దీనికి చెంపలు వేసుకునే రీతిలోనే ఆధ్యాత్మిక తృష్ణ తీర్చుకోవడానికి ఇటీవల ప్రాగ్దిశ వైపు చూస్తున్నారని తెలుసుకోవాలని కూడా సూచించారు. ఆధ్యాత్మిక చింతన, దానితో వచ్చే నైతిక విలువలు స్వరాజ్యం వచ్చిన తరువాత పలచబడిన సంగతిని గుర్తించి, ఆందోళన చెందుతూ ఆవడి కాంగ్రెస్ తీర్మానం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. న్యాయం, సమానత్వం ప్రాతిపదికల మీద ఒక సజీవ సాంఘిక విధానాన్ని రూపొందించాలనే తీవ్ర వాంఛతో మన నేతలు ప్రజల సాంప్రదాయిక నైతిక ప్రణాళికను ఆధ్యాతిక విలువలను రద్దు చేసి వాటి స్థానంలో సెక్యులరిజం పేరుతో పాశ్చాత్య భౌతికవాదాన్ని నెలకొల్పడం సరికాదనే జస్టిస్ పతంజలిశాస్త్రి వ్యాఖ్యానించారు.

ఇంతకీ పాశ్చాత్యులు సెక్యులరిజం గురించి ఏమన్నారు? రకరకాల భాష్యాలతో సోషలిజం మౌలిక స్వరూపాన్ని కోల్పోయిందన్న విమర్శ ఉంది. అంతా ధరించడం వల్ల రూపు కోల్పోయిన టోపీలా సోషలిజం తయారైందన్న విమర్శ అదే. అలాంటి సోషలిజాన్నే భారత్ మీద రుద్దారు నెహ్రూ. సెక్యులరిజం కూడా అంతే. ఇది ప్రధానంగా పాశ్చాత్య భావనే అయినా, వారి చారిత్రక, సామాజిక పరిణామ ఫలితమే అయినా, అక్కడ అన్ని దేశాలు ఒకేలా సెక్యులరిజాన్ని వ్యాఖ్యానించలేదు. స్వీకరించలేదు కూడా. ఏది సెక్యులరిజం అన్న భావనలలో ఆంగ్ల రాజకీయ తత్వవేత్త జాన్ లాక్ అభిప్రాయం ఉత్తమంగా కనిపిస్తుందంటారు. మతానికి సంబంధించినంత వరకు వ్యక్తిగత మత విషయాలకీ, రాజ్యానికి చెందిన రాజకీయ అంశాలకీ విభజన ఉండాలన్నారాయన. కానీ మన సెక్యులరిస్టులు ఆది నుంచి మాట్లాడుతున్నది వేరు. సోమనాథ్ మందిర ప్రాణప్రతిష్ఠకు ప్రథమ రాష్ట్రపతి ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ వెళ్లాలి అనుకుంటే, అందుకు ప్రథమ ప్రధాని నెహ్రూ అడ్డుకోవాలని ప్రయత్నించడం మొదలు, ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య ప్రాణప్రతిష్ఠకు హాజరు కావడం, ఈ వినాయక చవితికి భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇంట హారతి ఇవ్వడాన్ని విమర్శించడం వరకు వైరుధ్యంతో, కుట్రతో వ్యాఖ్యానించడమే కనిపిస్తుంది. రాజ్యాంగ పదవులను చేపట్టినవారు ఇక తమ విశ్వాసాలకు స్వస్తి పలకాలన్నదే వీరి ధోరణి. కానీ వీరే కొన్ని మతాలవారికి ప్రత్యేక హక్కులు ఉండాలని వాదిస్తారు. హజ్ యాత్రలకు రాయితీలు ఇవ్వడాన్ని సమర్థిస్తారు.

భారతీయత ఆధారంగా, వాస్తవికత ఆధారంగా, చారిత్రక ఆధారాలే ప్రామాణికంగా సెక్యులరిజాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించిన వారు కూడా ఉన్నారు.

సెక్యులరిజం అనే భావన వరకు భారత్‌లో జరిగిన మౌలిక తప్పిదం ఏమిటి అంటే, హిందూ ధర్మాన్నీ ఇస్లాంనీ, క్రైస్తవాన్నీ ఒకే గాట కట్టడం. ఇస్లాం గాని, క్రైస్తవం గాని స్వతంత్ర ఆలోచనకు బద్ధ వ్యతిరేకం. హేతుబద్ధతకి ఆమడ దూరం. కానీ హిందూత్వం స్వతంత్ర ఆలోచనలను గౌరవిస్తుంది. అందుకే హిందూత్వను సెక్యులరిజంతో బంధించే అవసరమే రాలేదు అంటారు కొయెన్రాడ్ ఎల్స్. క్రైస్తవం, ఇస్లాం అసలు రూపం ఏమిటి? క్రైస్తవం రెండు మార్గాల ద్వారా విస్తరించింది. ఒకటి మతాంతరీకరణలు. రెండు సెక్యులరైజేషన్. ఇది కూడా ఎల్స్ మాటే. ముస్లిం ప్రచారకులు సెక్యులరిజం అంటే ఇస్లాం పట్ల రాక్షస దగా అంటారు. వీళ్లూ సెక్యులరిస్టులమనే చెప్పుకుంటారు. కానీ నరేంద్ర మోదీ, 'సెక్యులరిజం మన రాజ్యాంగంలోనే కాదు, మన రక్తంలోనూ ఉంది. మనం ప్రకృతిని తల్లిగా పూజిస్తాం. ప్రపంచాన్ని మన కుటుంబంగానే భావిస్తాం' అన్నారు. ఇదే యోగి ఆదిత్యనాథ్ తనదైన శైలిలో ఇలా చెప్పారు. భారత్‌లో సెక్యులరిజానికి ఒక రూపు లేదు. అదొక వివాదాస్పద అంశమే. ఇండియా మార్కు సెక్యులరిజాన్ని సమర్థించేవారు ఆ సిద్ధాంతం మైనారిటీలనీ, భిన్నత్వాన్ని గౌరవిస్తుంది అంటారు. అన్ని మతాలకు సమాన హక్కులు ఇవ్వాలని చెప్పే ఉమ్మడి పౌరస్మృతిని వీళ్లు హిందూ ఆధిక్యాన్ని రుద్దడం అంటారు. విమర్శకులు ఇదొక దొంగ సెక్యులరిజం అంటారు. షరియాను, మత చట్టాలను ఆమోదించడం చట్టం ముందు అంతా సమానమేనన్న సూత్రాన్ని ఉల్లంఘించడమేనని చెబుతారు అని వ్యంగ్యంగానే చెప్పారు యోగి. ఇదంతా పరిశీలించిన తరువాత రెండు ప్రశ్నలు వస్తాయి. మన మేధావులకు సెక్యులరిజం అంటే నిజంగానే అర్థం తెలుసా? వారు అద్దెకు తెచ్చుకున్న పాశ్చాత్య సెక్యులరిజం భావనకూ ఇక్కడ అమలు చేయాలని చూస్తున్న సెక్యులరిజానికీ

పొంతలేదన్న వాస్తవం వారు గ్రహించడం లేదా? సెక్యులరిజానికి మొదటి మెట్టు అన్ని మతాలకు సమ గౌరవం. లేదా సమ ప్రాధాన్యం. కానీ ఇక్కడ హిందువులకు ఒక చట్టం, క్రైస్తవులకు ఒక చట్టం, ముస్లింలకు ఒక చట్టం ఉన్నాయి. దీనిని నివారించే ప్రతి చర్య హిందూ ఆధిపత్యం కోసమే అంటారు సెక్యులరిస్టులు. నిజానికి భారత సెక్యులరిస్టులు ఒక వాస్తవాన్ని ఎంతో కష్టపడి దాస్తారు. అది-భారత్‌లో సెక్యులరిజం- అసలు అర్థానికి, దానిని దిగుమతి చేసుకున్న పాశ్చాత్య సెక్యులరిజానికి మధ్య కూడా పొంతన లేదు. ద్వంద్వ ప్రమాణాలకు హేతుబద్ధతను అద్దడానికి ఒక దగా విన్యాసం మన సెక్యులరిస్టుల మాటలలో నిరంతరం కనిపిస్తుంది. ఎలా అంటే, కశ్మీర్ పండిత్‌ల ఊచకోతను ప్రస్తావిస్తే అది మత ద్వేషాన్ని రెచ్చగొట్టే చర్య. అదే గోద్రా హత్యల గురించి ప్రస్తావిస్తే సెక్యులరిస్టు స్పృహను కలిగించడం. కాబట్టి కాంగ్రెస్‌కీ, కమ్యూనిస్టులకి, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీకి, ఆప్‌కీ ఇంకా అమాంబాపతు పార్టీలకి సెక్యులరిజం ఒక రాజకీయ తమాషా. ఎన్నికల విన్యాసం.

**నీలం సంజీవరెడ్డి**

హిందూ బంధువులందరికి...

విజయదశమి

శుభాకాంక్షలు

AMRUTHA

Children's hospital

24 HOURS EMERGENCY SERVICES AVAILABLE

R.T.C. Bus Stand Back Side, R.B. Nagar, Shamshabad, Ranga Reddy Dist. T.S. - 501218.
Contact : 08413-222967 | 78939 00706 | Email: amruthachildrenshospital7@gmail.com

యా దేవీ సర్వ భూతేషు శక్తి రూపేణ సంస్థితా।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః॥

YouTube

MONEY MANTAN TV
(BHAGYA LAXMI MEDIA'S HOUSE)

# 404,6-1-57-61, Mount Nasir Apts, Saifabad, Hyderabad - 500 004
Telangana State, India, E-mail : moneymanthantv@gmail.com

విజయదశమి

శుభాకాంక్షలు...

MODI - Model for
Discipline, Dedication, Development

K. HANMANDLOO
B.Com, L.L.B., F.C.A
Ex. Convencer, TS BJP Investors Cell
e-mail: hanmandlook@gmail.com

## ముఖపత్ర కథనం

పాశ్చాత్య దేశాలలో సెక్యులరిజం ఆవిర్భావం ఎలా జరిగింది? అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగానికి తొలి సవరణ రాజ్యాన్నీ, చర్చ్‌నీ వేరు చేయడం గురించే. ఇక్కడ ఒక విషయం గుర్తు చేసుకోవాలి. అమెరికా రాజ్యాంగ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించిన థామస్ జఫర్సన్ జాన్ లాక్ ఆరాధకుడు. 'మత వ్యవస్థకు సంబంధించి, పౌరులు మతాన్ని అనుసరించడాన్ని నిరోధించడం పైన కాంగ్రెస్ ఎలాంటి చట్టాలు చేయదు.' దీని అర్థం మతం గురించి నాయకులంతా మరచిపొమ్మని కానేకాదు. దీనిని అమెరికా అధ్యక్షులు ఆచరణలో చూపారు. కెన్నడీ, ఒబామా, బైడెన్ పదవీ ప్రమాణ స్వీకారం వారి కుటుంబ వారసత్వంగా వస్తున్న బైబిల్ మీద చేశారు. అయినా 'చర్చ్‌కీ, రాజ్యానికీ మధ్య గోడ నిర్మాణం' గానే ఆ రాజ్యాంగ సూత్రాన్ని అభివర్ణించాడు జఫర్సన్. అక్కడ ఎక్కువ మంది బైబిల్ మీద ప్రమాణం చేస్తారు. ఇంగ్లండ్‌లోనూ అంతే. సెక్యులరిస్టు దేశానికి నాయకత్వం వహిస్తున్నా, వ్యక్తిగత విశ్వాసాలను దాచుకోనవసరం లేదనే ఇక్కడ అర్థం.

ఫ్రెంచ్ విప్లవానికి ముందు రాజ్యంలో మత గురువుల ప్రమేయం లేదా చర్చ్ చొరబాటు పరమ జుగుప్సాకరంగా, అమానుషంగా ఉందని ఎవరైనా అంగీకరిస్తారు. 1789 నాటి ఫ్రెంచ్ విప్లవానికి బీజాలు వేసిన వాటిలో ఇదీ ఒక అంశమే. నాడు దీనిని ఫస్ట్ ఎస్టేట్ అనేవారు. ఇందులో 1,30,000 మంది సభ్యులు. వీళ్ల ప్రత్యేక హక్కులకు హద్దే లేదు. అంటే పాలకుల పక్కన స్థానం. దేశంలోని భూభాగంలో 10 శాతం చర్చ్ అధీనంలో ఉండేది. దీనికి పన్ను లేదు. వారి భూముల సాగు బాధ్యత పేదరైతులదే. పౌరులంతా చర్చ్ సుంకం కట్టాలి. ప్రతిదానికి పాపపరిహార పత్రాలు చర్చ్ నుంచి కొనుగోలు చేయాలి. ఇందుకు పెద్ద ఎత్తున ధనం వెచ్చించాలి. విప్లవకారులు దీనిని రద్దు చేశారు. విప్లవం తరువాత చక్రవర్తి అయిన నెపోలియన్ బోనాపార్టీ కూడా చర్చ్‌కీ, రాజ్యానికీ మధ్య బంధాన్ని తెగ్గొట్టాడు. చాలా చిత్రమైన అంశం, ఒకప్పుడు ఇస్లాంకు ప్రపంచ గురుపీఠం టర్కీలో 1923లో ముస్తాఫా కెమాల్ పాషా సెక్యులరిజాన్ని ప్రవేశపెట్టాడు. ఆయనకు స్ఫూర్తి ఫ్రాన్స్ పరిణామాలే. ఇస్లాంను రాజ్యమతం స్థానం నుంచి ముస్తాఫా నిర్దాక్షిణ్యంగా నెట్టేశాడు.

సెక్యులరిజం, ఉదారవాదం, ప్రజాస్వామ్యం– ఈ మూడింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. ఈ మూడు ఒకదానిని ఒకటి రక్షిస్తాయి. కానీ ఆ మూడింటి సాయంతోనే, ఆ మూడింటినీ మట్టు పెట్టడానికి ఈ భారతదేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఒక బహిరంగ కుట్ర జరుగుతున్నది. ముస్లిం తీవ్రవాదం దీని వెనుక ఉన్నది. ఈ వాస్తవాన్ని ముస్లిం ఫండమెంటలిజం దాచుకోవడం లేదు. కానీ బుజ్జగింపు రాజకీయాలకు అలవాటు పడిన రాజకీయ పార్టీలు, నాయకులు మాత్రం దీనిని గుర్తించేందుకు గుడ్డిగా నిరాకరిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచంలోని అత్యంత మేధా దివాలాకోరుతనం ఇదే కూడా. సెక్యులరిజం అనే ఒక వ్యర్థ వ్యవస్థ మీద విపక్షాల, కుహనా మేధావుల, ఉదారవాదుల చర్చతో ఈ దేశం దాదాపు 30 ఏళ్ల వర్తమానాన్ని కోల్పోయింది. అయినా ఎవరు వాస్తవంగా సెక్యులరిజానికి వ్యతిరేకులో, తాము వ్యతిరేకులమేనని బాహాటంగా చెప్పుకుంటున్నారో వారికి వాస్తవాలు వివరించే దమ్ము ఈ పిరికి, వెన్నెముక లేని విపక్షాలకు ఏనాడూ లేదు. ప్రపంచమంతటా సెక్యులర్, ఉదారవాద వ్యాధిగ్రస్థులది ఇదే సరళి. సెక్యులరిజం భూతంతో బీజేపీని ఎదుర్కొనడం సాధ్యం కాదు. ఆర్ఎస్ఎస్‌ను నిరోధించడం అసలే వీలుకాదు.

**– జాగృతి డెస్క్**

## దైవమాన్యం

**పాలనా నిర్వహణ కోసం కంటి ఎదుటి ప్రభుత్వ ఆస్తులనే తాకట్టు పెడుతున్న పరిస్థితుల్లో, వినడమే కాని చూడడం తెలీని దేవుళ్ల ఆభరణాలు, ఆస్తుల భద్రతపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఆలయ మర్యాదలు, సంప్రదాయాలు , కట్టుబాట్లు మసక బారుతున్నాయి. సంప్రదాయాల విషయంలో 'సర్దుబాటు' ధోరణి పెరిగిపోతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించా మని ఇటీవల ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆలయాల పాలనలో పారదర్శకతను ప్రదర్శించాలి. టీటీడీనే.. కాదు...అన్ని ఆలయాల పాలనను సువ్యస్థితం చేయ(లే)కపోతే 'ఉన్నవా..అసలు ఉన్నావా..ఉంటే కళ్లు మూసుకున్నావా' అని దేవుడినే నిలదీసే స్థితి దాపురించి, ఆయన అస్తిత్వంపైనే సందేహాలు ముసురుకోవచ్చు.**

# దేవుళ్ల ఆస్తులకు ఏదీ జవాబుదారీ?

తిరుమలేశుడి లడ్డు సహా ఇతర ప్రసాదాలలో వినియోగించే నెయ్యి, ఇతర ముడి పదార్థాల నాణ్యతపై జాతీయ స్థాయిలో రేగిన దుమారం నేపథ్యంలో ఇంకా అనేకానేక అనుమానాలు భక్తకోటిని చుట్టుముడుతున్నాయి. ముఖ్యంగా స్వామి వారి ఆభరణాల విషయంలో. శ్రీనివాసుడి కల్యాణం సందర్భంగా మామ, పినమామ గార్లు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి సహా విజయనగరం సామ్రాజ్యా ధీశుడు శ్రీకృష్ణదేవరాయలుతో పాటు నేటి వరకు ఎందరెందరో వ్యక్తులు, పారిశ్రామికవేత్తలు, సంస్థలు, సామాన్య భక్తులు విలువైన కానుకలు బహుకరిం చారని, బహూకరిస్తున్నారని మాధ్యమాలు, పుస్తకాల ద్వారానే తెలుసుకుంటుంటాం. దేవస్థానం పాలకమండలి, కార్యనిర్వహణాధికారులు వస్తూ పోతుం టారు తప్ప, తమతమ హయాంలో సాధించిన ఉన్నతి, ప్రవేశపెట్టిన సంస్కరణలు , వాటి ఫలితాలు తదితర అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేసినట్లు లేదు.

దేవదేవుడి ఆదాయం పప్పుబెల్లాలు కావడం భక్తులను కలచి వేస్తోంది. దేవస్థానానికి సంబంధంలేని పనులకు కూడా దాని నిధులు దారిమళ్లుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఆ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ఆరు నెలల ముందు తిరుమల, తిరుపతిల్లో రూ. 1400 కోట్ల విలువైన పనులకు టెండర్ల పిలవడం తాజా ఉదాహరణ. ఆ టెండర్ల వెనుక దురుద్దేశాలుఉన్నట్లు అనుమానాలు, ఆరోపణలు ఉన్నాయి. శ్రీవారి పరకామణిని ఆలయం వెలుపలికి మార్చడం, మహాద్వార దర్శనాలపై కూడా విమర్శలు ఉన్నాయి. ఆనాటి హుండీ రాబడి లెక్కింపు పూర్తయిన తరువాత సొమ్మును ఇతరత్రా భద్రపరచినా, లెక్కింపు మాత్రం ఆలయం ప్రాంగణంలోనే నిర్వహించాలని, ఆ ప్రక్రియను ఆలయం వెలుపలకు మార్చడం సంప్రదాయ విరుద్ధమని ఆధ్యాత్మిక వేత్తలు, ప్రవచనకర్తలు అభిప్రాయపడుతున్నారు.

అమూల్యమైన శ్రీవారి ఆభరణాలు సవ్యంగా ఉన్నాయో..లేదో అనే దానిని తక్షణం నిగ్గు తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. శ్రీవారికి దేశవ్యాప్తంగా కానుకలుగా అందిన భూముల రక్షణ విషయంపైనా దృష్టి సారించాలి. ఆలయాల పాలకమండళ్లు, టీవీ చానల్, ధార్మిక సంస్థ లాంటి అనుబంధ విభాగాలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావడం శోచనీయం. ప్రభుత్వాధినేతలు తమకు నచ్చిన వారిని ఆయా పదవుల్లో, హోదాల్లో నియమించుకోవడం కాదనలేనిది. అదే సమయంలో వారివారి యోగ్యతలు, ఆ హోదాలకు

గల గౌరవం, ప్రాధాన్యత, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకోవాలి. అదే లోపిస్తోందని వర్తమాన పరిణామాలు సూచిస్తున్నాయి. ఆలయ సంప్రదాయాలను పాటిస్తూ ఇతరులకు అదర్శంగా నిలవాల్సిన వారే కట్టుతప్పడం, పాలకమండలి పూర్వాధ్యక్షుడు లాంటి వారు, ఇతర ప్రముఖులు దానికి ఊతం ఇవ్వడం వింత పరిణామం.

తిరుమల కొండపై ...మరీ ముఖ్యంగా ఆలయ మాడవీధులలో రాజకీయ వ్యాఖ్యలు, ప్రసంగాలు చేయకూడ దన్న నిబంధన కొండెక్కుతోంది. శ్రీనివాసుడి దర్శనానికి అందరు అర్హులే. కాకపోతే, దర్శనం అపేక్ష గల అన్య మతస్థులు, ఆలయ నిబంధనల మేరకు ఆయన పట్ల విశ్వాసం కలిగి ఉన్నట్లు వాగ్మూలం (డిక్లరేషన్) ఇవ్వవలసి ఉంటుంది (నిన్నటికి నిన్న-సెప్టెంబరు 29న-సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో పాటు తిరుమలేశుని దర్శనానికి వచ్చిన హైందవేతర వ్యక్తి వాగ్మూలం సమర్పించడం హర్షణీయం). కానీ ప్రస్తుతం అదీ రాజకీయ అంశమైంది.

రంజాన్, క్రిస్మస్ తదితర మత వేడుకల్లో పాల్గొనేటప్పుడు, మసీదు, చర్చిలులాంటి ప్రార్థనాలయాల సందర్శన వేళ ఆయా మత సంప్రదాయాలు పాటించేవారు, తిరుమల విషయంలో ఎందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారన్నది ప్రశ్న. 'దేవదేవుడు తనను నమ్మిన వారిని కొంగు బంగారమై కాపాడతాడు తప్ప, అనిష్టులు దర్శనానికి రావాలని ఆశించడు. ఒకవేళ రావాలనుకునే వారు విధిగా ఆలయ మర్యాదలు పాటించాలి' అనే ఆస్తికుల, విజ్ఞుల సూచనలు బధిర శంఖారావమే.

ఎన్టీరామారావు ప్రభుత్వం (1983) మహాద్వార దర్శనంపై కొన్ని నియమ నిబంధనలు రూపొందించింది. అయితే ఆ మార్గంలో ఆలయ ప్రవేశానికి ఎవరెవరికి అర్హత, అనుమతులు ఉన్నాయన్నది సామాన్య భక్తులకు నేటికీ అంతగా అవగాహన ఉన్నట్లు లేదు (అక్కడికి సిబ్బందికే తెలుసో!లేదో!?). పరపతిపై రాజకీయులు, పలుకుబడి గలవారు లెక్కకు మిక్కిలిగా అనుయాయులు, అనుచరులతో దర్శనానికి వెళ్లడం మాధ్యమాలలో చూస్తున్నదే (జస్టిస్ చంద్రచూడ్‌కు ప్రధాన న్యాయమూర్తి హోదాలో మహాద్వారం నుంచి నేరుగా వెళ్లే అవకాశం ఉన్నా సాధారణ భక్తునిలా క్యూలో వెళ్లడం గమనార్హం. కొందరికైనా కనువిప్పుకావాలి). దీనిపైనా పాలకమండలి స్పష్టత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎవరెవరి వాహనాలకు టోల్ రుసుం నుంచి మినహాయింపు ఉంటుందో టోల్ గేట్ల సమీపంలోని బోర్డుల మాదిరిగానే, మహాద్వార దర్శనానికి అర్హత గల హోదాలను పేర్కొనడం సముచితంగా ఉంటుంది.

కొసమెరుపు ఏమిటంటే...తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలో లోపాలు, ఆరోపణలు కొత్తకాదు. స్థాయీ భేదంతో కొనసాగుతూనే ఉన్నాయి. అరవై రెండేళ్ల క్రితం 'జాగృతి' జాతీయ వారపత్రిక ప్రచురించిన వార్తే (తిరుపతి దేవస్థానం నిర్వహణపై వాదోపవాదాలు/15.3.1963) అందుకు ఉదాహరణ. 'తిరుపతి దేవస్థానంలో 'ముసలం'బయలు దేరింది.

దేవస్థానం ఆదాయం దుర్వినియోగమవుతున్నట్లు కొందరు ఆకాశరామన్న ఉత్తరాలు రాస్తున్నారు. అక్కడ అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయని, సిమెంట్, ఇనుము పోయినందువలన అనుమానం మీద దేవస్థానంలో ఉన్న పేష్కార్‌పై చర్యలు తీసుకుంటున్నాం. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామికి కానుకలు హుండీలో వేస్తూ ఉన్నా, దేవస్థానానికి అవి పూర్తి స్థాయిలో చేరడంలేదు' అని నాటి మంత్రి టీఎస్ సదాలక్ష్మి చెప్పినట్లు వార్తా కథనం సారాంశం. 'శ్రీవేంకటేశ్వర స్వామి మీద దేవస్థానం బోర్డు మీద మత రాజకీయాలు ప్రవేశపెట్టడం ఆయా మతాల వారికే కాక, ఆయా మతాల నాయకులకు కూడా శ్రేయస్కరం కాదు' అని సున్నితంగా హెచ్చరించారు.

**– స్వామి**

**మింగ మెతుకులేదు, మీసాలకు సంపెంగ నూనె తరహాలో మాట్లాడే పాకిస్తాన్‌కు సౌదీ అరేబియా అనూహ్యమైన వాత పెట్టింది. పుణ్యక్షేత్ర సందర్శన ముసుగులో సౌదీ అరేబియాలోకి ప్రవేశించి, యాచన చేస్తున్న పాక్ పౌరుల సంఖ్య నానాటికీ పెరిగిపోతుండడం పట్ల అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పాక్ ప్రభుత్వం దీనిని నిలవరించడానికి తక్షణ చర్యలు తీసుకోకపోతే వారి దేశం నుంచి ఉమ్రా, హజ్‌కు యాత్రికులు ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాలని హెచ్చరించింది.**

# 'యాచకులను పంపకండి!'

ఉమ్రా అంటే మక్కాకు ఇస్లామిక్ యాత్రికులు సంవత్సరంలో ఏ సమయంలో అయినా దర్శనం చేసుకునే అవకాశం ఉండే యాత్ర. ఇది హజ్ కన్నా భిన్నమైంది. ఎందుకంటే, హజ్ చాంద్రమాన కేలెండర్‌లో నిర్దిష్ట తేదీలలో మాత్రమే దర్శిం చాల్సింది. అందుకే, ఉమ్రా వీసాల కింద తమ రాజ్యంలోకి యాచకులు ప్రవేశించేందుకు అనుమతివ్వకుండా చర్యలు తీసుకోవలసిందిగా పాకిస్తాన్ మత వ్యవహారాల మంత్రిత్వ శాఖకు సౌదీ హజ్ మంత్రిత్వ శాఖ సందేశాన్ని పంపింది. ఈ వార్త పాకిస్తానీ పత్రికల్లో విస్తృతంగా ప్రచురితం కావడం విశేషం. ఇందుకు స్పందనగా పాకిస్తాన్ మత వ్యవహారాల శాఖ ఉమ్రా యాత్రలను నిర్వహించే ఏజెన్సీలను క్రమబద్ధం చేసి, వాటిని చట్టం పరిధిలోకి తెచ్చేందుకు 'ఉమ్రా' చట్టాన్ని అమలు చేస్తామని ప్రకటించింది.

దాదాపు 230 మిలియన్ జనాభా ఉన్న పాకిస్తాన్‌లో 38 మిలియన్ల మంది వృత్తిపరంగా యాచన చేసేవారే. వారు రోజుకు రూ. 850 పాకిస్తానీ రూపాయలు చొప్పున సంపాదిస్తారని, ఏడాదికి వారంతా కలిసి 42 బిలియన్ డాలర్ల మేరకు సంపాదిస్తారని పాక్ పత్రిక 'డాన్' గణాంకాలను ప్రచురించింది. వీరు దేశంలోనే కాదు, దేశ విదేశాలకు వెళ్లి ఇదే పనిలో ఉంటున్నారుట! దీనితో పాకిస్తాన్ ఇమేజ్ ప్రపంచవ్యాప్తంగా దెబ్బ తింటోందని అక్కడివారు బాధపడిపోతున్నారు. ప్రధానంగా ఈ యాచకులు సౌదీ అరేబియా, ఇరాక్, ఇరాన్ వంటి దేశాలకు మతపరమైన కార్యకలాపాలు, పుణ్యక్షేత్రాల దర్శన ముసుగులో వెడుతుంటారు. పాక్ ప్రభుత్వం రెండువేల మంది యాచకులను గుర్తించి, వారి పాస్‌పోర్టులపై ఏడేళ్ల నిషేధాన్ని విధించింది. అంతేకాదు, విదేశాలలో అదుపులోకి తీసుకున్న 90 శాతం యాచకులు పాకిస్తాన్‌కు చెందినవారు కావడంతో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే, ఇరాకీ, సౌదీ దౌత్యవేత్తలు ఇటువంటి అరెస్టుల కారణంగా తమ జైళ్లు కిక్కిరిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కాగా, విదేశాలకు వెడుతున్న యాచకుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో, ఇది మానవ అక్రమరవాణానేమో అని పాక్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఈ సమస్య జటిలం అవుతుండడంతో సాటి ముస్లిం దేశాలు అయిన సౌదీ, ఇరాక్‌లు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మక్కా మహా మసీదులో 2023లో సౌదీ అధికారులు అరెస్టు చేసిన జేబు దొంగల్లో అధికులు పాకిస్తాన్‌కు చెందినవారే!

**యాచకుల ఎగుమతి వెనుక మాఫియా ఉందంటున్న పాక్**

కాగా, ఈ మొత్తం వ్యవహారం వ్యక్తిగతంగా వెళ్లేవారిది కాదని, దీని వెనుక మాఫియా హస్తం ఉందని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసీన్ నక్వీ ఆరోపించారు. దీనికి బాధ్యులైన మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ సౌదీ దౌత్యవేత్తకు హామీ ఇవ్వడమే కాదు ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి ఈ నెట్‌వర్క్ పై ఉక్కుపాదం మోపమని ఆదేశాలు కూడా ఇచ్చారు. స్వల్ప వ్యవధి కోసం పదే పదే మధ్య ప్రాచ్య దేశాలకు వెళ్లేవారిపై పాకిస్తానీ అంతర్జాతీయ విమానాశ్రయ ఇమ్మిగ్రేషన్ అధికారులు ఒక కన్ను వేసి ఉంచారని, ప్రయాణీకులపై అనుమానం వస్తే వారిని విమానం దింపేస్తున్నామని ఎఫ్ఐఎ అధికారి చెప్పినట్టు 'డాన్' పత్రిక పేర్కొంది. ఇటీవలి కాలంలోనే ఎఫ్ఐఎ 11మంది యాచకులను కరాచీ విమానాశ్రయంలో విమానం దింపేసిందిట.

**యుఎఇ చర్యలు**

తమను తాము నిజమైన యాత్రికులుగా రుజువు చేసుకునేందుకు వ్యక్తిగత అకౌంట్లలో తగినంత డబ్బు లేనివారి వీసాలను యూఏఈ నిరాకరించడం ప్రారంభించింది. పాశ్చాత్య, ఆఫ్రికన్ దేశాలకు వీసాల కోసం యూఏఈ వెళ్లే పాకిస్తానీలకు ఇది సమస్యగా పరిణమించింది. అంతేకాదు, గల్ఫ్ దేశాలు తమకు కావలసిన కార్మికులను పాక్‌కు బదులుగా ఇతర పొరుగు దేశాల నుంచి నియమించుకోవడం వారికి మింగుడు పడటం లేదు. కానీ, పాకిస్తానీల కార్మికశక్తి ప్రమాణాలు అంత గర్హనీయంగా ఉంటున్నాయన్న విషయం వారు గుర్తించడంలేదు!

**- జాగృతి డెస్క్**

**వానలు సృష్టించిన బీభత్సం నడుమ సౌత్ సెంట్రల్ రైల్వేకు చెందిన ఆరుగురు క్షేత్ర స్థాయి సిబ్బంది నిశిత పరిశీలన, శీఘ్ర ఆలోచన కారణంగా సెప్టెంబరు ప్రారంభంలో ఘోర ప్రమాదం తప్పి వేలాది జీవితాలు బయటపడ్డాయి.దాదాపు 15 ప్రాంతాలలో రైలు పట్టాలు కొట్టుకుపోయిన విషయాన్ని గమనించి, అత్యవసర చర్యలు చేపట్టేందుకు వారు తోడ్పడ్డారు. నిలిచిపోయిన ప్రయాణీకులను సురక్షితంగా రవాణా చేసి, 60 గంటలలో మరమ్మతులను పూర్తి చేశారు. అనేక కారణాల వల్ల ఇటీవల ప్రమాదాలను ఎదుర్కొంటున్న భారతీయ రైల్వేలలో ఇటువంటి స్పందన ప్రశంసనీయమైనది.**

# వరద బీభత్సంలోనూ

సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభమైన భారీ వర్షంతో చిమ్మ చీకటి కమ్ముకున్న వేళ ట్రాక్‌మాన్ జి. మోహన్ చేతిలోని త్రివర్ణ టార్చి లైట్ వెలుగులో సికింద్రాబాద్–విజయవాడ మధ్యలోని కె సముద్రం–ఇంతెకన్న సెక్షన్ల మధ్యలో నీరు తప్ప మరేమీ కనిపించలేదు. ఇది హైదరాబాద్ నుంచి సుమారు 180 కిమీల దూరంలో ఉంది. దాదాపు దశాబ్దకాలపు తన అనుభవంలో ఇటువంటి ఘటనలను చూసి ఉన్నా, ఇది చాలా వేలాది ప్రాణాలను బలికొనగలిగే భారీ విధ్వంసానికి దారి తీసే అవకాశం ఉన్నది. నిత్యం దాదాపు 110 రైళ్లు ఈ సెక్షన్ ద్వారా వెడుతుంటాయి. ఈ క్రమంలో మునిగిపోయిన పట్టాలు ప్రమాద ఘంటికలను మోగించాయి. కానీ, మోహన్, అతడి సహచరులు సకాలంలో తీసుకున్న తక్షణ చర్యల కారణంగా ప్రమాదం తప్పింది.

సుళ్లు తిరుగుతున్న నీటి మధ్య మోహన్‌కు పట్టాలు కనిపించలేదు. కొద్ది కిలోమీటర్ల దూరంలో మహబూబాబాద్– పూసపల్లె సెక్షన్‌లో ఉన్న మరొక సహచరుడు బి.జగదీష్ కూడా ఇదే సమస్యను కనుగొన్నాడు. బెంగళూరు – దానాపూర్ సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ వేగంగా ఈ ప్రమాదకరమైన ప్రాంతంవైపే వస్తుండడంతో వారు అత్యంత అప్రమత్తమయ్యారు.

వాతావరణ శాఖ ఇప్పటికే భారీ వర్షాల గురించి హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ మధ్య రైల్వే కూడా అత్యంత అప్రమత్తంగా ఉంది. కానీ, మోహన్‌కు ఇది మరొక బులెటిన్ కాదు, ఇది పేలడానికి సిద్ధంగా ఉన్న బాంబు. నీళ్లలో మునిగిన పట్టాలను పరీక్షిస్తున్న అతడి చెవులకు వేగంగా దగ్గరకు వస్తున్న సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ శబ్దం వినిపించింది. దీనితో మోహన్ ఆ వానలో, నీళ్లలోనే ఆ రైలువైపు తన లాంతరుతో పరుగులు తీశాడు. పట్టాలపై లోకో పైలెట్‌ను అప్రమత్తం చేసేందుకు వీలుగా అతడు తక్షణమే ప్రమాదరహితమైన డెటొనేటర్లను ఉంచాడు. ఈ శబ్దాలకు లోకోపైలెట్ బ్రేకులు వేయడంతో ప్రమాదం తప్పింది.

ఇదిలా ఉండగా, కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న జగదీష్ కూడా ఇటువంటి సమస్యనే ఎదుర్కొన్నాడు. వెంటనే అతడు సెక్షన్ ఇంజినీర్‌కు, స్టేషన్ మాస్టర్‌కు తెలియచేయడంతో వారు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. వారి శీఘ్ర ఆలోచన, గస్తీ సిబ్బంది – ట్రాక్‌మాన్ కె. కృష్ణ, బ్రిడ్జిమాన్ బి. జైల్ సింగ్, జూనియర్ ఇంజినీర్ వి. సైదా నాయక్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ పి. రాజమౌళి ఈ ప్రమాదాన్ని తప్పించి, వేలాదిమంది జీవితాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించారు.

**పట్టాలపై రుతుపవనాల ప్రభావం**

భారీ వానలు ప్రభావాన్ని తీవ్రంగా చూపాయి. ఇంతెకన్నె– కెసముద్రం మధ్య ఏడు చోట్ల గండి పడగా, తాడ్ల పూసపల్లి – మహబూబాబాద్ మధ్య ఎనిమిది చోట్ల పడింది. ఈ విధ్వంసం ఫలితంగా 624 రైళ్లు రద్దు కాగా, 256 రైళ్లను దారి మళ్లించగా, 14 రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. దీనితో దేశం నలమూలలకు ప్రయాణం ప్రభావితమైంది.

దక్షిణ మధ్య రైల్వే ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కొంతమేరకు కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సేవలు అందిస్తుంది. ఈ రాష్ట్రాల మధ్య 15,235 చిన్న వంతెనలు, 1,353 భారీ వంతెనలు, 43 కీలక వంతెనలు ఉన్నాయి. 1,328 రోడ్ అండర్ వంతెనలు, 390 రోడ్డు పైన బ్రిడ్జీలు, 327 పరిమితి ఎత్తుగల సబ్ వేలు ఉన్నాయి. ఈ ప్రాంతాలలో పట్టాలకు వరద ముప్పు కలిగించే 1,900 చెరువులు ఉన్నాయి. వీటిని నీటిపారుదల అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి క్రమం తప్పకుండా తనిఖీ చేస్తుంటారు. ఈ జలాశయాల ద్వారా ప్రయాణించే రైళ్లపై నిశిత దృష్టి వేసి ఉంచుతారు.

ఇది భారీ పనే కానీ పట్టాలను అంగుళం అంగుళం తనిఖీ చేస్తామని సీనియర్ అధికారులు చెబుతున్నారు. సాధారణంగా, రుతుపవాలకు ఒక నెల ముందు నుంచే తనిఖీ ప్రారంభం అవుతుంది. పట్టాలకు సంబంధించిన సిబ్బంది తమకు అప్పగించిన ప్రాంతాలలో గస్తీ తిరుగుతుంటారు. ఇది షిఫ్టులవారీగా దాదాపు 24 గంటలూ జరుగుతుంది. వారికి సెల్‌ఫోన్లు, ఎర్రజెండాలు, విజిళ్లు, రేడియంతో



# రైల్వేల అంకిత భావం

గీతలున్న జాకెట్లు, ఫ్లాష్ ఫ్యూజ్‌ల వంటి అత్యవసర సరఫరాలు ఇస్తారు. కొన్ని వందల మీటర్ల దూరంలోనే అత్యవసరమైన నట్లు, బోల్టులు ఉంచి, మరమ్మతులలో జాప్యాన్ని తగ్గించి, కార్యకలాపాలు కొనసాగేందుకు తోడ్పడతారు.

పెద్దసంఖ్యలో ప్యాసెంజర్ రైళ్లు, గూడ్సు రైళ్లు రోజూ తిరిగే ఈ మార్గంలో వరదలలో దెబ్బతిన్న వట్టాల గస్తీ కోనం అదనవు సిబ్బందిని మోహరించారు. అవసరమైన పరికరాలతో సిద్ధంగా ఉన్న కార్మికులు సురక్షితమైన కార్యకలాపాలు సాగేలా చూడడంలో కీలక పాత్ర పోషిస్తారు.

**ప్రశంసనీయమైన అంకితభావం**

ఈ ఘటనలో తమ విధిని నిర్వర్తించిన ఆరుగురు రైల్వే కార్మికుల అంకితభావం ప్రశంసనీయమైంది. మానవ తప్పిదాలు, సిగ్నల్ పనిచేయకపోవడం, సిబ్బందే ఫిష్ ప్లేట్లను తొలిగించడం వంటి వాటి కారణంగా పెరుగుతున్న ప్రమాదాలతో భారతీయ రైల్వేలు యుద్ధం చేస్తున్న సమయంలో వీరి సాహసం అసాధారణమైందనే చెప్పాలి. వరద నీరు తగ్గిన తర్వాత రెండు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి, రైళ్ల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయడం వారి నిబద్ధతకు సంకేతం. దీనితో పాటుగా, నిలిచిపోయిన రైళ్లలోని ప్రయాణీకులకు ఆహారం నీరు సరఫరా చేసి, వారిని సురక్షితంగా గమ్యాలకు చేర్చేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, పడిన గండ్లను గుర్తించి మరమ్మతులు చేప్పట్టడం పెద్ద సవాలైనప్పటికీ, తాము ఆ పని చేయగలిగామని ద.మ.రై. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఒక పత్రికకు చెప్పారు.

**ప్రయాణికులకు బాసట**

ఇరువైపులకూ వివిధ రైళ్లలో దాదాపు పదివేలమంది నిలిచిపోయారు. రెండు సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ రైళ్లను కె సముద్రం వద్ద నిలిపివేశారు. ఈ రైళ్లలోని దాదాపు 4,500మంది ప్రయాణీకులను 74 బస్సుల ద్వారా కాజీపేట రైల్వే స్టేషన్‌కు తెచ్చారు.అనంతరం మూడు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు – ఒకటి పాట్నాకు, రెండు బెంగళూరుకు.

సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం మూడు ప్రధాన రైళ్లు రాయనపాడు, కొండపల్లి స్టేషన్ల వద్ద నిలిచిపోయాయి–గోదావరి ఎక్‌ప్రెస్, చెన్నై ఎక్స్‌ప్రెస్, తమిళనాడు ఎక్‌ప్రెస్. దాదాపు 5,500మంది ప్రయాణీకులను 84 బస్సుల్లో విజయవాడకు తెచ్చి, ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి పంపారు. వరద నీరు తగ్గిన తర్వాత ప్రయాణీకులను సురక్షితంగా కాపాడడానికి తాము ఎర్త్‌మూవర్లను, ట్రాక్టర్లను ఉపయోగించాల్సి వచ్చిందని మరొక అధికారి తెలిపారు.

వివిధ ప్రదేశాలలో ఎమర్జెన్సీ కాంటాక్ట్ గదులను ఏర్పాటు చేసి, సీనియర్ అధికారులతో కూడిన బహుళ శాస్త్ర సంబంధిత బృందం దానిని పర్యవేక్షించగా, నిలిచిపోయిన ప్రయాణీకులకు, వారి కుటుంబాలకు సమాచారాన్ని అందించేందుకు 13 ప్రధాన స్టేషన్లలో హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు.

ఈ గందరగోళంలోనే, ద.మ.రై. కేంద్ర కార్యాలయమైన రైలు నిలియంలో గల విపత్తు నిర్వహణ నియంత్రణ గదిలో ఉన్న ఉన్నత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ధ్వంస మైన పట్టాలను పునరుద్ధరించేందుకు ఎటువంటి మరమ్మత్తులను, ఎంత వేగంగా చేయాలి అనే విషయాలపై సూచనలు, సలహాలు తీసుకున్నారు. ప్రత్యేక రైళ్లు అవసరమైన సామాగ్రిని రవానా చేశాయి.

**రికార్డు సమయంలో మరమ్మతులు పూర్తి**

ప్రతికూల వాతావరణంలోనే రెండు సెక్షన్లలోనూ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టారు. దాదాపు 800మంది నైపుణ్యం కలిగిన పనివారు, 40మంది అధికారులు, సిబ్బంది ఒక క్షణం కూడా విరామం లేకుండా ఈ పనులను చేపట్టి, రికార్డు సమయంలో అంటే సెప్టెంబర్ 4 నాటికి పూర్తి చేశారు.

మొత్తం 30వేల క్యూబిట్ మీటర్ల మట్టి, ఐదువేల క్యూబిక్ మీటర్ల కంకర్ల, ఆరువేల క్యూబిక్ మీటర్ల ప్రత్యేక స్థిరీకరణ మట్టిని ఇందుకోసం ఉపయోగించారు. ఇంతెకన్నె, కె సముద్రం మధ్య పనులను పలు ప్రదేశాలలో చేపట్టారు. సికిందరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, చీఫ్ ఇంజినీర్ బి.కృష్ణారెడ్డి, ఇతర అధికారుల పర్యవేక్షణలో నాలుగువందల మంది నైపుణ్యం కలిగిన, అంతే సంఖ్యలో నైపుణ్యం లేని కార్మికులు, 15 హిటాచీలు, నాలుగు ఎర్త్ మూవర్లు, ఎనిమిది ట్రాక్టర్లు, పది టిప్పర్లు, యుటిలిటీ ట్రక్కు సహా పలువాహనాల సాయంతో సెప్టెంబర్ 4 ఉదయం తొమ్మిదికల్లా పనులు పూర్తి చేశారు. పట్టాలు సురక్షితంగా ఉన్నాయా? లేవా? అని పరీక్షించేందుకు ఖాళీ రైలును ఒకదాన్ని దానిపై పంపారు.

ఎనిమిది ప్రదేశాలలో ఈ విధ్వంసం జరిగిన తాడ్ల–పూసపల్లి – మహబూబాబాద్ సెక్షన్‌ను కొద్ది గంటల మధ్య మరమ్మత్తులు చేసి పునరుద్ధరించారు. దాదాపు 350 నైపుణ్యం కలిగిన కార్మికులు ప్రత్యేక రైలు సరఫరా చేసిన సామాగ్రి, హిటాచీలు సహా పలు వాహనాల సాయంతో చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్‌కె శర్మ, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ గోపాల్ పర్యవేక్షణలో పని చేశారు.

విపత్తును తప్పించిన ఈ ఆరుగురు సిబ్బందికి వారం తరువాత, జైన్ 'ఎంప్లాయీ ఆఫ్ ది మంత్' అవార్డు ఇచ్చి సత్కరించారు. ఆ సిబ్బంది సత్వర చర్యలు భారీ ప్రమాదాన్ని తప్పించడమే కాదు, ప్రయాణికులకు, రైల్వే సిబ్బందికి, యావత్ దేశానికీ కూడా రైల్వేను సురక్షితంగా ఉంచుతామన్న సందేశాన్ని ఇచ్చారు.

**(–'ది హిందూ' సౌజన్యంతో)**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ రాష్ట్రంలో సభ్యత్వాల నమోదు ప్రక్రియ ఉత్సాహంగా సాగుతోంది. కేంద్రంలో పార్టీ మూడోసారి అధికారంలోకి రావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌లో కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాడడంతో పార్టీలో సభ్యత్వాలు తీసుకునేందుకు అభిమానులు ముందుకు వస్తున్నారు. గతంలో రాష్ట్రంలో 36 లక్షల మంది సభ్యత్వాలు తీసుకుంటే ఈసారి లక్ష్యం కోటిగా నిర్ణయించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపీ, పురందేశ్వరి, నాయకులు అంతా సభ్యత్వం పునరుద్ధరించుకొని సభ్యత్వ నమోదును వేగవంతం చేశారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్యశాల నిర్వహించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా, మండల స్థాయిలోనూ కార్యశాలలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయి కార్యకర్తలకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పిస్తున్నారు. శక్తి కేంద్రంలో 'సదస్యతా సహయోగి' అనే సభ్యత్వ సమన్వయకర్తను నియమించనున్నారు. మోర్చాలు, సెల్స్ కూడా ఈ సభ్యత్వ నమోదులో పాల్గొంటున్నాయి. సభ్యత్వ నమోదు రాష్ట్ర ప్రముఖ్ సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, సభ్యులు సురేంద్ర

# జనం వద్దకు బీజేపీ... స

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల ఆదరణ బాగా ఉందని, అందుకే సుమారు 60 శాతం ఓట్లు కూటమికి అందించారని, పార్టీకి రాష్ట్రంలో 8 ఎమ్మెల్యే, 3 లోక్‌సభ స్థానాలు లభించాయని వారు చెప్పారు. సభ్యులు కూడా ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వాలను పునరుద్దరించుకోవాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ పార్టీ పట్ల ప్రజలు ఏహ్యభావంతో ఉన్నారని, ఆ పార్టీ పని ఇక ముగిసిపోయిందని, ఈ ఖాళీని భర్తీ చేసేందుకు బీజేపీకి మంచి అవకాశంగా సూచించారు.

మోదీ సమర్థవంత పాలన చూసి ప్రజలందరూ స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయం, ఇచ్చిన ప్రాజెక్టులు ప్రజలకు వివరించడం ద్వారా పార్టీకి దగ్గర చేయాలన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం ఇప్పటికే రూ. 12,500 కోట్లు, రాజధాని అమరావతికి రూ. 15వేల కోట్లు, అనంతపురం నుంచి అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవేకు రూ. 29వేల కోట్లు నిధులు అందించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని, లాభాల బాటలోకి తీసుకురావటానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఏపీకి రైల్వేజోన్ అంశం కూడా పరిశీలనలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ హక్కుగా భావిస్తున్న అన్ని అంశాలను దశల వారీగా అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించి పార్టీకి దగ్గర చేయాలన్నారు.

**సమస్యల పరిష్కారానికి వారధి**

ప్రజల సమస్యలను అర్జీల రూపంలో తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు బీజేపీ వారధి పేరుతో ఒక కార్యక్రమం ప్రారంభించింది. పురందేశ్వరితో పాటు కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు సోమవారం నుంచి శనివారం వరకు రెండేసి రోజులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉంటారు. పురందేశ్వరి ప్రతి నెల మొదటి, మూడో సోమవారం అందుబాటులో ఉంటారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి నాలుగో సోమవారం, మంగళవారం, మంత్రి సత్యకుమార్ యాదవ్ మొదటి, మూడో మంగళవారం, ఎమ్మెల్యే సుజనా చౌదరి మొదటి, రెండో బుధవారం, ఎమ్మెల్యే నడకుదుటి ఈశ్వరరావు ప్రతి నెల మూడో బుధవారం, గురువారం, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మొదటి, రెండో గురువారం అందుబాటులో ఉంటారు. ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ప్రతి నెల నాలుగో బుధ, గురువారం, ఎంపీ సీఎం రమేష్ మొదటి, రెండో శుక్రవారం, ఎమ్మెల్యే ఎ.ఆదినారాయణ రెడ్డి మూడో శుక్రవారం, శనివారం, ఎమ్మెల్యే పార్థసారథి నాలుగో శుక్ర, శనివారం, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రతి నెల మొదటి, రెండో శనివారం, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, సోము వీర్రాజు రెండో సోమ, మంగళవారం అందుబాటులో ఉంటారు. మార్పులు ఉంటే ముందస్తుగా మీడియాకు తెలుపుతారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 16 నుంచి ప్రారంభించారు. ఇప్పటికి 200 సమస్యలపై అర్జీలు రాగా సుమారు వంద వరకు పరిష్కరించారు. మిగతావి ఆయా శాఖలకు పరిష్కారానికై పంపారు.

**ఇవీ సమస్యలు**

బుడమేరు వరదల్లో నష్టపోయిన చిన్న, పెద్ద పరిశ్రమలను ఆదుకోవడానికి కృషి చేస్తామని మంత్రి శ్రీనివాసవర్మ బాధితులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్లుగా కోరుకుంటున్న ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకు ,కేంద్ర ప్రభుత్వం ద్వారా తగు ఉత్తర్వులు ఇప్పించి ఉపాధ్యాయులకు అన్ని కేడర్ల ప్రమోషన్లను చేపట్టేందుకు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మంత్రి సత్యకుమార్‌ను కోరారు. వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీలు, డిప్యుటేషన్లు కోరుతూ పలువురు వైద్యులు, ఉద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. సీఎం సహాయనిధికి సంబంధించి 15 వినతులు వచ్చాయి. ఏపీపీఎస్సీ గ్రూప్స్‌లో ఉత్తీర్ణత పొందిన వారిలో 1:100 నిష్పత్తిలో తీసుకుంటే ఎక్కువ మందికి ప్రయోజనం ఉంటుందని అభ్యర్థులు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, పురందేశ్వరికి విన్నవించగా ముఖ్యమంత్రికి లేఖ రాశారు.

ప్రకాశం జిల్లాలో 2019-24 మధ్య కేంద్రం ఇచ్చిన రూ. 3,383 కోట్ల ఉపాధి నిధుల్లో ఉపాధిహామీ పనుల్లో రూ. 500 కోట్ల మేర అవినీతి జరిగిందని, ప్రకాశం, ఒంగోలులో జగనన్న కాలనీల్లో పెద్ద ఎత్తున చేపట్టిన పనులలో అవినీతి చోటు చేసుకుందని ఫిర్యాదులొచ్చాయి. కృష్ణాజిల్లా వీరపనేనిగూడెం, టెంపుల్లి, మర్లగూడెం గ్రామాలకు అనుకూలంగా ఉన్న ర్యాంపును నేషనల్ హైవే

మోహన్, మట్టా ప్రసాద్, వల్లూరు జయప్రకాష్, సిహెచ్ సావిత్రి, జోసీ నాయుడు తదితరుల ఆధ్వర్యంలో నభ్యత్వ నమోదు జరుగుతోంది. ఇప్పటికే 12 లక్షల మందికి సభ్యత్వాలు ఇచ్చారు. వందమందిని సభ్యులుగా చేర్చినవారికి క్రియాశీల కార్యకర్తగా గుర్తింపు లభిస్తుంది. వీరి పేర్లను ఆయా జిల్లాల కార్యాలయాలలో ప్రదర్శిస్తారు. లక్ష్యం చేరుకోవడంపై ఇటీవల విజయవాడలో జరిగిన సమీక్షా సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి అరవింద మీనన్, ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సిద్ధార్థ్‌నాథ్ సింగ్, జాతీయ కార్యవర్గ సభ్యుడు కృష్ణదాస్ పార్టీ నేతలకు ముఖ్య సూచనలు చేశారు. 'కాంగ్రెస్ పార్టీ హయాంలోనూ, ప్రాంతీయ పార్టీల హయాంలోనూ దేశంలో, రాష్ట్రాల్లో జరిగిన అవినీతిపై ప్రజల్లో ఇంకా చర్చ జరుగుతూనే ఉంది. ఈ సమయంలో ప్రధానిగా నరేంద్రమోదీ పారదర్శక పాలన అందిస్తూ, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు. ఆయన పదేళ్ల అభివృద్ధి పాలనను గుర్తించిన ప్రజలు మూడోసారి కూడా బిజెపికి పట్టం కట్టారు. అవినీతి రహిత పార్టీగా బిజెపిని ప్రజలు గుర్తించారు. ఇటువంటి మచ్చలేని పార్టీలో చేరేలా ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని పేర్కొన్నారు.

# భ్యత్వ నమోదు ముమ్మరం

అధికారులు తొలగించారు. దీంతో అదనంగా నాలుగు కిలోమీటర్లు చుట్టుకుని రైల్వే గేటు దాటి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ర్యాంపుతిరిగి ఏర్పాటుచేయించాలి' అని గ్రామస్తులు కోరారు. విజయవాడ పశ్చిమ బైపాస్ విస్తరణలో తమకు రావల్సిన పరిహారం త్వరితగతిన ఇప్పించాల్సిందిగా కొందరు రైతులు కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానంటూ హామీ ఇచ్చారు. అవనిగడ్డ మండలం పులిగడ్డ రైతుల పట్టా భూముల సమస్యపై వెంటనే తగిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్‌ను పురందేశ్వరి కోరారు. ప్రభుత్వ ఉద్యోగాల పేరిట రూ. లక్షలు ఇచ్చి మోసపోయిన వారికి న్యాయం చేయాలని తిరుపతి ఎస్పీని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా స్థలాల పేరిట రమాదేవి అనే మహిళ పలువురుని మోసం చేసి రూ. కోట్లు వసూలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. కడపజిల్లా పోరుమామిళ్ల మండలం కొర్రపాటిపల్లిలో కల్లూరి బాబు అనేవ్యక్తిని వైసీపీ నాయకుడు రాజారెడ్డి హత్య చేయించారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదని బాధితులు ఫిర్యాదు చేశారు. తెలుగు గంగ ప్రాజెక్టు వద్ద గోపవరం గ్రామంలో వైపీపీ నాయకులు భూ ఆక్రమణలకు పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదు చేశారు. ఆయుష్‌కు చెందిన 72 మంది ఆయుర్వేద వైద్యుల నియామకాలకు సంబంధించి చర్యలు చేపట్టాలని వైద్యులు కోరారు. ఆరోగ్యశ్రీలో మెకాలిచిప్ప ఆపరేషన్ లేకపోవడంతో గత ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకోలేదని కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన షేక్‌మస్తాన్ అనే వ్యక్తి దైన్యానికి చలించిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బెంగళూరు ఆసుపత్రిలో చికిత్సకు సహకరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. చింతూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించడంతో పాటు మరుగుదొడ్లను నిర్మించాలని స్థానికులు కోరారు. గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం లేక గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారని, రోగులను సుదూర ప్రాంతం లోని ఆస్పత్రికి తరలించే లోగానే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలకు రాత పరీక్షలో ప్రతిభ కనబరచినా, తమను కాదని వైసీపీ కార్యకర్తలకు ఉద్యోగాల ఇచ్చారని కడప జిల్లాకు చెందిన కొందరు ఆరోపించారు. తమకు న్యాయంచేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు శ్రేష్ట పథకం ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందటం లేదని కొందరు విద్యార్థులు చెప్పారు. విశాఖపట్నంలో సుజనా కాలేజి ఆఫ్ ఫార్మసీ అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుని చివరకు మూసివేసిందని, నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు వచ్చింది. భూముల కబ్జా, గత ప్రభుత్వ దోపిడీ, బిల్లుల పెండింగ్ వంటి అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. వైసీపీ నాయకులు బి. చిన్నప్ప, బి. మురళీ తన భూమిని ఆక్రమించి.. తనను హత్యచేసేందుకు ప్రయత్నించారంటూ అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కొత్తవారిపల్లెకు చెందిన బి. నాగరాజు ఫిర్యాదు చేశారు. ఎస్పై రవి కుమార్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా అసభ్య పదజాలంతో దూషించాడని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరు మండలం గోకుల్ నగరంలోని కృష్ణ కోదండ రామాలయం శిథిలావస్థలో ఉందని దేవాదాయ శాఖ నుంచి తమకు అప్పగించాలని కోరుతూ యాదవ్ ఉపాధ్యక్షుడు విష్ణు నారాయణ ఫిర్యాదు చేశారు. వైదుకూరు మండలం నంద్యాలంపేట గ్రామ పొలం సర్వే నెంబర్ 834-3లో గల 1121ఎకరాల ప్రభుత్వ రాళ్లగుట్ట భూమిని ఓ మతానికి చెందిన పెద్దలతో పాటు ఓ ప్రభుత్వ ఉద్యోగి (టీచర్) ఆక్రమించుకుని చర్చితో పాటు గృహాలు నిర్మిస్తున్నారని, దీన్ని అడ్డుకోవాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మచ్చయ్యగారి నాగమల్లేష్ ఆరోపించారు. ఈ విషయమై గత జులై 15న కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 11న బద్వేల్ ఆర్జీఓను కలిసి ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. బాధితులు కార్యాలయానికి వచ్చి పలు ఫిర్యాదులు చేస్తున్నారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్




42

# రామాయణ కాలం నాటి నీటి ప్రణాళికలు

**శృం**గవేరపుర చెరువు ఇతర చెరువుల కంటే జలశాస్త్ర రీత్యా భిన్నమైనది. దాదాపు మూడువేల సంవత్సరాల క్రితం నాటి ఈ చెరువులోకి నీరు మామూలుగా అన్ని చెరువుల్లోకి వచ్చే వర్షం నీరు కాదు. వాగులకు అడ్డంగా కట్ట కట్టి వర్షంనీటి ప్రవాహాన్ని నిలిపి ఉంచడం మామూలు విషయం. ఉరకలువేస్తూ, దుముకుతూ పరుగెత్తే గంగమ్మను లొంగదీసి, మచ్చిక చేసి చెరువులోకి మళ్లించారు.

'శృంగవేరపుర దిబ్బకు ఉత్తరాన మురుగునీరు గంగలోకి ప్రవహించే ఓ 'నాలా' (కాలువ) ఉంది. నది పొంగులో ఉన్నప్పుడు గంగ నీరు ఈ కాలువలోకి ఎదురు ప్రవహిస్తుంది. శృంగవేరపురకు జలసమస్యను గమనించిన పురాతన జలయంత్ర శాస్త్రజ్ఞులు ఆ సమస్య పరిష్కారానికి ప్రణాళిక తయారుచేశారు. ఈ పెరిగే నీటిమట్టానికి కలుపుతూ ఓ కాలవ తవ్వి నీటిని చెరువులోనికి మళ్లిం చారు. ఈ కాలువ సామాన్యమైన చిన్న కాలువ కాదు. 35 అడుగుల వెడల్పున, వాలుగా ఉండే కట్టలతో అడుగు భాగం వెడల్పు 10 అడుగులు, దాదాపు 15 అడుగుల లోతు ఉంటుంది. నీరు నేరుగా చెరువులోకి చేరకుండా రెండు గుండ్రటి గదుల్లాంటి వాటిల్లోకి ముందుగా వెళ్తుంది. ఈ గదులు నదీ ప్రవాహంలో కొట్టుకువచ్చే ఒండ్రును ఆపటానికట!! కొంతవరకు శుభ్రమైన నీరు మరో చిన్న చెరువులోకి వెళ్తుంది. కాలువ ముఖ ద్వారంలో మెట్లలా ఉండే గోడ ఉంది. ఇది నదీ ప్రవాహ వేగాన్ని అరికట్టటానికి ఉద్దేశించినది. తర్వాత ఈ కాలవను కావాలని వంపులు తిప్పారు. ఇవి కూడా ప్రవాహవేగాన్ని అదుపులో పెట్టటానికేనట! తర్వాత మళ్లీ చాలా మెట్లు న్నాయి. దీనితో ప్రవాహ వేగం పూర్తిగా తగ్గి పోతుంది.

అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం... మొదటి చెరువు దీర్ఘచతురస్రంగా ఉండదు. మొదట సన్నగా పొనుపోను వెడల్పుగా ఉంటుంది. ఈ చతురత కూడా ప్రవాహ వేగం ఇంకా ఏమైనా మిగిలిఉంటే దాన్ని ఆపటానికే! అధునాతన జలయంత్ర శాస్త్రజ్ఞులు కూడా ఒప్పుకుంటున్న అద్భుత ప్రక్రియే ఇది. దీన్ని ఈనాటి పరిభాషలో 'సమతల వక్రీకరణం' (Horizontal Wayaing) అంటారట!

మన పూర్వీకులు నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించి అదుపులో ఉంచటానికి ఎంత చేశారో చూడండి! ఒక గోడ కాక ఎన్నో గోడలు మెట్లలా చేసి నిలబెట్టారు. ఇవి నిట్టనిలువుగా కాకుండా 11-13 డిగ్రీల పంపు తిరిగి ఉన్నవట! అధునాతన పరిభాషలో దీన్ని "నిట్ట నిలువు వక్రీకరణం" (Vertical Wayaing) అంటారు.

ఇలా ప్రతి అడుగునా తీసుకున్న జాగ్రత్తలతో స్వచ్ఛమైన నీరు అసలు చెరువుకు చేరుతుంది. ఇక్కడకూడా నీటిని నేరుగా వదల్లేదు! ఎన్నో మెట్ల మీద నుంచి సెలయేరులా ప్రవహింపచేశారు. ఆఖరుకు నీరు పడే చోట ఇటుకలతో కట్టిన ఓ బాట కనిపించింది ఎంత జ్ఞాన సమృద్ధో!!

ఇక్కడ ఎన్నో దేవీదేవతా విగ్రహాలు కనిపించాయి. అందులో హారితి, శాక్తి, కుబేర విగ్రహాల్ని గుర్తించారు. ఈ విశేషాలను కనుక్కున్న శాస్త్రజ్ఞులు, 'ఈనాటికీ భారత్‌లో వస్తున్న ఆచారాన్ని గమనిస్తే ఓ విషయం స్ఫురిస్తుంది. ఈ విగ్రహాన్ని ఆనాటి ప్రజలు ఊరేగించి చెరువులో నిమజ్జనం చేసి ఉండాలి. ఈనాడు దుర్గ, గణేశ ఉత్సవాల్ని చూస్తున్నాం గదా! ఈ విగ్రహాల ఆధారంతోనే చెరువు తవ్విన కాలాన్ని నిర్ణయించటం తేలికైంది. మిగతా విషయాలు ఏమైనా ఓ సంగతి ప్రస్ఫుటంగా కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వేలాది సంవత్సరాల క్రింద భారత్‌లో జలయంత్ర శాస్త్రజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెంది ఉందన్న విషయం సుస్పష్టం!" శాస్త్రజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో పోల్చి చూస్తే.. శృంగరవేరపురం చెరువులో కనిపించే శాస్త్రజ్ఞానం గొప్పదిగా ఉంది.

**– స్వాతి, జాగృతి, 20.5.1985**




# 'యోగీంద్రుడు' యాజ్ఞవల్క్యుడు

**శు**క్లయజుర్వేద కర్తలలో యాజ్ఞవల్క్యునికి ప్రముఖ స్థానం ఉంది యజ్ఞయాగాది కర్మకాండలలో ఆయన నిధి అని శతపథ బ్రాహ్మణం, తత్త్వశాస్త్రంలో అద్వితీయుడని బృహదారణ్యక ఉపనిషత్తులు పేర్కొంటున్నాయి. ఆయన తండ్రిపేరూ యాజ్ఞవల్క్యుడే. ఆయన భార్య సుకన్యతో కలసి బ్రహ్మ గురించి తపస్సు చేసి ఆయననే పుత్రుడుగా జన్మించాలనే వరం పొంది, ఆయన అంశంతో జన్మించిన కుమారుడు అక్షరాభ్యాసం, ఉపనయనం తరువాత పాషల్కుడు అనే రుషివద్ద రుగ్వేదం, జైమిని వద్ద సామవేదం, ఉద్దాలకుడివద్ద అధర్వణ వేదం అభ్యసించాడు. ఆయనలోని లక్షణాలను బట్టి, తన శిష్యులలో అత్యుత్తముడు కాబోతున్నాడని గ్రహించిన వైశంపాయనుడు శిష్యత్వాన్ని అనుగ్రహించి యజుర్వేదం నేర్పాడు. ఎంతో గురుభక్తి, వినయ విధేయతలు ఉంటే తప్ప శిష్యునిగా అంగీకరించని వైశంపాయనుడే యాజ్ఞవల్క్యుడిని శిష్యుడిగా అంగీకరించడాన్ని బట్టి ఆయన ఉన్నతి వెల్లడవుదని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. 'మన సుకృతం వల్ల ఈ మహర్షి నిన్ను శిష్యుడిగా స్వీకరించాడు. తల్లి, తండ్రి, దైవం, గురువు...సర్వం ఈయన. గురువు

# సంజయ రాయబారం : తిక్కన చమత్కారం

42

సంజయుని 'హిత'వచనాలకు ఎటూ చెప్పలేని ధర్మజుడు, 'వాసుదేవుడు చెప్పింది అందరికీ ధర్మం అవుతుంది కదా! ఆయన మాట ప్రకారం చేద్దాం'అని తప్పుకోవడంతో సంజయుని పని ఇరకాటంలో పడింది. ఆ జగన్నాటక సూత్రధారి సంజయుడి నోరు నొక్కడమే కాక, పాండవ పరాభవాగ్ని ఎక్కడ చల్లారిపోతుందో అన్నట్లుగా, అలనాటి పాంచాలీ పరాభవ వృత్తాంతం– సంజయుడు మధ్య అడ్డు తగిలినా ఆగకుండ సవివరంగా కెలికి, దులిపి వదిలిపెట్టాడు. అంతేకాదు, తాను కూడా వచ్చి, ఆ కౌరవులకు చెప్పి చూస్తానని, అప్పటికీ వారు వినక పోతే సర్వనాశనం అయి తీరుతారని జ్యోతిష్యం. కూడా చెప్పినట్టు నిర్ధారించాడు. ఇంక సంజయునికి మాట్లా డ్డానికేం లేకపోయింది. అందుకని 'సెలవు తీసు కుంటాను' అని మళ్లీ తన చతుర విధానంలో 'నా యాడిన మాటల యందేమియు దగని యట్టివి లేవు కదా!' అని ఒక ప్రశ్న వదిలాడు. 'తగని యట్టివి' లేకపోతే ఆ అడగడం ఎందుకు? తనమీద పాండవుల కేమన్నా కోపం వచ్చిందేమోనని భయం కాబోలు! అది కూడా లేదనిపించుకుంటే తనకి ఒక తృప్తి.

ఆ ప్రశ్నకి తగిన విధంగానే సమాధానం చెప్పాడు ధర్మరాజు. అందరికీ నమస్కారాలు చెప్పమన్నాడు. ఆ తరువాత ధృతరాష్ట్రునకు, భీష్మునకు తెలపవలసిన మాటలు చెప్పాడు. పిమ్మట సభలోని వారందర్నీ ఉద్దేశించి కొన్నిమాటలు చెప్పాడు. అన్నింటికీ సారాంశం, 'మర్యాదగా మా పాలు మాకిస్తారా? సరేసరి! అందరూ అనుభవిస్తారు' అని.

సంజయుడు తిరిగిపోవడానికి తయారౌతూంటే, అర్జునుడు తన అన్న మాటలకి కొంత కొసరు కూడా తగిలించి మరీ హెచ్చరించాడు. అందులో 'బాల సఖుండవు మా మంచి చెడ్డలు నీకు తెలియవా?' అన్నట్టు ధ్వనింప జేశాడు. ఇన్ని అనుభవాలనూ మూటగట్టుకొని సంజయుడు హస్తినాపురం చేరాడు. అక్కడ మళ్లీ తన రాజనీతి చతురత– రాయబార నైపుణ్యం ప్రదర్శించాడు.

సంజయుడు హస్తినాపురం చేరేటప్పటికి 'ప్రొద్దు గ్రుంకునంత' సమయమైంది. తిన్నగా తన ఇంటికి వెళ్లి సుఖవిశ్రాంతి తీసుకొని మరునాడు సావకాశంగా వెళ్లవచ్చును కదా! ఆఁహు!! అప్పటికప్పుడే ధృత రాష్ట్రుని దగ్గరకి వెళ్లిపోయాడు. ఆ రాజుగారి ఉత్కంఠని తీరుద్దామనే అనుకోవాలో, పాండవుల మాటలవల్ల తన మనస్సులో కలిగిన కల్లోలం ఆ గుడ్డిరాజు ముందు బయల్పరచి, అతనిని కూడా ఈరకమైన అనుభవంలోనే పడవేద్దామనే ఉద్దేశమేమో!

వెళ్లి పాండవులన్న మాటలు చెప్పడానికి బదులు, తన అభిప్రాయం చెబుతోన్నట్టు మందలింపుగానే నాలుగు మాటలూ దులిపేశాడు ఆ అంధరాజుని 'నీ కొడుకుల వ్యామోహంలో పడి నువ్వు యుక్తా యుక్తాలు మరచిపోతున్నావు. వారు చేసిన పనులు జ్ఞాపకం వచ్చినప్పుడల్లా పాండవులు మండి పోతు న్నారు. నీ ఉపేక్షయే ఇంతకీ కారణం. తరువాత ఏంచేసేదిలేదు' అని చెప్పి చమత్కారంగా 'అంగమువ లెల్ల అనయము నొచ్చుచున్నవి' మిగిలి నవి మరునాడు చెప్పెదను' అని ఇంటికి వెళ్లి పోయాడుట!

ఏమి చమత్కారము! ఈ మాటలు చెప్పేటంత వరకూ ఆ అంగములు నొవ్వలేదు కాబోలు. ఆ తరువాత వచ్చేసింది నొప్పి!

అతడు వెళ్లిపోయాక, ఈ గుడ్డిరాజు పడిన యాతన అంతా ఇంతా కాదు. ఒకటే మానసిక క్షోభ అనుభవించాడు. వారినీ వీరినీ రప్పించుకుని సలహాలు అడిగాడు. సంజయునికి కావలసినది అదే! ఈ రకమైన ప్రతిక్రియ కనిపించిన తరువాత ధృత రాష్ట్రునికి మరునాడు సభలో చెప్పిన మాటలు కాస్త ఒంట బట్టడానికి అవకాశం ఉంటుందని అతడు ఈ ప్రయోగంచేసి ఉంటాడు. ఇంక సంజయుని రాయబార చమత్కార విధానానికి ఆఖరిఘట్టం మరునాడు కౌరవసభలో అతడు ఇచ్చిన నివేదిక ఇంతవరకు ఎవరికీ తెలియని విశేషాలు సంజయుని చేత ఈ సందర్భంలో చెప్పించాడు తిక్కన. ఇది కూడా ఒకరకమైన విచిత్ర పద్ధతిలోనే. నేటి పరిభాషలో 'ఫ్లాష్‌బాక్' మాదిరిగా తిరిగినట్టు కనిపిస్తుంది.

ప్రారంభంలో సంజయుడు అక్కడి తమ సంభాషణల సారాంశం క్లుప్తంగా చెప్పి ఆ తరువాత కృష్ణార్జునులతో ప్రత్యేకంగా ముందుగా జరిపిన సమావేశ వృత్తాంతాన్ని మాత్రం అతి వివరంగా చెబుతారు. తాను ప్రవేశించేటప్పటికి కృష్ణార్జును లున్న తీరు, వారు ఆతనిని ఆదరించిన పద్ధతి, అక్కడ అతనికి కలిగిన అనుభూతులు ఇత్యాదివన్నీ వివ రించి కృష్ణుడాడిన మాటలను యథాతథంగా చెబు తాడు.

**– ర్యాలి సూర్యనారాయణ**

**జాగృతి 18.11.1968 సంచిక నుంచి**

---

తప్ప వేరే దైవం ఉన్నాడని భావించకు' అన్న తండ్రి హితవును అక్షరాల పాటించాడు యాజ్ఞవల్క్యుడు. బ్రహ్మతేజస్సు, గురుసేవ వల్ల దక్కిన పుణ్యఫలితంగా తోటి వారి కంటే ముందుగానే అన్ని విద్యలు నేర్చాడు. అదే ఆయనలో కొంత అహంకారం, అతిశయానికి కారణమైంది. వైశంపాయనుడు తన మేనల్లుడి పట్ల అనుచితంగా వ్యవహరించి, బ్రహ్మహత్యాపాతకంతో సమానమైన ఆ చర్యకు మధన పడుతున్నాడు. అసలే 'విద్యాగర్వం'తో ఉన్న యాజ్ఞవల్క్యుడు, 'ఆ దోష నివారణ సామర్థ్యం తనకు ఉందని...' గొప్పగా చెప్పే ప్రయత్నం చేయగా, ఆగ్రహించిన గురువు 'నాకు లేని శక్తి ఎలా వచ్చిందనుకుంటున్నావు. పైగా తోటి విద్యార్థులను తక్కువ చేసి మాట్లాడావు కనుక, నేర్చిన విద్యను అక్కడే వదిలివెళ్లాలి' అని ఆదేశించాడు. తన తీరుకు పశ్చాత్తాప పడిన యాజ్ఞవల్క్యుడు గురు వాజ్ఞను పాటించి, సూర్యుడు, సరస్వతి గురించి తపస్సు చేసి, శుక్లయజుర్వేదంతోపాటు సకల విద్యలు తిరిగి పొందాడు. అనేకమంది శిష్యులను తీర్చిదిద్దాడు. ఆయన ప్రథమ శిష్యుడు కణ్వమహర్షి. యోగ రహస్యాలు బాగా తెలిసిన యాజ్ఞవల్క్యునకు మహర్షులు మాఘ పౌర్ణమినాడు 'యోగీంద్ర పట్టాభిషేకం' నిర్వహించారు. ఆయన కేవలం సిద్ధాంతాలను ప్రవచించడమే కాక నిత్యజీవితంలో ఆచరించి ప్రజానీకానికి ఆదర్శుడయ్యాడు. కేవలం జ్ఞానం వల్ల మోక్షసిద్ధి కలగదని, సంసార జీవితాన్ని చాలించి తపోమయ జీవితాన్ని గడపాలని సంకల్పిం చాడు. తన ఇద్దరు భార్యలకు(కాత్యాయని, మైత్రేయి) సంపద, జ్ఞాన సంపదను ప్రసాదించి తపస్సుకు వెళ్లాడు. ఆయన రాసిన 'యాజ్ఞవల్క్య స్మృతి భావి భారతజాతికి ఉపయోగపడే మహాగ్రంథం. 'శతపథ బ్రాహ్మణం' అనే తాత్త్విక గ్రంథం రాశారు.

**– రామచంద్ర రామానుజ**

---



కథ

మెట్లెక్కి మా అపార్టుమెంటు ముందర నుంచుని తాళం తీయబోతూ, అలవాటుగా పక్కకి చూసాను.

మా పక్కఫ్లాటు తలుపు బార్లా తెరిచి ఉంది.

తెరిచిన ఇంటి ముందు ఓ సూట్ కేసు, రెండు బ్యాగులు లోపలికి లాగడానికి ఎదురు చూస్తున్న ట్లున్నాయి.

వెంటనే నాకు వచ్చిన మొదటి ఆలోచన... వాళ్లింటికి అతిథులో, చుట్టాలో వచ్చి ఉంటారని.

ఆశ్చర్యం, ఈ రోజుల్లో, ఈ యుగంలో, మనుషులు చుట్టాల ఇళ్లకి వస్తున్నారా?అది కూడా పెట్టే బేడాతో... ఓ నాలుగు రోజులో, వారమో, గడపడానికి వస్తున్నారు,

రెండో ఆలోచన, ఎలా సాధ్యం?

అంతలోనే పక్కింటి మధుమతి బయటికి వచ్చింది.

చిరునవ్వులు, పలకరింపులు అయ్యాక ఆవిడే సామాను తీసుకెళ్తూ...

"ఇప్పుడే మేం తిరుపతి నుంచి వస్తున్నాం" అని అంది,

"ఓ, అలాగా దర్శనం బాగా జరిగిందా?"

"ఆc, బాగా జరిగింది. మా చెల్లెలు కుటుంబం, మా వియ్యపురాలి కుటుంబం, అన్నయ్య కుటుంబం అందరం కలిసి ఓ పాతిక మంది వెళ్లాం. బాగా ఎంజాయ్ చేసాం.

మనం మన ఫ్రెండ్స్‌తో ఎన్నో చోట్లకి వెళ్లాం కాని అవన్ని స్పాన్స్‌ర్డ్ ప్రోగ్రాములు. మన చుట్టాలతో వెళ్లిన ఆనందమే వేరు. అవునా?" అని ఆమె అంటుంటే అవును అన్నట్లుగా ఓవెర్రిగా నవ్వాను.

"వస్తా, బోల్డు పనుంది." అంటూసామాను తీసుకుని లోపలికి వెళ్లింది.

నేను మా ఫ్లాటు తాళం తీసి లోపలికి వెళ్లాను.

నా మనసు నిండా ఆమె మాటలే వెంటాడు తున్నాయి.

అందరం కలిసి వెళ్లాం అని అంది.

ఎందుకో కాస్త గిల్టీగా అనిపించింది.

మరి. నేను! జవాబు లేదు.

ఎప్పుడైనా అందరం కలిసి అలా వెళ్లామా?నేను మా చుట్టాలని ఎప్పుడైనా కలుసుకున్నానా? కలుసు కుంటే ఎప్పుడు? తెలీదు. గుర్తు లేదు.

ఆ మధ్య మా కజిన్ పోయారని తెలిస్తే వెళ్లడానికి కుదరక సెల్ ఫోన్లో పరామర్శ చేసాను. అమ్మ బాగా తిట్టింది.

" రేపు నువ్వు పోతే నీకోసం ఎవరూ ఏడవరు. నిన్ను చూడ్డానికి కూడా ఎవరూ రారు. బంధాలకు విలువనివ్వు."

నాకు మాకజిన్ శత్రువు కాదు. మేం దెబ్బలాడు కోలేదు. మొహమొహాలు చూసుకోకపోవడం లాంటిది ఏం లేదు. అయినా వెళ్లలేదు. కారణం కుదర లేదు అంతే. కంపెనీ, మీటింగులు పని, ఇదే.

# నేని ఉద్యోగి..

## గంటి భానుమతి



"నీ ఉద్యోగం, నీ బిజీ జీవితం, అందులోని ఆధునికత మానసికంగా అందరితో విపరీతమైన దూరాన్ని పెంచేస్తున్నాయి. భౌతికంగా తగ్గిన దూరం మానసికంగా పెరిగింది" అమ్మ అనింది.

కిందటి నెలలో ముంబై వెళ్లాను.ఎయర్ పోర్టు నుంచి తిన్నగా హోటల్‌కి వెళ్లి పోయాను. ముంబైలో దగ్గర బంధువలున్నారు, కాని వెళ్లలేదు.నా రాక వాళ్లకి సంతోషం కలిగిస్తుందని తెలుసు. బాత్రూమ్‌కి, పడుకోడానికి అన్నింటికి ఇబ్బందే. నా మూలంగా వాళ్లకు కూడా ఇబ్బంది.

ఇదే మాటని కలీగ్ధాత్రితో అన్నాను.

"మనం బంధువులని వదిలేస్తున్నామా !"

"వదిలేయడం అన్నది సరైనది కాదు. మన ఉద్యోగాల మూలంగా వెళ్ల లేక పోతున్నాం. ఆరోజులు వేరు కోషీ..ఇప్పుడు మనకి బంధువుల ఇళ్లకి వెళ్లడానికి టైము లేదు. అక్కడ మన ఇంట్లో లాగా ఉండదు. ప్రైవసీ ఉండదు.

మనం కష్టపడి సంపాదించిన డబ్బుని కొత్త ప్రదేశం చూడ్డానికి, మరో దేశం వెళ్లడానికో, టూర్‌కో ఖర్చు పెడతున్నాం.

ఇంక వేసవి సెలవలకి తాతగారి ఊరుకి వెళ్లడం కుదరదు.పిల్లలని తీసుకెళ్తే మాథ్స్ క్లాసులు, స్విమింగ్ క్లాసులు, ఎక్స్‌ట్రా క్లాసులు, పై క్లాసులు అప్పుడే మొదలయ్యాయి.. మంచి మార్కులు రావాలంటే మనం ఇంట్లో ఉండడమే బెటర్." అని అంది.

అది నిజమే అనిపించింది.

'సుందరీ నీవంటి దివ్య స్వరూపం'.. ఫోన్ పిలుపు. రెండోసారి, మూడోసారి.

నా ఆలోచనలకి అంతరాయం. సెల్ తీసి చూసాను.

డిగ్రీలో నా క్లాస్మేట్ అవంతిక.

"కోషీ, ఈ టైములోనువ్వు అలిసి పోయి ఉంటావని తెలుసు, నాలుగు రోజుల్నించి నీకు మెసేజ్‌లు పెడుతున్నాను, నువ్వు చూసుకోలేదా?"

"చూడలేదు, కుదరలేదు, తీరిక లేదు. ఇంతకీ దేనికీ ఫోన్ చేసావ్?"

"మన తెలుగు లెక్చరర్ నేత్రావతి గారు పోయారని తెలుసా?"

"అవునా, అయ్యో తెలీదే!, ఎప్పుడు?"

"వారం రోజులైంది. విదేశాల్లో ఉండే వాళ్ల పిల్లలు వచ్చాక కార్యక్రమాలన్నీ చేసారు.రేపు వాళ్లింట్లో కండొలెన్స్ మీటింగ్ ఉంది. ఆ తరువాత లంచ్ కూడా ఉంది. నీకు గుర్తుంటే రా"

గుర్తుంటే రా అంది. నా బలహీనత దానికి కూడా అర్థం అయింది.

నిశ్శబ్దం.

నా మీద నాకే జాలి వేసింది.

"ఏం జీవితం!"

దగ్గర వాళ్లు పోతే కూడా మెసేజ్ చూసుకోడానికి కూడా తీరిక లేనంత బిజీగా ఉన్నాను.

వెంటనే మెసేజ్‌లు చూసాను. అక్కర్లేనివి, బంగారం ధర తగ్గిందని, వెండి కిలో ఎనభైవేలు, ఏవో పాటలు. ఊరి అవతల అమ్మకానికి ప్లాట్లు, ఏర్ టెల్ మెసేజ్‌లు, ఇంకా ఏవేవో చీరలు అమ్మకాని కున్నాయని, ఇలా ఎన్నోవీటి వెనకాల ఎక్కడో నేత్రావతిగారి మరణ వార్త సమాధి అయింది.

నేనెందుకు ఇలా అయ్యాను?

నా ఉద్యోగం నా జీవితాన్ని తినేస్తోందా !

ఆఫీసు పనుల్లో సైబర్ కనుమల్లో తప్పి పోతున్నాను. అష్టావధానంగా మారిన జీవితం. ఏ పాత్రలోను జీవించని బహుపాత్రాభినయం. వర్షంలోను తడవలేని, గ్రీష్మంలోనూ, ఎండలేని సైబర్ జీవనం ఇది.నన్నుగా త్యజించి పరాయి దాన్నయి పోయాను.

బాధ పడకు, వీటికి నువ్వు బాధ్యురాలివి కావు. నీ ఉద్యోగం అలాంటిది,నువ్వు నిమిత్తమాత్రురాలివి అని ధైర్యం నాకు నేనే చెప్పుకుంటున్నాను.

అమ్మకి ఫోన్ చేసి చెప్పాను,.

"మా నేత్రావతి మేడమ్ పోయారుట రేపు ప్రార్థనా సభ ఉందిట అవంతిక ఫోన్ చేసింది."

"దీనికైనా వెళ్తావా లేదా!"

నేను సమాధానం ఇచ్చే లోపునే తనే అంది.

"చూడుకోషీ, నీ సమస్యలేంటో తెలీదు. రిమైండర్లతో సహా నాలుగుసార్లు మెసేజ్‌లు పెట్టినా నువ్వు చూసుకో లేదు.ఇప్పుడు నువ్వు అనుకుంటున్న సమస్యలు నిజంగా సీరియస్ వా?"

అవి సమస్యలు అవునో కాదో నాకే తెలీదు.ఏమో నాకే తెలీదు.

"మన జీవితాలు మెరిసే మెరుపుల్లాంటివి. అనంతమైన కాన్వాస్ లాంటి ప్రపంచంలో ఓ చిన్న చుక్క లాంటిది. అందుకని, ఏ క్షణాన ఆ చుక్క మాయమవు తుందో తెలీదు. అందుకే ఒంటిగా ఉండేకన్నా నలుగురిలో ఉంటే మంచిది. బంధువు లందరిని కలుసుకుంటే బావుంటుంది."

అమ్మ మాటల్లో గూడార్థం అర్థం అయింది.

"నువ్వు నీ జీవితాన్ని పోగొట్టుకుంటున్నావు, నీకు ఈ ఉద్యోగం ఒక్కటే కాదు, ఆ తరువాత కూడా జీవితం ఉంది. జీవితాన్ని యంత్రంగా చేసుకుంటున్న తరవాత నీకు మిగిలేది ఏమీ లేదు. ఆ మధ్య డిప్రెషన్ లోకి వెళ్లిపోతున్నానని అన్నావు. నలుగురిలో ఉంటే, పాటలు వింటే, పుస్తకాలు చదువుతూంటే ఈ డిప్రెషన్ లూ అవి ఎందుకొస్తాయి? నేను చెప్తే నీకు పనికి రాలేదు. సైకియాట్రిస్ట్ చెప్పాడని వాకింగ్‌కి వెళ్తున్నావు, యూ ట్యూబులో పాటలు వింటున్నావు, రోజులో గంట సేపు నీకోసం జీవించు. నలుగురితో కలువు, జాగ్రత్త."

మళ్లీ అదే మాట. నలుగురితో కలువు. పరోక్షంగా మేనల్లుడి పెళ్లికి వెళ్లాలని... అర్థం అయింది.

"అంటే పెళ్లికి వెళ్లాలంటావు,"

"నీకు చెప్తున్నదే అది, మా అక్క చెల్లెళ్లందరూ, పిల్లలతో సహా వస్తున్నారు నేను వెళ్లాలి, ఏదో జూమ్‌లో మాట్లాడుకుంటున్నాం కాని, ఎదురెదురుగా కూచుని మాట్లాడుకుని చాలా రోజులయింది.."

"నాకు వాళ్లెవరూ తెలీదు. నేను రాను."

"అందుకేఅంటున్నా రమ్మనమని. ఇప్పుడు కూడా రాకపోతే ఎప్పుడు చూస్తావు అందరిని. నువ్వు రాకపోతే నేను వెళ్తాను. చెయ్యి. టిక్కెట్టు బుక్ చెయ్యి. నాకు టికెట్ బుక్ చేయడం రాదు. అదేదో నువ్వు చేస్తే నేనొక్కదాన్ని వెళ్లి పోతాను. నా బట్టలు కూడా సద్దేసుకున్నాను. ఎయిర్ పోర్టులో ఏం చెయ్యాలో నాకు తెలుసు,"

"పెళ్లి ఎప్పుడు?" అన్నాను

"ఎల్లుండి రాత్రి పది గంటలకి. విమానం చూడు, అది దొరకకపోతే పోనీ, రేపు రాత్రి ఎనిమిది గంటలకి ఓ రైలుంది. రైలైనా పరవాలేదు. ఈ వయసులో ఆ ప్లాట్ ఫారం మీద నడవడం, ఓవర్ బ్రిడ్జి ఎక్కడం కష్టం అనుకో, అయినా పరవాలేదులే."

అమ్మ మాటల్లో వ్యంగ్యం గమనించాను. వారం రోజుల్నించి చెప్తోంది, నాకు గుర్తు లేదు. మర్చి పోయాను.

"ఇంతకీ పెళ్లి ఎక్కడ?"

"ఏం మనిషివే, ఎక్కడికెళ్లాలో వందసార్లు చెప్పాను, పెళ్లి మెద్రాస్‌లో అని. మెద్రాస్‌కి బుక్ చెయ్యి."

"చూడు కోషీ! జీవితంలో ప్రతీదానికి ఓ సూత్రం అంటూ ఏదీ ఉండదు. మనమే తయారు చేసుకోవాలి, అదే జీవితంలోని ఆర్టూ, సైన్సు కూడా. నలుగురిలో కలుస్తూ ఉంటే, డిప్రెషన్ లూ అవీ రావు,

డిప్రెషన్‌లోకి వెళ్తున్నావనిపించి, నువ్వు అదేదోఇన్నర్ ఇంజినీరింగ్ అంటూ అక్కడెక్కడో వెళ్లావు. ఓ జపాన్ వాడి పుస్తకం ఇకి గాయ్ తెచ్చుకుని చదివావు, ఈ చదవడాలు, ఎవరో నేర్పిస్తారని ఎక్కడికో వెళ్లడం కాదు. పాటలు, పుస్తకాలు చదవాలి. నలుగురిలో కలవాలి. బంధువులతో మాట్లాడు తూండాలి. ఇవన్నీ చేస్తే ఎక్కడికి వెళ్లక్కర్లేదు. డిప్రెషన్ అనేది ఉండదు ఇదే నీ జీవితానికి ఆర్టూ సైన్సూ. అదే ఆర్టాఫ్ లివింగ్.

డిప్రెషన్‌లోకి వెళ్తున్నావనిపించి, నువ్వు అదేదోఇన్నర్ ఇంజినీరింగ్ అంటూ అక్కడెక్కడో వెళ్లావు. ఓ జపాన్ వాడి పుస్తకం ఇకి గాయ్ తెచ్చుకుని చదివావు, ఈ చదవడాలు, ఎవరో నేర్పిస్తారని ఎక్కడికో వెళ్లడం కాదు. పాటలు, పుస్తకాలు చదవాలి. నలుగురిలో కలవాలి. బంధువులతో మాట్లాడు తూండాలి. ఇవన్నీ చేస్తే ఎక్కడికి వెళ్లక్కర్లేదు. డిప్రెషన్ అనేది ఉండదు ఇదే నీ జీవితానికి ఆర్టూ సైన్సూ. అదే ఆర్టాఫ్ లివింగ్.

ఇప్పుడు నా జీవితంలో ఆర్టూ సైన్సు లేవా.

గబగబా ఐ పాడ్‌లో ట్రావెల్ ఏజెంట్ల మెద్రాస్‌కి టిక్కెట్టు కోసం ప్రయత్నించాను. సారీ అనే జవాబు.

మేక్ మై ట్రిప్‌కి ఫోన్ చేసాను.ఐదు టిక్కెట్లు చెన్నైకి ఎందులో ఉంటే అందులో బుక్ చెయ్యమని చెప్పాను.

రేపు నేత్రావతి గారింటికి వెళ్లాలి.

అక్కడ వాళ్లమ్మాయి కనిపిస్తుంది. ఆమెకి ఎంతో సంజాయిషీ ఇచ్చుకోవాలి.

అబద్దాలు ఆడాలి. దాని వెనక అందమైన కారణాలు సృష్టించాలి. అది కృతకంగా ఉంటుందని తెలుసు, కాని తప్పదు..

ఎంత సెల్ఫిష్‌గా అయిపోయాను! నాకేదో లాభం వచ్చిందనుకోడానికి లేదు. కాని నష్ట పోతున్నదే ఎక్కువ.

"ఈ ఉద్యోగం నీ జీవితంలో ఓ భాగం మాత్రమే. అది నిన్ను శాసించే స్థితికి నువ్వు రావడం దురదృష్టం. అన్నిటి కన్నా విషాదం నిన్ను నువ్వు కోల్పోవడం."

అన్నీ బాగానే ఉన్నా ఏదో వెల్తి కాల్చేస్తోంది. నా చదువు, నా ఉద్యోగం తృప్తిగానే ఉన్నాయి. కాని జీవితం రొటీన్. మొనోటొనీ జీవితంలోని సహజత్వాన్ని సమూలంగా దెబ్బతీస్తోంది. ఏం కోల్పోతున్నానో నాకే తెలీదం లేదు. అన్నింటిని పోగొట్టుకుంటున్నానా.!

"కాస్సేపు టీవి కట్టెయ్యి, సెల్‌ని ఓ మూల పడెయ్యి. పేపర్‌ని మడిచి ఓ పక్కన పెట్టు. పడక్కుర్చీలో కూచుని కళ్లు మూసుకుని పాటలు విను. అప్పుడు దొరికే మనశ్శాంతి నీకు మరెక్కడా దొరకదు. అది నీకోసం నువ్వు సృష్టించుకునే చిన్న ప్రపంచం. దాన్ని పోగొట్టుకోకు" అని అమ్మ అంటూంటుంది.

పిల్లలొచ్చాక చెప్పాను, చెన్నై వెళ్తున్నాం అని.

సంతోషంతో ఎగిరి గెంతేసారు.వాళ్ల కళ్లలో మెరుపు ఎప్పుడు చూసానో గుర్తు లేదు. ఇవేళ చూస్తున్నాను.

మొదటి సారి నేను, పిల్లలు మా దగ్గర బంధువు లని కలుసుకోబోతున్నాం. ఇన్నాళ్లూ జీవించడానికి సిద్ధపడ్డానే కాని, నిజంగా జీవించడం లేదు. ★

## దామగుండం వ్యాసం, ఒక వివరణ

సెప్టెంబర్ 30,2024 సంచిక, 44వ పేజీలోని 'దామగుండం క్షేత్రాన్ని రక్షించుకుందాం' అన్న వ్యాసంలో సమాచార లోపం వల్ల తప్పిదం దొర్లిందని తెలియచేయడానికి చింతిస్తున్నాం. అక్కడ పన్నెండు లక్షల చెట్లు కూల్చే ప్రమాదం ఉన్నందున వర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని కొందరు ప్రచారం చేస్తున్నా, నౌకాదళ రాడార్ నిర్మించవలసి వచ్చినా కూడా 1.93 లక్షల చెట్లు మాత్రమే తొలగించవలసి ఉంటుందని చెబుతున్నారు. అలాగే అక్కడ నుంచి దేవస్థానాన్ని తరలించడం లేదని కూడా సమాచారం ఉన్నది. పొరపాటుకు చింతిస్తున్నాం. ఈ అంశం మీద వాస్తవాలతో మరొక వ్యాసం త్వరలోనే పాఠకుల ముందు ఉంచే ప్రయత్నం చేస్తామని సవినయంగా మనవి చేస్తున్నాం.

# 40+ Years of Oncology Expertise

## Asvins Cancer Care in Hyderabad

**99% Success Rate**
**Over 1,78,000 Cancer Patients Treated**
**63,000 Success Surgeries**

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

**Dr. G. Suryanarayana Raju**
M.S. MCh, FRCS, FUICC
Chief of Surgical Oncology
40 Years of Experience

**Dr. D Raghunadharao**
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40 Years of Experience

**Treatment for all Cancers Available**

*Happy Dussehra*

## Surgical Oncology Services

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

Our Services

- Diagnostic Procedures
- Cancer Resection
- Sentinel Node Biopsy
- Oncoplastic Surgery
- Minimally Invasive Surgery
- Endocrine Surgery
- Gastrointestinal Surgery
- Head and Neck Surgery
- Skin Cancer Surgery
- Palliative Surgery
- Supportive and Reconstructive Surgery
- Surgical Management of Metastasis
- Multidisciplinary Team Care

**Expert Treatment at Affordable Prices**

## Medical Oncology Services

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

Our Services

- Chemotherapy
- Targeted Therapy
- Hormone Therapy
- Immunotherapy
- Biologic Therapy
- Cancer Genetics and Genomics
- Palliative Care
- Radiation Oncology Coordination
- Survivorship Care
- Multidisciplinary Team Care

**We do All types of Radical as Well as Organ Sparing Surgeries**

**WE Expertise in Treating All Cancers**

SCAN ME

## Book Your Consultation Now

**+91 9440445775**

**6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.**

# గురువును మించిన

**పాములకు పాలు పోసి పెంచితే ఏం జరుగుతుందో పాకిస్తానీ మౌలానా తారీక్ మసూద్‌కు ప్రస్తుతం ప్రత్యక్షంగా అనుభవంలోకి వస్తోంది. ఇస్లాంకి వ్యతిరేకంగా ఎవరు ఏం మాట్లాడినా, దానిని దైవదూషణగా ఎంచి, 'సర్ తన్ సే జుదా' (శరీరం నుంచి తలను వేరు చేయడం) అన్న నినాదానికి ఒకప్పుడు మద్దతు ఇచ్చిన అతడు ఇప్పుడు, తాను తయారు చేసిన అవే మూకలు తన వెంటపడుతుంటే, ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీస్తున్నాడు. అంతేనా, సోషల్ మీడియాపై దైవ దూషణకు క్షమాపణలు కోరుతూ, తనను వదిలేయమని అర్థిస్తున్నాడు. బీజేపీ మాజీ ప్రతినిధి నూపుర్ శర్మ, రామ్‌గిరి మహారాజ్ వంటి వారికి వ్యతిరేకంగా సర్ తన్ సె జుదా నినాదాలు ఇస్తూ అల్లరిమూకలు చేసిన దారుణాలను ఖండించని మౌలానాకు ఇప్పుడు దాని రుచి తెలుస్తోంది.**

ఎందుకంటే, తాను ప్రోత్సహించి, పెంచిన 'సర్ తన్ సే జుదా' అల్లరి మూకలే ఇప్పుడు అతడి వెంట పడుతున్నాయి! తాను చేసిన తప్పుకు ఇప్పుడు తారీక్ శిక్ష అనుభవిస్తున్నాడు. 'ఖురాన్'లో ఉన్న వ్యాకరణ దోషాల గురించి మౌలానా తారీక్ మాట్లాడుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాపై వైరల్ అయింది. 'నబీ (మహమ్మద్ ప్రవక్త)కి చదవడం, రాయడం రానప్పుడు ఆయనను ఎందుకు అనుసరిస్తున్నారు? ఖురాన్ (ఇస్లామ్‌కు పవిత్ర గ్రంథం)ను అందించిన అతడు అందులో ఒక్క మాట కూడా రాయలేదు. తన పక్షాన రాయవలసిందిగా ఇతరులను కోరడంతో అది బోలెడు వ్యాకరణ దోషాలకు దారి తీసింది' అంటూ అతడు పేర్కొన్నాడు. అక్కడితో ఆగకుండా, 'వాటిని సరిచేయలేదు, ఎందుకంటే అవి వ్యాకరణ దోషాలని మహమ్మద్ ప్రవక్తకు కూడా తెలియవు. అవి నేటికి కూడా కొనసాగుతున్నాయి,' అంటూ ఖురాన్‌లో వ్యాకరణ దోషాలను పట్టి చూపుతూ మౌలానా వ్యాఖ్యానించాడు.

**సర్ తన్ సె జుదాకు ముల్లాల ప్రోత్సాహం**

మహమ్మద్ ప్రవక్తను కానీ పవిత్ర ఖురాన్‌ను కానీ గౌరవించని వారెవరైనా వారిపై కోర్టులో కేసు దాఖలు చేయకుండా, వారిని 'తక్షణమే' చంప వలసిందిగా తన శిష్యులైన ముస్లింలను మౌలానా ప్రోత్సహిస్తుండేవాడు. ఇప్పుడు అదే వ్యక్తి, ఎవరైనా తప్పులు చేయవచ్చని, కానీ దానికి మూడు విధాలుగా క్షమాపణ కోర వచ్చని, తాను ఆ పని చేసాడు కనుక తనను క్షమించాలని తన వీడియోలలో ప్రాధేయపడుతున్నాడు. 'తన మాటలను సందర్భాన్ని బట్టి అర్థం చేసుకోవాలని' కోరుతూ దాదాపు 48 గంటలలో నాలుగు క్షమాపణ వీడియోలను అతడు సోషల్ మీడియాలో పెట్టాడు.

ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు ఇదే వ్యక్తి, 'ఎవరైనా ఇటువంటి సందర్భంలో క్షమాపణ కోరినప్పటికీ, అది హృదయపూర్వకంగా వచ్చిందా లేదా నాలుక చివరి నుంచి వచ్చిందా అని చెప్పలేం, కనుక వారిని దైవ దూషణ చట్టం కింద శిక్షించాలని' ఉద్బోధించేవాడు.

**తారీక్ తప్పులను ఎత్తి చూపుతున్న హిందువులు**

కాగా, సందర్భాన్ని బట్టి మాటలను అర్థం చేసుకోవాలన్న మాటలను పలువురు హిందువులు దుయ్యబడుతున్నారు. ఎందుకంటే, రామ్‌గిరి మహారాజ్, బీజేపీకి చెందిన నూపుర్ శర్మ అన్న మాటల కారణంగా దైవదూషణ పేరిట చెలరేగిన హింసను మౌలానా తారీక్ ఎందుకు విస్మరించాడని వారు ప్రశ్నిస్తున్నారు. కానీ, ఈసారి 'కర్మ' ఫలాన్ని అతడు అనుభవించాల్సి రావడం విచిత్రమేం కాదు. మౌలానా తారీక్ మసూద్ తన చర్యలకు పరిణామాలను అనుభవిస్తున్నాడు. అతడు నాటిన విత్తనం మొలకెత్తి ఎంత చేదు ఫలాలను ఇస్తోందో ఆగ్రహంతో కూడిన ఇస్లామిక్ మతోన్మాద మూకలు అతడి వెంటపడుతుంటే అతడికి అర్థమవుతోంది.

**కెనడాలో వ్యాఖ్యలు.. పాక్‌లో ప్రతిస్పందన**

ముఖ్యంగా, ఈ ఘటన దైవదూషణకు చట్టబద్ధంగా మరణ శిక్షవేసే పాకిస్తాన్‌కు చెందినది కావడం కొసమెరుపు. ఇటువంటి ఘటనలు టపాకాయల కర్మాగారంలో అగ్గిపుల్ల వేసినట్టుగానే ఇట్టే పేలిపోతుంటాయి. ఇంతకీ ఈ మాటలను మౌలానా తారీక్ పాక్‌లో అనలేదు. కెనెడాలోని సర్రే జామియా మసీద్‌లో ఉపన్యాసం ఇస్తూ ఈ వివాదాస్పద ప్రకటన చేశాడు. అంతే, మతోన్మాదులు రెచ్చిపోతున్నారు. ఖురాన్‌లో పద్యాలను ట్రాన్స్‌క్రైబింగ్ (ఎత్తి రాయడం) చేసినప్పుడు ప్రవక్త మిత్రులు కొన్ని వ్యాకరణ దోషాలు చేశారు. మహమ్మద్ ప్రవక్త వాటిని సరిచేయకపోవడంతో అవి అలాగే కొనసాగిపోయాయని పేర్కొన్నాడని, సోషల్ మీడియా 'ఎక్స్'పై అతడి మాటలను యధాతథంగా పోస్ట్ చేసి మరీ రెచ్చగొడుతున్నారు. ఖురాన్ పవిత్రతను పరిరక్షించేందుకు అతడిని ఇరికించారనే వాదన కూడా వినిపిస్తోంది.

**ఈ వ్యాఖ్యలు ఖురాన్‌పై చర్చకు దారి తీస్తాయా?**

ఇదిలా ఉండగా, అనేకమంది మాత్రం అతడి ఉపన్యాసంలో ఈ భాగాన్ని చాలా ఇష్టపడుతున్నారు. ఎందుకంటే, ఖురాన్‌లో మహమ్మద్ ప్రవక్త కూడా తెలియని భాగాలు ఉన్నాయనే వాస్తవాన్ని బహిరంగం చేసేందుకు ఇది మార్గాన్ని సుగమం చేస్తోంది. అంతేకాదు, ఖురాన్ రాసింది మనుషులే తప్ప ఆ భగవంతుడు చెప్పింది కాదని కూడా అర్థం వస్తుంది. కానీ ఇంత సూక్ష్మమైన అవగాహన జమాత్‌కు లేదు. బదులుగా, ప్రపంచం ఈ విషయంపై లోతుగా తవ్విచూసే ముందే ఖురాన్‌ను, మహమ్మద్ ప్రవక్తను మౌలానా అవమానిస్తున్నాడంటూ దైవ దూషణ ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనితో తాము 'శాంతి దూత'లమని చెప్పుకునే మతోన్మాదులు విమర్శలను తట్టుకోలేరనే విషయం రుజువైంది.

**ఉన్మాదులను పెంచి పోషించిన మౌలానా**

ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే, అనేకమంది అతివాద బోధకులులా మౌలానా తారీక్ మసూద్ కూడా తన శిష్యులలో ఉన్మాదాన్ని పెంచి పోషించాడు. వీరెవరూ కూడా ఇస్లాం, ఖురాన్ లేదా

# శిష్యులు

మహమ్మద్ ప్రవక్తపై అతి స్వల్పమైన విమర్శను కూడా భరించలేరు. దశాబ్దాలపాటు, భారతీయ ఉప మహాద్వీప వ్యాప్తంగా ఇస్లామిక్ మతాధికారులు మతోన్మాదులను సృష్టించారు. వారి మొదటి ప్రతిస్పందనే, 'సర్ తన్ సె జుదా' నినాదం. దైవదూషణకు తలతీసేయాలని కోరేందుకు అతివాద మూకలను పోగు చేసేందుకు బృందాలను సృష్టించేందుకు సోషల్ మీడియా వేదికలను వారు ఉపయోగించుకున్నారు. అనేకసార్లు స్వయంగా మౌలానా తారీక్ మసూదే దైవదూషణకు సర్ తన్ సె జుదా అవసరమంటూ బోధించాడు.

**మతిలేని వాగుడుతో పెంచిన రొచ్చు**

ఇప్పుడు మౌలానా తారీక్ మసూద్ తాను సృష్టించిన రాక్షసులను ఎదుర్కోవలసి వస్తోంది. ఈ కల్లోలం కేవలం మౌలానా తారీక్ మసూద్ వ్యక్తిగత వైఫల్యం కాదు. ఇది భారీ సమస్యకు సంబంధించిన ఒక లక్షణం మాత్రమే. మౌలానా తారీక్ మసూద్ వంటి బోధకులు ముస్లింల మనసులలో విషాన్ని నింపుతూ ఏళ్ల పాటు బోధించారు. పైగా, భారతీయ ఉపమహాద్వీపంలో ముస్లింలందరినీ ఖురాన్‌ను యథాతథ వ్యాఖ్యానాన్ని అనుసరించాలంటూ ఉద్బోధించారు. అలా చేయకపోవడం ఏకంగా ఇస్లామ్ వ్యతిరేకతేనని భయపెట్టారు. నేడు అదే ఆగ్రహాన్ని వారి పట్ల శిష్యులు వ్యక్తం చేస్తున్నారు. దైవ దూషణకు మరణ శిక్ష వేసే పాకిస్తాన్‌లో అల్లరి మూకలు కోర్టుల తీర్పుల కోసం వేచి ఉండరు. వీధులే న్యాయమూర్తి, పంచాయతీదార్లు, తలారులు అవుతాయి.

తప్పు చేసిన తర్వాత క్షమాపణ కోరడం తేలిక కనుక, దానికి ఆస్కారమివ్వకుండా మరణశిక్షను విధించే అవకాశమున్న దైవదూషణ చట్టాలే దైవనిందను ఆపగలవని ప్రతిపాదిస్తున్న తారీక్ మసూద్ వీడియో ఒకటి హఠాత్తుగా ఇప్పుడు వైరల్ కావడం ప్రారంభమైంది.

**చట్టపరమైన ఆధారాలు, మతపరమైన సున్నితత్వం**

మౌలానా తారీక్ తాజా ప్రకటన మతాతీతం, మేధకు సంబంధించింది. ఇతర మానవుల కోసం మానవులు ఖురాన్ ఎలా రాశారో చూపడానికి దీనిని ముస్లిమేతరులు వ్యంగ్యంగా ఉపయోగించవచ్చు. అయితే, చట్టపరమైన ఆయుధమే కాక, సాంస్కృతిక పరమైనది కూడా అయిన దైవదూషణ చట్టం పాకిస్తాన్ వంటి దేశాలలో ప్రమాదకరమైన పరికరం. పాకిస్తాన్ పీనల్ కోడ్‌లోని 295సి, 295బి సెక్షన్లు చాలు ఇస్లామిక్ బోధలపై చిన్న విమర్శ చేసినా మరణశిక్ష లేదా యావజ్జీవ ఖైదు విధించడానికి. అందుకే, 'వ్యాకరణ దోషాలు' అంటూ తారీక్ అనడం చాలు అతివాదులను ఉన్మాదంలోకి పంపడానికి.

**సందర్భాన్ని, ఉద్దేశాన్ని పరిగణనలోకి తీసుకోని చట్టాలు**

పాకిస్తానీ చట్టాలు సందర్భాన్ని లేదా ఉద్దేశాన్ని, విషయాన్ని, మాటలను పరిగణనలోకి తీసుకోవు. ఇప్పుడు తారీక్ మసూద్‌కు వ్యతిరేకంగా వస్తున్న ఆరోపణలు చాలు విషయాలు ఎంత త్వరగా అనియంత్రితం అవుతాయో చెప్పడానికి.విభేదించడం, విమర్శించడం లేదా పాండిత్య చర్చను కూడా దేవుడికి వ్యతిరేక కుట్రగా పరిగణించే సంస్కృతిని ఇటువంటి అతివాద బోధకులు, మౌలానాలే పెంచి పోషించారు.

ఇటీవలే, దైవనింద ఆరోపణను ఎదుర్కొంటూ పోలీసు కస్టడీలో ఉన్న ఒక వ్యక్తిని ఒక పోలీసు అధికారి చంపాడు. మరొక కేసులో దైవదూషణ ఆరోపణలను ఎదుర్కొంటున్న ఒక డాక్టర్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్లో కాల్చి చంపారు. అతడు తప్పించుకునే ప్రయత్నిస్తున్నందున చంపామంటూ సమర్థించుకున్నారు. ఈ ఘటనలలో జోక్యం ఉన్న పోలీసు అధికారులను పాకిస్తాన్‌లో సత్కరించినట్టు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే దైవదూషణ ఆరోపణలను ఎదుర్కొంటున్న తారీక్ మసూద్ భవిష్యత్తును ఊహించడం కష్టమేనేమో.

**మసీదు వద్ద అల్లర్లు**

తారీక్ మసూద్ బోధించే మసీదు వద్ద ఈ వ్యాఖ్యల అనంతరం అల్లర్లు చెలరేగినట్టు సోషల్ మీడియాపై పోస్ట్ చేసిన వీడియోలు చెప్తున్నాయి. ఆగ్రహంతో ఉన్న మూకలు మసీదు బయట రాళ్లు విసురుతున్న వీడియోలు అవి. గిల్గిత్ బల్టిస్తాన్‌లోని షియా కార్యకర్తలు కూడా ప్రవక్తను నిరక్షరాస్యుడని, ఖురాన్‌లో వ్యాకరణ దోషాలు ఉన్నాయన్నందుకు అతడిపై దైవదూషణ కేసు పెట్టవలసిందేనని డిమాండ్ చేస్తూ పిలుపిచ్చారు. గతంలో ఎంత ఆవేశంతో ఊగిపోతూ మసూద్ ఎదుటి వారిపై దైవదూషణ నిందలు వేశాడో, ఇప్పుడు ఆయన అన్న మాటలపై మతోన్మాద శిష్యులు కూడా అంతకు మించి ఊగిపోతూ ప్రకటనలు చేస్తున్నారు. ఇప్పుడు తన ప్రకటనలో అంతరార్థం అది కాదని, కేవలం ఖురాన్ రాసేవారు చేసిన తప్పులను గురించి మాట్లాడానంటూ ఎంతగా అర్థించినా, నిన్నటి వరకూ తాను విషంతో నింపినవారి చెవికి అవి వినిపించడం లేదు.

**పాక్‌లో బరేల్వీ వర్సెస్ దేవబందీగా మారుతున్న వివాదం**

ఖురాన్‌ను ప్రామాణికతను, విశ్వసనీయతను ప్రశ్నించిన దేవబందీ బోధకుడు ముఫ్తీ తారీక్ మసూద్‌పై దైవ దూషణ కేసును నమోదు చేయాలని కరాచీలోని బరేల్వీ మతబోధకులు డిమాండ్ చేస్తున్నారు. తెహ్రెకీ లబ్బాయిక్ పాకిస్తాన్ (టిఎల్‌పి) బరేల్వీ మతగురువు హసన్ రజా నక్షబందీ కూడా పాకిస్తాన్ ప్రభుత్వం దేవబందీ బోధకుడు తారీక్‌పై 295 సి (తప్పనిసరి మరణశిక్ష), 295 బి సెక్షన్ల కింద కేసును మోపాలని డిమాండ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో షికార్లు చేస్తోంది. కాగా, తాను ఖురాన్ ప్రామాణికతను ప్రశ్నించలేదని, బరేల్వీ బోధకులు తన మాటలను తప్పుగా అన్వయిస్తూ తనను ఇరికిస్తున్నారంటూ దేవబందీ బోధకుడు తారీక్ స్పష్టం చేస్తున్నాడు.

**తారీక్ చేయిదాటిన పరిస్థితి**

మౌలానా ఎన్ని క్షమాపణలు చెప్పి పరిస్థితిని నియంత్రించేందుకు ప్రయత్నించినా, అతడి పరిస్థితి మాత్రం ప్రమాదకరంగానే ఉంది. పాకిస్తాన్ వీధులలో ఆగ్రహంతో కూడిన మూకలు, ఒకప్పుడు అతడి ప్రోత్సహించిన దైవదూషణ చట్టాల కింద అతడిని జవాబుదారీ చేయాలని డిమాండ్ చేస్తున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం కలుగులోకి వెళ్లిన ఎలుకలా ఉన్నప్పటికీ, అతడు తన క్షమాపణలతో కూడిన వీడియోలు చేసి, విడుదల చేయడం మానలేదు.

గతంలో కూడా తారీక్ వివాహంపై చేసిన వివాదాస్పద ప్రకటనలతో వార్తలలోకెక్కాడు. ఇప్పుడు ఏకంగా ప్రవక్త, ఖురాన్ పై వ్యాఖ్యలు చేసి, క్షమాపణ కోరడమే కాదు, తన మాటలను సందర్భానుసారం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్న తారీక్‌ను గురువును మించిన శిష్యులు క్షమించగలరా?

**– డి. అరుణ**

అసురత్వం (రాక్షసత్వం)పై దైవత్వం, చెడు మీద మంచి సాధించిన రోజు విజయ దశమి. శ్రవణానక్షత్రంతో కూడిన ఆశ్వీయుజ శుక్ల దశమినాడే క్షీరసాగర మధనంలో అమృతం ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. దేవాసుర సమరంలో పరాజితులైన దేవతలు శరన్నరాత్రులలో ఇష్టదేవతలను అర్చించి దశమినాడు విజయులయ్యారట. పాండవుల అజ్ఞాతవాస ఆరంభం, ముగింపు ఈ రోజుననే అని మహాభారతం పేర్కొంటోంది. రాజులు జైత్రయాత్రలకు విజయదశమి సుమూహుర్తంగా ఉండేదట. దేశంలోని అష్టాదశ పీఠాలు సహా అనేకానేక శక్తిక్షేత్రాలలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి నుంచి దేవీ నవరాత్రుల ఉత్సవాలు, బతుకమ్మ వేడులకు ఘనంగా కొనసాగుతున్నాయి.

**భా**రతీయ సంస్కృతిలో శక్తి ఆరాధనకు విశిష్ట స్థానం ఉంది. ఆ ఆదిశక్తే దుర్గాదేవి. ఆ తల్లిని తొమ్మిది రూపాలలో అర్చించడమే దేవీ నవరాత్రుల పరమార్థంగా చెబుతారు. లక్ష్మీ స్వరూపిణీగా సంపదను, సరస్వతిగా జ్ఞానాన్ని, పార్వతిగా శక్తిని ప్రసాదించే దుర్గమ్మను 'అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ సురారు లమ్మ....' అని పోతనామాత్యుడు శ్లాఘించారు. ఈ నవరాత్రులను పురస్కరించుకొని పార్వతీ, లక్ష్మి, సరస్వతులను మూడేసి రోజులు అర్చిస్తారు. ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి నుంచి అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరించి పూజిస్తారు. అసురులతో యుద్ధంలో పరాజితులైన సురలు శరన్నవరాత్రులలో తమ ఇష్టదేవతలను అర్చించి దశమి నాడు విజయం సాధించారని పురాణకథనం.

విజయదశమి రాక్షసశక్తిపై ధర్మవిజయ సాధనకు ముహూర్తం, కేవలం పర్వదినమే కాదు. ఇది సర్వకాలాలకు వర్తించే దివ్య సందేశాలను ఇస్తుంది.

నా మాజాభ్యున్నతికి సమైక్యత ఆవశ్యకతను చాటి చెబుతుంది. అందుకు మహిషాసురాది రాక్షసుల వధ ప్రథమోదాహరణ. వేదాలను దూషిస్తూ, యజ్ఞయాగాలను ధ్వంసం చేస్తూ మహిషాసురుడు లోకాలను తల్లడిల్ల చేశాడు. ఆతనిని సంహరించే శక్తి ఏ ఒక్కరిలోనూ లేదని గ్రహించిన సాక్షాత్తు త్రిమూర్తులు, దేవతలు తమ అంతఃశక్తులను సమష్టిగా వెలువరించి విజేతలయ్యారు. సంఘటిత వ్యూహం, సమైక్యశక్తితోనే విజయాన్ని సులువుగా సాధించవచ్చని, 'సర్వేజనాః సుఖినోభవంతు' ఆర్యోక్తి నిజం కావాలంటే సర్వజనులు ఐక్యంగా ఉండాలన్న సత్యాన్ని ఆ సంఘటన భావితరాలకు చాటుతోంది. ధర్మ పరిరక్షణలో, విజయఫలాల్లో అందరికి భాగస్వామ్యం కల్పించాలన్న భావన దేవతల సమష్టి వ్యూహంలో వ్యక్తమవుతుందని పెద్దలు విశ్లేషిస్తారు.

సమాజాన్ని సమాజంగా నిలబెట్టేదే ధర్మం. ధర్మం నశించే పరిస్థితి ఉత్పన్నమైతే ధర్మసంస్థాపన కోసం తనను తను సృష్టించుకుంటానని పేర్కొన్నాడు భగవానుడు. అమ్మవారి పరంగా అదే వర్తిస్తుంది. అనురుల విజృంభణతో ధర్మహాని కలిగినప్పుడు జగదాంబ వివిధ అవతారాలతో వారిని తుదముట్టించింది.

***'ఇత్థం యదాయదా బాధా***
***దానవోత్థా భవిష్యతి***
***తదాతదా వతార్యాహం***
***కరిష్యామి సంక్షయమ్'*** (దుర్గాసప్తశతి-11:55)

(ప్రపంచంలో దానవులు బాధలు కలిగించినప్పుడల్లా అవతారాలు ధరించి శత్రువులను సంహరిస్తాను) అని దేవీ భగవతి పేర్కొంది. శ్రీకృష్ణునిలో కనిపించే విజగీషు ప్రవృత్తే (గెలుపు సాధించి తీరుతాననే విశ్వాసం) జగన్మాత విషయంలోనూ సాక్షాత్కార మవుతుంది. ప్రత్యర్థులను ఎదుర్కొనడంలో అటుఇటు తేడాలు ఉన్నా ఓటమిని అంగీకరించే ప్రసక్తే ఉండదు.

విజయదశమి అన్ని సంప్రదాయాలవారు పాటించే పండుగ. శైవులు, వైష్ణవులు, శాక్తేయులు వివిధ ప్రాంతాలవారు కొద్దిపాటి మార్పులతో దేవీపూజ నిర్వహిస్తారు. దుర్గా సప్తశతిని పఠిస్తారు. నవరాత్రులను ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతాన్ని దుర్గాదేవి పుట్టినిల్లుగా చెబుతారు. అమ్మవారు పండుగ సందర్భంగా తొమ్మిది రోజులు పుట్టింటికి వెళ్లేలా వరమ శివుడు వివాహ సమయంలో అనుమతించినట్లు ఆ ప్రాంతీయుల విశ్వాసం. అందుకే, ఆ ప్రాంత మహిళలు పండుగ సమయంలో

# ప్రజాశ్రేయస్సూ పర్వదిన పరమార్థమే!

విధిగా పుట్టింటికి చేరే ఆచారం ఉంది. అక్కడ షష్ఠి నుంచి నాలుగు రోజులు మాత్రమే అమ్మవారికి పూజాదికాలు నిర్వహించి దశమినాడు దేవీ ప్రతిమ(ల)ను నిమజ్జనం చేస్తారు. ఉత్తర ప్రదేశ్‌లో ఈ పండుగను 'రామలీల'గా వ్యవహ రిస్తారు. రావణునితో యుద్ధంలో రాముడి విజయానికి చిహ్నంగా 'రామ్‌లీలా' పేరిట ఉత్తరాదిలో రావణదహన ఘట్టాన్ని అట్టహాసంగా నిర్వహిస్తారు. రాముడిని అమ్మవారిగా పరిగణించి అర్చించడం కూడాఉంది. జానకీదేవి 'స్త్రీయం పురుష విగ్రహః' అని రాముని నంబోధించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెబుతారు. అందుకే దేవీ నవ రాత్రులలో రామాయణ పారాయణం, శ్రీరామనవమి రోజుల్లో (వసంత నవరాత్రులు) దేవీ భాగవతం పారాయణం ఆచారంగా ఉంది. గుజరాత్‌లో శ్రీకృష్ణుని లీలలు, ఆదిపరాశక్తి గాథలను దాండియా నృత్యం ద్వారా ప్రదర్శించడం సంప్రదాయం. శ్రీకృష్ణుడి కోడలు ఉష (అనిరుద్ధుని భార్య) ఈ నాట్యాన్ని ప్రవేశ పెట్టిందని అక్కడి వారి విశ్వాసం.

కశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బిహార్ ప్రాంతాలలో దసరాను వ్యవసాయ పండుగగా (మనకు సంక్రాంతిలా) జరుపుకుంటారు. దేవీనవరాత్రుల ప్రారంభం రోజున గోధుమలు, బార్లీ వంటి ధాన్యాన్ని మట్టికుండలో పోసి, దసరా నాటికి మొలకెత్తిన వాటిని చెరువులు లేదా నదులలో నిమజ్జనం చేస్తారు.

దక్షిణ భారతదేశంలో పరాశక్తిని మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి అనే త్రివిధ ప్రధాన రూపాలలో అర్చిస్తారు.ఆధునిక భౌతిక విజ్ఞానంలో కాంతి,శబ్దం,ఉష్ణం అనే విభాగాలకు వరుసగా మహాలక్ష్మి, మహాసరస్వతి, మహాకాళిలను ప్రతీకలుగా చెబుతారు. శక్తి స్వరూపాలైన మిగతా సప్త (లలిత, చండిక, మహేశ్వరి, వారాహి, రాజరాజేశ్వరి, వైష్ణవి, భార్గవి) స్వరూపాలను ఈ వది రోజుల్లో ఆరాధించడం ఆచారం.

దక్షయజ్ఞం సందర్భంలో సతీదేవి కల్పించుకున్న యోగాగ్ని ఫలితంగా ఆమె శరీరభాగాలు పడిన ప్రాంతాలు అష్టాదశ శక్తి పీఠాలుగా ప్రసిద్ధ మయ్యాయి. వాటిలో నాలుగు పీఠాలు తెలుగు రాష్ట్రాలలో... అలంపురం జోగులాంబ (తెలంగాణ), శ్రీశైలం భ్రమరాంబ, పీఠికాపురం పురహూతాదేవి, దాక్షారామం మాణిక్యాంబ (ఆంధ్రప్రదేశ్) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కృష్ణానదిలో తెప్పోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. శ్రీశైలంలో భ్రమరాంబదేవికి, అలంపురం జోగులాంబదేవి, వరంగల్‌లోని భద్రకాళికాదేవి తదితర ఆలయాలలో ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు.

**'అశ్వినస్య సితే పక్షే దశమ్యాం తారకోదమే**
**సకారో విజయోసామ సర్వ కామార్థ సాధకః'..**

ఆశ్వీయజ శుక్ల దశమి నక్షత్రోదయ వేళను 'విజయ ముహూర్తం'గా వ్యవహరిస్తారు. ఆ సమయాన్ని 'సర్వకామార్థ సాధకం'అని చింతామణి కారుడు వ్యాఖ్యానించాడు. విద్యాభ్యాసం ఆరంభం సహా సకల శుభకార్యాలకు దీనిని శుభ సమయంగా భావిస్తారు.ఆ సమయంలో ప్రారంభించే పనులు జయప్రద మవుతాయని చెబుతారు. రాజుల జైత్రయాత్రలకు విజయదశమి సుముహూర్తంగా ఉండేదట. 'అపరాజిత'ను అర్చించి, ఆయుధ పూజ నిర్వహించి కదనానికి కదిలేవారు. వేదపండితులతో వేదపారాయణం చేయించేవారు. దీనినే 'వేదసభ' అంటారు.

రామచంద్రమూర్తి విజయదశమి నాడే రావణుని సంహరించినది, ధనుర్ధారి అర్జునుడు ఉత్తర గోగ్రహణ కదనంలో అతిరథ కురువీరులను కట్టడి చేసి గోవులను మళ్లించుకు వెళ్లిందీ ఈరోజునే అనే పౌరాణిక గాథ తెలిసిందే. హిందూధర్మంలోని శౌర్యపరాక్రమాలకు విజయదశమి ప్రతీక. ఆ రోజున ఆయుధపూజ చేసి పారువేటకు వెళ్లడం పరిపాటి. ఆనాడు శమీ (జమ్మి) వృక్ష పూజ మరో ప్రధాన ఘట్టం. 'శమీ' అంటే పాపాలను, శత్రువులను నశింపచేసేది. క్షీరసాగర మధనంలో ఉద్భవించిన శమీ వృక్షంలో అపరాజితదేవి కొలువై ఉంటుందని విశ్వాసం. ఆ చెట్టు కొమ్మ లేదా సమిధకు ప్రదక్షిణ చేయడం వల్ల తొమ్మిది రోజుల పూజలో లోపాలు ఉంటే పరిహారమవుతాయని, దశమి నాడు జమ్మిని పూజించడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్నమవుతుందని విశ్వాసం. అపరాజితా దేవిని అర్చించి ***'శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశినీ/అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియవాదినీ'*** అని ప్రదక్షిణలు చేస్తే శనిదోషాలు తొలగిపోతాయని చెబుతారు. 'బంగారం'గా వ్యహరించే జమ్మి ఆకులను పెద్దలకు ఇచ్చి ఆశీస్సులు తీసుకోవడం, బంధుమిత్రులకు, ఆత్మీయులకు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం ఆనవాయితీ. ఈ ఆకులను 'బంగారం' అనీ వ్యవహరిస్తారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో ఈ సంప్రదాయం ఇప్పటికీ కనిపిస్తుంది. పాలపిట్ట దర్శనం దసరానాడు మరో ప్రత్యేకాంశం. పాండవులు అజ్ఞాతవాసం ముగించుకొని వస్తుండగా పాలపిట్ట దర్శనమైందని, అప్పటి నుంచి విజయాలు వరించాయని జానపద గాథలు ఉన్నాయి. నాటి నుంచి ఈ పండుగనాడు ఆ పక్షి దర్శనాన్ని శుభసూచకంగా భావిస్తారు. తెలంగాణ సహా ఒడిశా, కర్ణాటక, బీహార్‌ల రాష్ట్రపక్షి పాలపిట్ట కావడం గమనార్హం.

**సమాజ శ్రేయస్సు లక్ష్యం**

ఉత్సవాలు, పండుగలు, నవరాత్రులంటే ఆడంబరం కోసం నిర్వహించేవి, పర్యావరణ, శబ్ద కాలుష్య కారకాలు కాదు... కారాదు. జనత చైతన్యశీలురై సామాజిక, ఆర్థిక, రాజకీయ, కళాసాంస్కృతిక రంగాలలో విజయ సాధనకు పునరంకితం కావాలని ఏటేటా వచ్చే పండుగలు సందేశమిస్తాయి. వీటి నిర్వహణలో చిత్తశుద్ధి, సమాజ ప్రయోజనం ప్రధానం తప్ప ఆర్భాటాలు కాదు. ఆ కోణంలో, స్వాతంత్ర్య సముపార్జనకు దుర్గామాత పూజ ఎంతో స్ఫూర్తినిచ్చింది. ప్రజలను సంఘటి తపరచి చైతన్యవంతం చేసేందుకు జాతీయ నాయకులు అమ్మవారి అర్చనను ఆలంబనగా చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాలలో అమ్మవారి విగ్రహాలు నెలకొల్పి ఘనంగా పూజలు నిర్వ హించారు. ఆ రీతిగానే అశాంతి, అసహనం, అవినీతి, అవిద్య, అత్యాశ, అహంకారం వంటి వాటిని రూపుమాపి సమత, మమత పెంపుతో సమైక్యజీవనం సాగించేందుకు ఈ పండుగ స్ఫూర్తిదాయకమని పెద్దలు చెబుతారు.

**డా॥ ఆరవెల్లి జగన్నాథస్వామి**
**సీనియర్ జర్నలిస్ట్**

*"శివశక్త్యా యుక్తో యది*
*భవతి శక్తిః ప్రభవితుం।*
*నచే దేవం దేవో నఖలు*
*కుశలః స్పందితు మపి!"*

**- సౌందర్య లహరి**

# శక్తి తత్వం

'శివుడు శక్తితో కూడ సృష్టి కార్యం సమర్థంగా చేయగలుగుతున్నాడు. శక్తియుక్తుడు కాని శివుడు కదలడానికి కూడా అశక్తుడే' అని శంకర భగవత్పాదుల శ్లోకార్థము, శక్తియుక్తం కాని ఏ ప్రాణి ఈ జగత్తులో లేదని తాత్పర్యం. శక్తి అంటే...పరాశక్తి. జగన్మాత. జగత్తులోని ప్రతి ప్రాణిపుట్టడం,పెరగడం, నశించడం అనే కార్యాలకు మూలభూతమైనది ఆ పరాశక్తియే. ఈ జగత్ వ్యాపారమంతా ఆ మహత్తర శక్తి ప్రభావము వలననే జరుగుతోంది. జగత్తులో జరిగే ప్రతి క్రియ వెనుక ఒక మహాశక్తి నిహితమై ఉంది. ఆ శక్తే లేకపోతే మిగిలేది అవ్యక్తరూపమైన శూన్య జగత్తు మాత్రమే.

శివశక్తుల సంయోగ సంజీవితమే సృష్టి. శివుడు శుద్ధ చైతన్య స్వరూపుడు. త్రిగుణాత్మం, అవ్యక్త స్వరూపమైన మూలప్రకృతే పరాశక్తి. శక్తి శివుని ఆశ్రయించి ఎడతెగని సృష్టికి, గతికి కారణమవుతున్నది. శివశక్తులకు అవినాభావ సంబంధమున్నది. 'న శివేన వినా దేవీ న దేవ్యాచ వినా శివః' శివశక్తుల సంబంధం అభిన్నం.

ఈ అనంత స్థూల సృష్టి అంతా ఒకే శక్తి కణం నుంచి పరిణామ రూపమున జనించి, వివిధ పదార్థాలై, అనంత నామరూప వస్తు జాలాలుగా రూపొందినట్లు నేటి భౌతికశాస్త్రజ్ఞుల పరిశోధనా ఫలితముగ విదితమవుతోంది. అయితే ఈ సృష్టి కార్యానికి కర్తృత్వం వహించే చేతనాత్మక శక్తి ఉందని, దీనికంతటికి ఆధారంగా ఏదో నొక సంకల్ప శక్తి లేకపోతే ఈ సృష్టి అంతా అర్థరహితం, అసంభావ్యమని భౌతికశాస్త్రం ఇంకా తెలిసికొనలేకపోతున్నది.

ఈ సమస్త చరాచర సృష్టి శక్తిమయం. మహాశక్తి భిన్న స్పందనలు రూపరసాది విషయాకారమున ప్రతీకమవుతున్నది. కొన్ని శబ్దముల వలననే ఈ జగత్తు ఏర్పడి, కొన్ని శబ్దముల వల్ల నడుచుచున్నది. మరికొన్ని శబ్దముల వలననే ప్రళయమగుచున్నది. ఈ సృష్టికి మూలవాదము 'ఓం'కారం. ఈకారమును అ, ఉ,మ్,గా విశ్లేషణము చేయవచ్చు. ఈ మూలవాదం నుంచే భిన్న భిన్న నాదతరంగాలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మౌలిక ప్రణవనాదం మూడు గుణాల సంయోగ వియోగ తారతమ్యంతో విభిన్న నాదమయ ప్రపంచం వెలిసినది.

**నాదతత్వము**

మంత్రం నాదమయ శబ్ద బ్రహ్మం నుంచి రూపొందినది. పంచ గుణాలలో ఒకటైన ఆకాశ భూతగణ శబ్దము. నాదము రెండు విధాలు. 1. ధ్వన్యాత్మకం 2. శబ్దాత్మకం (వర్ణాత్మకము).

**ధ్వన్యాత్మకం:** శంఖము, గంట, మద్దెల మున్నగువాని వలన పుట్టిన నాదం ధన్యాతకము. ఈ ధ్వనులు జీవులలో ఒకానొక విధమైన సంతోష విషాదాది భావాలను ఉద్దీపిస్తాయి. జడ యంత్రము నుంచి జనించే ఈ నాద శక్తి జీవునిపై ప్రభావితమై వానిలో భిన్న రసభావాలను ప్రకోపింపజేయుచ్నది. సంగీత శాస్త్రమంతా ఈ నాద ప్రపంచంపై ఆధారపడి ఉంది. ప్రకృతిలో ప్రతి పరమాణువు ఏదో విధంగా పాడుతూ ఉంటుంది. మన స్థూల శ్రవణేంద్రియాలు వాటిని వినలేవు. అగ్ని పరమాణువులను నేత్రేంద్రియాలు చూడలేవు. దాని పిండం మాత్రం గోచరమవుతుంది. సంచరించే శబ్ద పరమాణువు శ్రవణ గోచరం కాదు. దాని పిండ సమూహము (Massive Form) మాత్రమే వినబడుతుది. ఈ శ్రవణ గ్రాహ్య శబ్దాన్ని ధ్వని అంటాము. కొంతసేపు నిలిచే అఖండ ధ్వనే సంగీతం.

**2. శబ్దాత్మకం:** ఇది అక్షరాలు,మాటలు,వాక్యాల రూపంలో పొందుపరచి ఉన్నాయి. దీనినే శబ్దమంటారు. ఈ శబ్దానికి అర్థం ఉంది. దానినే శబ్దార్థమని శాస్త్రము నిర్దేశించినది.

**మంత్ర తత్వం**

జీవ శరీరములోని శబ్దానికి నాలుగు దశలున్నాయి. అవి పర, పశ్యంతి, మధ్యమ, వైఖరీ శబ్దాలు. మొదటి దశను పర అంటాము. మానవ శరీరంలో వెన్నెముక కింద ఉన్న మూలాధార చక్రంలో 'పరశబ్దం' ఉంటుంది. శబ్దానికి ఇక్కడ కారణం ఏర్పడుతుంది. శబ్దానికి ఇక్కడ చలనం కలుగలేదు. రెండవ దశ పశ్యంతి. మూలాధార చక్రం నాభివద్ద ఉన్న మణిపూరక చక్రం మధ్య 'పశ్యంతీ శబ్దం' రూపొందుతుంది. ఇక్కడి శబ్దానికి చలనం ఏర్పడినది. ఇది సామాన్య చలనం. మూడవ అవస్థ 'మధ్యమం'. మానవ శరీరంలో మణిపూరక చక్రం, హృదయ చక్రాల మధ్య ఉంటుంది. ఇది మధ్యమ శబ్దం. ఇక్కడి శబ్దానికి సూక్ష్మ నామరూపం ఏర్పడుతుంది. ఈ శబ్దాన్ని హిరణ్యగర్భ శబ్దమనీ అంటారు. నాలగవది, చివరిది 'వైఖరీ శబ్దం'. ఇంతవరకు సూక్ష్మ రూపంలో ఉన్న మధ్యమ శబ్దం స్థూలరూపం దాల్చుతుంది. వాక్కు రూపంలో

ఉచ్చరింపబడుచున్నది. వాక్కు నుండి వెలువడినది కనుకనే వైఖరీ శబ్దమని పేరు. శరీరంలోని మధ్యమ శబ్దానికి బహిఃరూపం వచ్చినపుడు, అంటే పైకి నెట్టి ఇంద్రియానుభవానికి వచ్చినపుడు వైఖరి శబ్దరూపం దాల్చుతున్నది. ఈ వైఖరీ శబ్దాన్నే వర్ణాత్మకం, భాషయని వ్యవహరిస్తున్నాం.

అక్షర బ్రహ్మం, శబ్ద బ్రహ్మం సమస్తం నాదం నుంచి జనించాయి. శివశక్తుల

మైథునం నుండి నాదం, బిందువు ఉత్పన్నమవుతాయి. బిందువే బీజం. దీని నుంచే మంత్రదేవత పుడుతుంది. మంత్రమూ, దేవతా రెండూ ఒక్కటే. 'మంత్రం' శబ్దమైతే 'దేవత' రూపమౌతుంది. శివశక్తులకు అభేదం ఉంది. ఈ అభేదతత్వం వికసించి మూడు రూపాలవుతుంది. శివుడు బిందువు, శక్తి బీజం. వీరిద్దరి మైథునం వలన నాదం జనిస్తున్నది. బిందువు, బీజం, నాదం కలిసి త్రికోణాకారమవుతాయి. ఈ త్రికోణాకారమే కామకళ. ఈ త్రికోణాకారాన్నే మంత్రశాస్త్రంలో యోని అంటారు. ఇది మంత్రశాస్త్రానికి తల్లిలాంటిది. కామం అంటే సృష్టి నిర్మాణానికి కలిగిన కోరిక. ఈ త్రికోణాకారం మూడు వైపుల నుంచి మూడేసి గుణాలు, శక్తులు, దేవతలు, అక్షరాలు పుట్టినవి. ఈ మూడు వైపుల నుంచి చంద్ర, అగ్ని, సూర్యులు; ఇచ్ఛాజ్ఞాన, క్రియాశక్తులు, సత్వరజస్తమోగుణాలు; బ్రహ్మ, విష్ణు, రుద్రులు; నామ, జ్యేష్ఠ, రౌద్రీశక్తులు పుట్టాయి. ఇన్ని రూపములలో కామకళ ఉన్నది. వామ శక్తి నుండి చంద్రకళలుగా 'అ' మొదలు 16 అక్షరాలు,జ్యేష్ఠ శక్తి నుంచి సూర్యకళలుగా, 'క' అక్షరం నుంచి '16 అక్షరాలు రౌద్రీ శక్తి నుండి అగ్ని కళలుగా, 'త' అక్షరము నుంచి 16 అక్షరాలు పుట్టాయి. మూడు కోణముల నుంచి మూడక్షరాలు హ, ళ, క్షలు పుట్టినవి. ఈ విధముగా మొత్తం 57 జనించాయి. వీటినే వర్ణాలు,అక్షరాలు అని అన్నారు. గీతలో 'అక్షరః పరబ్రహ్మ' అని ఉంది. ఈ అక్షరముల క్రమాన్నే వర్ణమాల అంటారు. ఈ వర్ణమాలకు మాతృక అని పేరు. 'అ' మొదలు 'క్ష' వరకు గల సర్వ వ్యంజనాలు, అంటే అచ్చులు. హల్లులు కలిసిన ఈ యాభయ వర్ణములకు మాతృక అని పేరు. ఇదే మంత్రానికి ఆధారం.

**దేవతత్వం**

మంత్రం కొన్ని నాదాల సముదాయం. ఒకానొక నాదోచ్చారణం కలిగిన ఒకానొక స్పందన విశేషం ఒకానొక తత్వాన్ని స్పందింప చేస్తుంది. మానవ శరీరం ఒక శక్తి కేంద్రం. మంత్రోచ్చరణ వలన కొన్ని తత్వాలను నాదాల సహాయంతో స్పందింపజేస్తే ఫలసిద్ధి కలుగుతుంది. మంత్రమూ, దేవతా ఒక్కటే. మంత్రం శబ్దమైతే, దేవత రూపమౌతుంది. మంత్రశక్తిని జపించడంతో దేవత మేల్కొని సాక్షాత్కారమౌతుంది.

ప్రతి శబ్దానికి ఆకారం, వర్ణము (రంగు) ఉన్నాయి. నేటి భౌతికశాస్త్రజ్ఞులు కూడా దీనిని రుజువు చేశారు, కనుక మంత్రశబ్దం నుంచి వర్ణం (రంగు) గల ఆకారము పుడుతుందనడం నిర్వివాదము. ఈ ఆకారమునే మంత్రశాస్త్రం 'దేవత' అని అంటుంది. 'దృశ్' ధాతువు నుండి దేవశబ్దము జనించినది. దృశ్ అంటే ప్రకాశం, తేజస్సు., తేజస్సు నుంచే రూపం ఏర్పడింది. వర్ణం (రంగు) లేని రూపం లేదు. రూపం,వర్ణం ఒక్కటే. కనుక ఒకే ఒక మూలశక్తి (పరాశక్తి) వివిధ అవస్థలను పొంది వివిధ రూపాల దాల్చి వివిధ దేవతలుగా వ్యవహారంలో ఉన్నాయి. ఒక విశిష్టమైన శక్తి ఒకానొక విశేష భావంతో ఒక విశేషమైన రూపంలో ప్రకాశించినపుడు 'దేవత' అది వ్యవహస్తారు.

మంత్రసాధనకు యంత్రమును కూడా ఉపయోగిస్తారు. యంత్రం శరీరం వంటిది. మంత్రం ప్రాణం వంటిది. మంత్రం శబ్దశక్తి. మంత్రాక్షరాలను యంత్రంతో చేర్చినపుడది ప్రాణవంతమవుతుంది. మంత్రం అంటే శబ్దశక్తి సూత్రం. భారతీయ మహర్షులు ఒక్కొక్క శక్తిని ఒక్కొక్క మంత్ర రూపంలో సూత్రబద్ధం చేశారు. సూత్రబద్ధమైన ఆ మంత్రాలు శబ్దమయాలు. అవి సంస్కృత భాషలో ఉన్నాయి. వేదంలో ఉన్నాయి. మంత్రానికి అంగాలు: రుషి, ఛందస్సు, బీజము, శక్తి, కీలకంగా ఉన్నాయి. బీజమంత్రం చాలా శక్తిమంతమైనది. దీనివలన మంత్రానికి విశేష శక్తి ఒనకూడుతుంది. ఒక్కొక్క కామ్యమునకు ఒక్కొక్క మంత్రం ఉన్నది. మంత్రాలన్నింటిలో గాయత్రీ మంత్రం గొప్పది. అన్ని దేవతలకు పురుషుడుంటాడు. గాయత్రి అలాగాక ఆమె ఒక్కటే. అది పూర్ణశక్తి, అది బ్రహ్మశక్తి.

మంత్రశాస్త్రాన్నే తంత్రశాస్త్రం అని కూడా అంటారు. తంత్రశాస్త్రం శక్తిని, ఉపనిషత్తులు జ్ఞానాన్ని ఆధారం చేసుకున్నాయి. ఉపనిషత్తులు తత్వసిద్ధాంత నిర్వాచ్యములు. తంత్రశాస్త్రం సాధన గ్రంథం.దీనిని రహస్య భాషలో రాశారు. దానిని సంధ్యా భాష అంటారు. సంధ్యవేళలలో చీకటి వెలుగులు రెండూ ఉన్నట్లు ఆ భాషకు రెండర్థాలున్నాయి. తంత్రం అంటే ఉపాయమని కూడా అర్థం. వేదం నుంచి ముఖ్య విషయాలను తంత్రశాస్త్రం తీసుకొని వివరించి రాసింది. 'త' అంటే తరింపజేయుట తమ + త్ర = తంత్ర = తరింపజేసే జ్ఞానాన్ని విస్తరించి చెప్పేది తంత్రశాస్త్రం. 'మంత్ర'మనే శబ్దం ఉన్నది. 'త్ర' అంటే తరించే జ్ఞానం. 'మం' అనగా మననం చేయడం. మంత్రం అంటే తరించే జ్ఞానాన్ని మననం చేయుడం అని అర్థం.

వాస్తవానికి ఉపనిషతత్వమునే మంత్ర, తంత్రశాస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి. తరువాత ఈ మంత్రశాస్త్రాల నుంచే పురాణాలు ఆవిర్భవించాయి. తంత్రాలు ప్రతిపాదించిన తత్వజ్ఞానం, దేవతలు, ఇత్యాదులను స్వీకరించి సామాన్యాధికారుల కోసం పురాణాలు ఆవిర్భవించాయి మన పురాణాలు స్థూలదృష్టికి కథలుగా అనిపించినప్పటికీ సూక్ష్మంగా చూచినప్పుడు తత్వ ప్రతిపాదకాలు. అలా అని పురాణాలలో చారిత్రకాంశం లేకపోలేదు. పురాణంలోని దేవతలు పలు విధాలైన అస్త్రాలు కలిగి ఉంటారు. ఒక్కొక్క దేవతకు ఒక్కొక్క విశేషాస్త్రం ఉంది. అవే దేవత శక్తులు. అస్త్రశస్త్రాదుల సమర్పణమంటే తమ తమ వ్యక్తి శక్తులను సమర్పించడం. తమ తమ పరిమిత శక్తులను ఒక అఖండ అద్వితీయ మహాశక్తిగా రూపొందింపజేయడం.

ఈ విధంగా శక్తితత్వాన్ని విచారణ చేయగా ఈ జగత్తంతా శక్తిమయం, శక్తి నిలయం అని తెలుస్తుంది. నేటి భౌతికశాస్త్రజ్ఞులు కూడ ఈ సత్యాన్ని కనుగొన్నారు. 'Things are not what they seem' స్థూల దృష్టికి గోచరించే సృష్టిలోని వస్తు జాలమంతా వాస్తవం కాదు. అవన్నీ శక్తి స్వరూపాలు. శక్తి రూపాంతరాలు. ప్రఖ్యాత విజ్ఞానవేత్త ఆల్బర్టు ఐన్‌స్టైయిన్ పరమాణు గర్భంలోని ఎలక్ట్రాన్, న్యూటాన్, ప్రోటాన్ శక్తి బీజాలు ఒకే ఒక శక్తి రూపాంతరాలుగా కనుగొన్నారు. ఈ త్రివిధ శక్తి బిందువులు పరస్పరాపేక్షితాలై ఉన్నట్లుగానే గురుత్వాకర్షణ శక్తి వలన ఈ అనంత నక్షత్రాదిత కూటములు అంతరాళంలో నిలిచి పరిభ్రమిస్తున్నవని తెలుసుకున్నారు. పరమాణు మధ్య ఉన్న 'న్యూక్లియస్' అనే న్యూట్రాన్ ప్రోటానుల సమష్టి బిందువు చుట్టూ ఎలక్ట్రానులు తిరుగుతున్నట్లే, సూర్యుని చుట్టును గ్రహాలు, ఇతర నక్షత్ర మండలాలు ఆయా కేంద్రాల చుట్టు పరిభ్రమిస్తున్నట్లు కూడా కనుగొన్నారు.

నేటి భౌతికశాస్త్ర గవేషణ ఫలితంగా శక్తి నిత్యమను సత్యము కూడ వెల్లడిఅవుతున్నది. న్యూటన్ (gravitational) ఐన్‌స్టీన్ అణుగర్భిత శక్తి (gravitational), రాబర్టు మేయరు (conservation of enegy) శక్తి నిత్యత్వ వాదాన్ని రుజువు చేస్తున్నది. శబ్దం (sound) కాంతి (light) విద్యుచ్ఛక్తి (electricity ) గురుత్వాకర్షణ శక్తి (magneatism) ఈ శక్తులన్ని కలసి స్పందన భేదాలు కలిగి గుణభేదాలు వ్యక్తమవుతున్నాయి.

భారతదేశం బృహత్తర శక్తి క్షేత్రం. శంకర భగవత్పాదులు, స్వామి వివేకానంద, అరవిందయోగి మొదలగు మహనీయులు ఈ దేశాన్ని శక్తి స్వరూపిణిగా దర్శించారు. ఆదిశంకరులు దేశమంతటా పర్యటించి శక్తి చక్రాలను స్థాపించారు. ఇది శక్తి ఆరాధనా సంప్రదాయం కల దేశము. శక్త్యారాధనకు జన్మభూమి. గతంలో ఎందరో ఆర్షరుషులు. పరమహంసలు, యోగులు మంత్రోపాసకులై శక్త్యారాధనచేసి సిద్ధులను సాధించారు. వింధ్యకు ఉత్తరాన ఉన్న భూమిని రాధాక్రాంతమంటారు. ఇక్కడ కశ్మీర సంప్రదాయం ఉంది. తూర్పున గల దేశం విష్ణుక్రాంతము. ఇక్కడ గౌడ (వంగ) సంప్రదాయం ఉన్నది. దేశమంతా అసంఖ్యాకంగా శక్త్యాలయాలు ఉన్నాయి.

ఈ జగత్తులో శక్తి లేక ఏ వస్తువును చలించడం లేదు. శక్తి లేక ఏ ప్రాణి జీవించడం లేదు. శక్తి లేని మానవుడు అసమర్థుడు. శక్తిలేని జాతి చరిత్రలేని జాతి. ఆ శక్తి సముపార్జనమే తరణోపాయం.

**– సాధు వెంకటస్వామి**
**జాగృతి, 05-10-1970**



# 'సంస్కృతి అంటే వివిధ

ప్రపంచీకరణ, ప్రపంచమే గ్రామంగా (గ్లోబల్ విలేజ్) మారిపోయిందని ప్రచారం చేసే వారి సంఖ్య ఆ మధ్య గణనీయంగా కనిపించింది. దాని ఫలశ్రుతి ఒక్కటే. మళ్లీ ప్రచ్ఛన్నయుద్ధ కాలాన్ని ఆవాహన చేయడమేననిపిస్తుంది. అందులో ఒక దేశం మీద చిన్న దేశాలు ఆధారపడక తప్పని ఒక వాతావరణాన్ని వ్యూహాత్మకంగా సృష్టించిన సంగతి తెలుస్తూనే ఉంటుంది. దీనికి తోడు నిత్యం ఉన్మాదంతో ఊగిపోతూ ఉండే ఒక మతానికి ఎర్ర తివాచీ పరచడమే భారత్ వంటి దేశం విధి అన్న ధోరణి కనిపిస్తుంది. దీనిని వ్యతిరేకించిన వారంతా ఇరుకు ఆలోచనల వారేనన్న ప్రచారం జరుగుతున్నది. ఈ విషయాన్నే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ రెండో సర్‌సంఘచాలక్ పరమ పూజనీయ మాధవరావ్ సదాశివగోళ్వల్కర్ నాగపూర్ శాఖ 1949లో నిర్వహించిన విజయదశమి ఉత్సవ సమావేశంలో అన్నారు. ''ప్రపంచంలో విజ్ఞానం అభివృద్ధి చెందుతోంది, అటువంటి సమయంలో ఒక దేశం – ఆదేశ సంస్కృతి – అంటూ వాటినే పట్టుకొని వేళ్లాడడం మనసులో ఉన్న సంకుచితత్వాన్ని వెల్లడిస్తుంది అని కొందరు వాదిస్తున్నారు. మనం దృక్పథాన్ని మార్చుకోవాలనీ మిగతా ప్రపంచాన్ని కూడా నిష్కల్మష హృదయంతో ఆహ్వానించాలనీ కూడా వాళ్లు మనకు సూచిస్తున్నారు. కాని నిష్కల్మష హృదయమంటే మన సంస్కృతిమీద మనకు విశ్వాసంలేని హృదయం కాదే! ఈ రోజుల్లో ప్రపంచ శాంతి అంటే మిగతా దేశాల మీద ఎలాగో ఒక విధంగా ఒక ప్రముఖ దేశం అధికారం చలా

*హిందువుల పర్వదినాలలో ముఖ్యమైనది దసరా పండుగ. దీనినే శరన్నవరాత్రులని, శారదా నవరాత్రులని వ్యవహరిస్తారు. శరన్నవరాత్రులు అంటే శరత్కాలంలోని తొమ్మిది రాత్రులు అని అర్థం. ఈ నవరాత్రులు శరదృతువులో ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు విజయదశమి వరకు జరుగుతాయి. ఈ తొమ్మిది రోజులూ శ్రీ లలితా పరమేశ్వరీ దేవతకు ఆవరణ పూజలు, హోమం మొదలగు ప్రక్రియలను అనుసరించి ఆరాధిస్తారు. శ్రీ లలితాపరదేవత ఈ నవరాత్రులలో అహోరాత్రాలు పోరాడి శుంభనిశుంభ, మహిషాసురాది రాక్షస సంహారం చేసి లోకాలను పాపపంకిల రహితంగా చేసినట్లు శ్రీదేవీపరమైన గ్రంథాలలో ఉంది.*

# శరన్నవరాత్రుల అంతరార్థం

'నవరాత్రులు' అంటే ఏమిటి. నవ అనగా తొమ్మిది. రాత్రి అంటే సర్వజీవకోటి స్వవ్యాపార రహితమై ఉపరమణము చెందు కాలవిశేషం. ఇక్కడ నవరాత్రి అనే శబ్దాన్ని బట్టి తొమ్మిది సంఖ్య గలవానికి రాత్రి అని అర్థం చెప్పాలి. మానవునికి జ్ఞానేంద్రియ పంచకం...అంటే శ్రోత్రం (చెవి) త్వక్కు (చర్మము) చక్షు (కన్ను) జిహ్వ (నాలుక) నాసిక (ముక్కులు)లు అంతఃకరణ చతుష్టయం.. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం.. మొత్తం తొమ్మిది. ఇవి వాటివాటి వ్యాపారములను త్యజించి ఉపరమణము చెందడమే నవరాత్రి. ఈ విధముగా ఒక మనిషికి ఈ తొమ్మిది ఇంద్రియాలు ఉపరిమణము చెందితే మిగిలేది కేవలం స్వాఖండ సచ్చిదానంద స్వరూపం. ఇది కేవలం అభ్యాససాధ్యం కాని అన్యం కాబోదు. ఈ ఇంద్రియ వ్యాపార నిగ్రహమునకు చిహ్నంగా నవరాత్రులు కల్పితమైనట్లు కనబడుచున్నది. నవరాత్ర వ్రతం ఆచరించి 'కుండలినీ' అను పేర వ్యవహరించే పరమేశ్వరీ అనుగ్రహానికి పాత్రుడై జీవుడు తన దేహంలో ఉన్న ఆ కుండలి శక్తిని ప్రేరణచేసి యోగభూయులను ఆరోహిస్తూ, చివరకు అఖండానంద స్వరూపుడైన పరమాత్మను పొందుతాడు.

ఈ పరమేశ్వరీ శక్తి తొమ్మిది రోజులు రాక్షసులతో యుద్ధం చేసి తొమ్మిదవ రోజైన మహర్నవమి నాడు అహంకార చిహ్నం, అజ్ఞాన స్వరూపుడు మహిషాసురుని వధించి 'మహిషాసురమర్దని'అనే నామంతో విరాజిల్లుతున్నది. విజయానికి గుర్తుగా ఆ మరునాడు 'విజయదశమి'. అంటే విజయ వంతమైన దశమి అని పేరు. భారతంలో పాండవులు అజ్ఞాతవాసానంతరం ఉత్తర గోగ్రహణ సమయంలో విజయదశమినాడే శమీ వృక్షానికి పూజచేసి ఆ వృక్షంపై ఉంచిన ఆయుధములను ధరించి పార్థుడు కురుసేనను ఎదుర్కొని విజయం సాధించినట్లు పేర్కొన్న కథ సర్వజన విదితమే. నవరాత్రి వ్రతం ఆచరించి దశమి నాడు 'శమీపూజ' చేసే ఆచారం ఈనాటికీ ఉంది.

బెంగాలు దేశములో ఈ నవరాత్రులకే కాళీపూజ విశేషంగా చేసే విషయం లోకవిదితమే.ఇక ఉత్తర హిందూ దేశంలో ఈ పండుగలలో శ్రీరామమూర్తిని ఆరాధించడం ఉంది. శ్రీరాముడంటే కేవలం అపరదేవతా స్వరూపుడు, పరదేవతను ఆరాధించిన అవతారమూర్తి. ఉత్తర హిందూస్థానంలో దీనినే దసరా అని వ్యవహరిస్తూ, సుప్రసిద్ధమయిన ''రామలీల'' నృత్యాలు చేస్తారు. చివరిరోజున రావణాసురుని (దశకంఠుడు) ద్యోతకం చేసే ఒక పెద్ద విగ్రహాన్ని నిర్మించి దానిని కాల్చి భస్మీపటలం చేస్తారు. ఇక్కడ, దశకంఠుడు అనగా పదితలలు కలవాడు. పంచ మహాపాతకాలు, ఉపపాతకాలు కలసి మొత్తం పది. ఈ పాతకాలను సూచించేవే పది తలలు. అధర్మ నిర్మూలన, ధర్మ ప్రతిష్ఠాపనకు బద్ధకంకణుడైన శ్రీమన్నారాయణుడు ఈ పదితలల రాక్షసుని సంహరించి ధర్మప్రతిష్ఠాపన చేశాడు. దీనికే దశహర అనగా పది నివారించినవాడు అని అర్థం. 'దశహర' అను శబ్దమే వాడుకలో దసరా అయినట్లు

# సంస్కారాల ప్రాతినిధ్యశక్తి

యించడం. ఆ మిగతా దేశాలు దానికి అణగిమణగి ఉండడం–అంతే అనిపిస్తోంది. ఇది మరీ ప్రమాదావస్థ. ఈ సమయంలో ముఖ్యంగా మన పతన కారణాల్ని తెలుసుకొని వాటిని దూరం చేసుకోవాలి. భారతీయ సాంస్కృతిక ప్రాతిపదిక మీద సుసంఘటిత సమాజాన్ని సృష్టించుకోవాలి" అన్నారాయన.

'సంఘం సర్వసమానత్వాన్ని ఏర్పరచడానికి ప్రయత్నించడానికి ముందు మనతో నిరంతరం అంతస్స్రోతస్సుగా ప్రవహిస్తున్న ఐకమత్యాన్ని ప్రధానంగా తీసుకొని పనిచేస్తున్నది' అని గోళ్వల్కర్ తన ఉపన్యాస సందర్భంలో పేర్కొన్నారు. దానికిగాను సంఘం భారతీయ సంస్కృతిని ఆధారం చేసుకుందనీ, అదే భారతవర్షంలోని ప్రతి వర్గాన్నీ కలుపుతున్న సూత్రమనీ ఆయన పేర్కొన్నారు.

సంస్కృతి అంటే భావాల్ని బహిర్గతం జేయడానికి అనువయ్యే కళల వంటిది కాదు, కళలవలన కలిగే ఫలితమూ కాదు. అది వివిధ సంస్కారాల సారం! వివిధ సంస్కారాల ప్రాతినిధ్య శక్తి అని గోళ్వల్కర్ సంస్కృతిని నిర్వచిస్తూ బోధన మానవుని ప్రవృత్తిని మార్చి ప్రవర్తనను అదువులో ఉంచుతుందని పేర్కొన్నారు.

దేశంలో రామరాజ్యం స్థాపన జరగాలి అంటూ ప్రజలు చేస్తున్న నినాదాల్ని గురించి ప్రస్తావిస్తూ గురూజీ ఇలా విశ్లేషించారు. "రామ చంద్రుని కాలంలో ఉన్న శాంతి సౌభాగ్యాలకు కారణం రామచంద్రుని వ్యక్తి కాదనీ ఆ రోజుల్లో ప్రజలే ఆత్మ త్యాగానికి, ఆత్మశోధనకూ నిలిచే ఉన్నతాదర్శాల్ని అందుకోడానికి ఉత్సాహితు లయ్యారనీ గుర్తించాలి. రామరాజ్యం కావాలన్న నినాదం చేస్తున్నప్పుడు మన బాధ్యతల్ని మనం విస్మరించరాదు. ఊరికే శ్రీరాముడు దివ్యపురుషుడని చెబుతూ మన కర్తవ్యాన్ని మనం నిర్వహించుకోడానికి తప్పించుకోరాదు. రామచంద్రుని ఆదర్శాల్ని, ఆశయాల్ని దైనందిన జీవితంలోకి అనువదించు కోడానికి మనం ప్రయత్నించాలి."

గురూజీ సందేశం సరిగ్గా ఈ కాలానికి తగినట్టిది. పుట్టిన నేల మీద గౌరవం లేకుండా చేసే సిద్ధాంతాలు, సూత్రాలు యువతని పెడతోవ పట్టించే విధంగా బలపడుతున్న సమయంలో గురూజీ చెప్పిన ఈ మాటలను ఈ విజయదశమి సందేశంగా స్వీకరించవచ్చు. అలాగే అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ఠ జరిగిన శుభ సందర్భం కాబట్టి ఆ మాటలకు మరింత ప్రాసంగికత ఉంది. మాతృ భూమిని ప్రేమించడం మేధో వెనుకబాటుతనానికి నిదర్శనమన్న విధ్వంసక విమర్శలను ఎదుర్కొనడానికి గురూజీ సందేశం అత్యవసరం.

**– 13.10.1949 'జాగృతి' నుంచి**

---

అగపడుతోంది. ప్రాయశః ఈ అర్థాన్ని అనుసరించే ఉత్తర దేశంలో రామలీల మొదలగునవి నిర్వహిస్తున్నారు.

భారతకథను అనుసరించి హిందూరాజులు నవరాత్రులలోని చివరి మూడు రోజులలో తమ ఆయుధాలకు పూజలు చేయడం ఆచారంగా ఉంది. దీనిని పురస్కరించుకొనే ఈనాడు కూడా చివరి మూడురోజులకు "ఆయుధపూజ" అను పేర వ్యవహారంలో ఉంది.

విజయవాడ మొదలగు పట్టణములలో దశమి మొదలుకొని రెండు మూడు రోజులపాటు విశేషంగా శ్రీ దుర్గాదేవి, శ్రీరామచంద్రమూర్తి చరిత్రలను చిత్రించు వేషాలు ధరించి ప్రజలకు ఈ మహా నీయులను జ్ఞాపకం చేస్తుంటారు.

ఏ విధముగ అన్వయించినా, మానవులు ఈ నవరాత్ర వ్రతం ఆచరించి తమ పాపాలన్నిటినీ కడిగివేసుకొని శ్రీపరమేశ్వరీ కటాక్ష పాత్రులై విశ్వకల్యాణాకి ప్రయత్నించాలి. సర్వాభీష్ట ప్రదాయిని శ్రీ లలితాంబిక అందరిని రక్షించుగాక!.

**– కౌతా లలితామనోహర్**

**20.10.1969 'జాగృతి'**

సెప్టెంబర్ 15 ఆదివారం అర్ధరాత్రి కృష్ణా జిల్లా పెడనలో బస్ స్టాండ్ వెనుక ఉన్న గణపతి మందిరంపై, నవరాత్రి ఉత్సవ పందిరిపై ఇస్లామీయులు రాళ్లతో దాడి చేశారు. పోలీసుల సమక్షంలోనే రాళ్లు విసిరారు. ఆ రాళ్ల దాడిలో రక్షకభటులకు సైతం దెబ్బలు తగిలాయి. అయితే మాకేం కాలేదని, తమకు రాళ్ల దెబ్బలు తగలలేదని పోలీసులు అనటం ఈ మొత్తం వ్యవహారంలో విడ్డూరం. తమపై దాడి చేసిన అల్లరి మూకలపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. తమపై దాడికి దిగిన వారిపై హిందువులు కేసు పెట్టారు. అందుకు సాక్షులు పోలీసులే. తమపై దాడి జరగలేదని బుకాయించిన పోలీసులు రేపు హిందువులపై దాడి జరగలేదని కూడా బుకాయించవచ్చు.

# పెడనలో

పత్రికలలో రెండు మత వర్గాల మధ్య ఘర్షణగా దీన్ని చిత్రీకరిస్తూ కథనాలు రాశారు. కానీ ఇది హిందువులపై ఏకపక్షంగా జరిగినదాడి. స్థానిక హిందువులు ఎలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడ లేదు. గణపతి మందిరం, పందిరి దగ్గరకు ముస్లింలే వచ్చి అల్లాహో అక్బర్ అంటూ ఫ్లెక్సీలు, జెండాలు (మిలాదున్నాభి సందర్భంగా) కడుతుంటే హిందువులు అడ్డుకున్నారు. ఆపైన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి వచ్చారు. హిందువులను దూరంగా వెళ్లమన్నారు. పోలీసులు చెప్పినట్లుగా హిందువులు నడుచుకున్నారు. ముస్లింలు వారిని ఖాతరు చేయలేదు. పోలీసులు నచ్చ చెబుతున్నకొద్దీ రెచ్చిపోయారు. మరికొన్ని స్తంభాలకు జెండాలను కట్టారు. ఆ సన్నివేశం ఎలా ఉందంటే పోలీసులే దగ్గరుండి ముస్లిం యువకుల చేత స్తంభాలకు జండాలను కట్టిస్తున్నట్లుగా ఉంది.

వెనకకు వెళ్లిన హిందువులు తిరిగి వచ్చారు. మరి కొంతమంది హిందువులు వచ్చి చేరారు. తమ పందిళ్ల దగ్గరకు, గుడుల దగ్గరకు వచ్చి జెండాలు కడుతూ, రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుంటే, ప్రేక్షక పాత్ర వహించడానికి కారణం ఏమిటని పోలీసులను ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఒక పోలీసు అధికారి భిన్నత్వంలో ఏకత్వం గురించి హిందువులకు ఉపన్యాసం ఇవ్వటానికి ప్రయత్నిస్తుంటే, ఆ విషయం అవతలి వర్గానికి కూడా చెప్పమన్నారు హిందువులు. ఇంతలో సాయుధులైన పోలీసులు మరి కొంత మంది ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అదే సమయంలో రెండు నుండి మూడు వందల మంది సైలెన్సర్లు లేని మోటార్ వెహికిల్స్ మీద అల్లా హో అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ అక్కడకు వచ్చారు. వారందరూ స్థానికేతరులే. పెడన పట్టణం బయటవారిని సమీకరించారు. గుడివాడ, బంటుమిల్లి, గూడూరు, మచిలీపట్నం నుంచి వచ్చిన అల్లరిమూకలు వచ్చీ రాగానే రాళ్ల వర్షం కురిపించారు. గుంపులుగా విడిపోయి అన్ని దిక్కుల నుండి రాళ్లు రువ్వారు. ఇదంతా పోలీసులు కళ్లముందే జరిగింది. కానీ పోలీసులు అల్లరిమూకలను అడ్డుకోవడానికి ముందు తటపటాయించారు. ఆ రాళ్ల దాడిలోనే ఇద్దరు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. హిందువులకూ గాయాలయ్యాయి. హిందువులు ఎదురుదాడికి సిద్ధమవుతుండటంతో పరిస్థితి చేయి జారిపోతుందని గ్రహించిన పోలీసులు లాఠీలు ప్రయోగించారు. ముందుగా హిందువులపై తమ ప్రతాపం చూపారు.

బయటినుండి వచ్చిన అల్లరిమూకలను అదుపు చేయటానికి పోలీసులు జిల్లా ఎస్పీ వచ్చేవరకు గట్టి ప్రయత్నం చెయ్యలేదు. ఆ తర్వాత అల్లరిమూకలను చెదరగొట్టటం ప్రారంభించారు. పారిపోతూ కూడా వారి మత పెద్దలు వారి మీద పెట్టిన బాధ్యతను గుర్తు పెట్టుకొని రాళ్లు విసురుతూ పారిపోయారు. రాత్రి 11 గంటల నుంచి 2:30 గంటల వరకు ఈ రభస జరుగుతూనే ఉంది.

### క్షణికావేశంలో జరిగింది కాదు

పెడన పరిసర ప్రాంతాల నుండి మూడు వందల మందిని సమీకరించారంటే ఇదంతా అప్పటికప్పుడు క్షణికావేశంలో జరిగినదికాదని తెలుస్తుంది. స్థానికులు జెండాలు కట్టి రెచ్చగొట్టారు. బయట నుండి వచ్చిన వాళ్లు సర్వ సన్నద్ధంగా తమతో పాటు రాళ్లను తెచ్చుకొని రాళ్ల వర్షం కురిపించారు. అంటే పెడన బస్టాండ్ వెనుక ఉన్న పందిరిని, మందిరాన్ని లక్ష్యంగా చేసుకొని, వాటిని నిర్వహిస్తున్న అక్కడున్న హిందువులపై దొమ్మికి దిగి, హత్య చేయాలన్న కుతంత్రంతో అంత రాత్రిపూట వచ్చినట్లు ఉన్నారు.

### ఇంతకీ హిందువులపై అంత కోపం దేనికి?

కొన్ని నెలలుగా పెడన హిందువులలో చైతన్యం పెరుగుతున్నది. దేవాలయాలు, వాటి ఆస్తులను పరిరక్షించుకోవాలన్న ఆలోచనలతో తరచూ సమావేశాలు జరుపుతున్నారు. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా అప్రమత్తంగా ఉంటున్నారు. అక్రమ రవాణా చేస్తున్న గోవులను పట్టి పోలీసులకు అప్పగించారు.

పురాతన దేవాలయ భూముల మీద కొందరు ముస్లిం రాజకీయ పెద్దలు కన్నువేశారు. ఆక్రమించుకునే ప్రయత్నానికి తెర లేపారు. హిందువులు వారి ప్రయత్నాలకు అడ్డు చెప్పారు. సెక్యులర్ రాజకీయ నాయకులు ముస్లింల అక్రమాలకు మద్దతుగా నిలబడుతుంటే, హిందువులు వారికి ఎదురు తిరిగారు.

ఇదంతా ముస్లిం మతోన్మాదశక్తులకు నచ్చటం లేదు. తాము ఆడింది ఆటగా పాడింది పాటగా ఇంతవరకు వారికి నడిచింది. ఏదైనా సమస్య వస్తే వారికి మద్దతుగా నిలబడేందుకు రాజకీయ నాయకులు ఉన్నారు. సెక్యులర్ రాజకీయ నాయకులు అన్ని పార్టీలలో ఉన్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, వైయస్సార్, ఉభయ కమ్యూనిస్టు పార్టీల మద్దతు ఎప్పుడు ముస్లిం మతోన్మాద శక్తులకే. వారిని అడ్డుకునే ప్రయత్నం ఇప్పుడు స్థానిక హిందూ

# అర్ధరాత్రి అరాచకం

యువకులు చేస్తున్నారు. ఇది అటు మతతత్వ శక్తులకు, సెక్యులర్ వాదులకు నచ్చటం లేదు. పెడనలో రెండు మూడు వార్డులలోనే ముస్లింలు ఉన్నారు. వారి సంఖ్యా బలానికి మించి వారు తమ పలుకుబడిని పెంచుకున్నారు. కులాల వారీగా విడిపోయిన హిందువులపై పెత్తనం చేస్తున్నారు. కులాతీతంగా హిందువుల చైతన్యవంతమైతే అటు ఇస్లామిక్ శక్తులకు, స్వార్థపరులైన సెక్యులర్ వాదులకు మింగుడు పడటం లేదు.

తమ కళ్ల ఎదుట ముస్లిం అల్లరి మూకలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నా పోలీసులు తటపటాయిస్తున్నారు. ఒకవేళ హిందువులు అదే దౌర్జన్యానికి పాల్పడితే, పోలీసులు రెచ్చిపోయి, కొన్ని క్షణాలలోనే పరిస్థితిని తమ అదుపులోనికి తెచ్చుకునేవారు.

**పెరుగుతున్న ముస్లిం మతోన్మాదం**

పెడనలో అర్ధరాత్రి బయట ఊర్ల నుంచి వచ్చిన అల్లరి మూకలు దౌర్జన్యానికి పాల్పడుతుంటే, పోలీసులు కాలయాపన చేశారు. రెండు గంటల పాటు రాళ్లు విసిరినా, ఆ రాళ్ల దెబ్బలు తమకు కూడా తగిలినా ఎందుకు పోలీసులు సహనంగా వ్యవహరించారో ఊహించటం కష్టం కాదు. ముస్లిం మతోన్మాద శక్తుల జోలికి వెళితే రాజకీయ నాయకులు నానా యాగి చేస్తారు. ఇది సమాజానికి మంచిది కాదు. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలి. దౌర్జన్యకారులు ఏ మతానికి చెందినా, ఏ వర్గానికి చెందినా అదుపు చేయగలగాలి. హిందువుల కైతే ఒక నిబంధన, ముస్లిం మతోన్మాద శక్తులకైతే మరొక నిబంధన అనుసరిస్తే, మతోన్మాద శక్తులు విజృంభిస్తాయి.

ఘర్షణలో గాయపడినవారు

ముస్లిం మతోన్మాదం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. జగన్ ఐదేళ్ల పాలనలో మతోన్మాదం అల్పసంఖ్యాక వర్గంలో పెంచారు. జమాతే ఇస్లామీ ప్రభావం మచిలీపట్నం, పెడన మరిసర ప్రాంతాలలో చూడవచ్చు. వేష భాషలలో అరబ్బులను అనుసరించడం పెరిగింది. మసీదులలో మైకుల సౌండ్ గరిష్ట స్థాయిలో పెడుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడానికి పోలీసు అధికారులు భయపడుతున్నారు. ఎవరికి వారు ముస్లిం మతోన్మాద శక్తులు బలపడటానికి తమకు తెలియకుండానే తమ వంతు సహకారం అందించటం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుంది.

ఇంతవరకు దౌర్జన్యకారులను పట్టుకోలేదు. దౌర్జన్యకారుల వెనుక ఉన్న కుట్ర దారులను గుర్తించలేదు. హిందువులపై ఏకపక్షంగా జరిగిన దాడి ఇది. పెడనలో ఉన్న మదర్సాకు అనుమతులు ఉన్నాయో లేవో తెలియదు. బాల్యం నుండే మత విద్వేషాన్ని పిల్లలలో ప్రేరేపించడానికి మదర్సాలు కేంద్ర బిందువు అవుతున్నాయి. పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌లలో హిందువులను, బౌద్ధులను తమ తమ దేశాల నుండి వెళ్లగొట్టి తమ దేశాల మైనారిటీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసుకుంటున్నాయి. భారత్ అందుకు భిన్నంగా అందరినీ ఆదరిస్తున్నది. సామాన్య ముస్లింలను ముస్లిం తీవ్రవాద శక్తుల ప్రభావం నుండి బయటకు తీసుకొని రావాలి. 'ఇస్లామ్ ప్రమాదకరంలో పడింది' అన్న తీవ్రవాదుల మోసపూరిత ప్రచారాన్ని నమ్మబట్టే, తీవ్రవాదం పెరుగుతున్నది. మతవిద్వేషం పెరుగుతున్నది. ఇప్పుడు అనేక పట్టణాలలో జరుగుతున్నది అదే. పెడన, మచిలీపట్నంలలో పెరుగుతున్న తీవ్రవాద శక్తుల ప్రభావం నుండి సామాన్య ముస్లింలను బయటకు తీసుకుని వచ్చే ప్రయత్నం జరగాలి. ముస్లింలలో మతోన్మాద శక్తుల కంటే, వారికి అడగకుండానే మద్దతునిచ్చే సెక్యులర్ రాజకీయ నాయకులు మరింత ప్రమాదకరం.

**నిష్పాక్షిక దర్యాప్తు అవసరం**

పెడనలో జరిగిన సంఘటనపై నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలి. ముస్లిం వ్యాపారాలను బహిష్కరించాలని హిందూ యువకులు ఆలోచిస్తున్నారు. తమను ద్వేషించే వారిని, తమ పట్ల దౌర్జన్యానికి పాల్పడిన వారిని సహించేది లేదని వారు అంటున్నారు. పోలీసుల ప్రవర్తనను తప్పుపడుతున్నారు. తమపై దాడికి దిగినవారితో పాటుగా బాధితులైన హిందువులపై పోలీసులు కేసులు కట్టడం శోచనీయం. పోలీసులు నిష్పాక్షికంగా వ్యవహరించాలని కోరుకుంటున్నారు. సమస్య మూలాలలోనికి వెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించకపోతే మొన్న జరిగిన సంఘటనలు మళ్లీమళ్లీ జరుగుతూనే ఉంటాయి.

-జాగృతి డెస్క్



# 'గురుకులాల పునఃస్థాపన

**వేగంగా సాగుతున్న ఆవిష్కరణలు, పెరుగుతున్న సామాజిక అవసరాలతో రూపొందుతున్న విద్య నేడు నాలుగురోడ్ల కూడలిలో ఉంది. సనాతన విజ్ఞానం, వివేచన పొందుపరిచిన గురుకుల విద్యా వ్యవస్థే త్వరితగతిన మారుతున్న పరిస్థితుల్లో అవసరమైన భవిష్యత్ మార్గాన్ని అందించగలదు. ప్రాచీన విజ్ఞానాన్ని సమగ్ర పరిచడం ద్వారా గురుకులాలు ఆధునిక విద్యను పునర్నిర్మించడమే కాక సంపూర్ణ వృద్ధిని పెంచి పోషించి, అభ్యాసం పట్ల నిజమైన ఆసక్తిని పెంచుతాయి.**

మానవాభివృద్ధికి, సామాజిక పురోగతికి పునాదిగా చరిత్ర పొడవునా విద్య కీలకమైన పరివర్తనలకు లోనైంది. మారుతున్న అవసరాలు, విలువలు, వివిధ సమాజాలు సాధిస్తున్న పురోగతి విద్యా పద్ధతులలో మార్పులు వచ్చేలా ప్రభావితం చేశాయి. ప్రాచీన భారతదేశంలో సంప్రదాయ గురుకుల వ్యవస్థ నుంచి సమకాలీన కార్పొరేట్ పాఠశాలల ఏర్పాటువరకు, జ్ఞానాన్ని అందించే పద్ధతులు గణనీయమైన మార్పులకు లోనయ్యాయి. ప్రతి విద్యా వ్యవస్థా ఆ కాలానికి సంబంధించిన సంస్కృతి, సాంకేతికత, ధర్మాలను ప్రతిఫలిస్తుంది.

దాదాపు 800 ఏళ్ల తర్వాత ఇటీవలే తిరిగి కనుగొన్న నలందా యూనివర్సిటీ సంపూర్ణమైన పాఠ్యప్రణాళిక, బలమైన అధ్యాపక, విద్యార్థి మధ్య బంధాలతో కూడిన గురుకుల వ్యవస్థకు ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ఏర్పాటు సామూహిక, ఆచరణాత్మక అభ్యాసాన్ని పెంపొందించడమే కాదు, భిన్న సంస్కృతుల నుంచి విద్వాంసులను ఆకర్షించి, పరిపూర్ణ అభివృద్ధికి, ఆధునిక విద్యకు పాఠాలను అందిస్తుంది. కాగా, ఈ పురోగతి సాధనలో మనం ప్రాచీన విద్యా వ్యవస్థలలో ఇమిడి ఉన్న లోతైన జ్ఞానాన్ని తరచుగా పట్టించుకోము.

భారతదేశానికి చెందిన గురుకుల వ్యవస్థ మేధోపరమైన వృద్ధినే కాదు, భౌతిక, మానసిక ఆధ్యాత్మిక సంక్షేమాన్ని పెంచి పోషించే పరిపూర్ణ విద్యకు కరదీపికగా నిలుస్తుంది. నేటి విద్యా చట్రంలో అది లేని లోటు ఒక స్పష్టమైన శూన్యాన్ని మిగిల్చి, దాని సనాతన సూత్రాలను పునఃదర్శించి, పునఃసమీక్షించుకుని, సమగ్రపరచుకోవలసిన బలమైన అవసరాన్ని నొక్కి చెబుతుంది.

ఈ వ్యాసం గురుకుల వ్యవస్థ లేని లోటు కారణంగా ఏర్పడిన లోతైన ప్రభావాలను పరిశీలిస్తూ, ఆధునిక విద్యావ్యవస్థలోని లోటుపాట్లను సరిదిద్ది, అభ్యాసం పట్ల మరింత సమతులమైన, మానవీయ పద్ధతిని పెంచిపోషించేందుకు, దాని పునరుద్ధరణ మార్గాలను కనుగొనేందుకు యత్నిస్తుంది.

### ఇంతకీ అసలు గురుకులమంటే ఏమిటి?

గురుకులమనే భావన అధ్యాపకుడు లేదా బోధకుడు అయిన 'గురు', కుటుంబం లేదా గృహానికి ప్రాతినిధ్యం వహించే 'కుల్' అనే పదాల మిశ్రమం నుంచి పుట్టింది. ఇది ఒక ప్రత్యేకమైన విద్యా ఏర్పాటును ప్రతిఫలిస్తుంది. ఇక్కడ శిష్యులుగా ప్రేమతో సంబోధితమయ్యే విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ఒక ఆశ్రమం లేదా పర్ణశాలలో గురువుతో కలిసి నివసిస్తారు. సాధారణంగా ఇవి ప్రశాంతమైన పరిసరాలలో ప్రకృతి ఒడిలో ఉంటాయి. ఈ ఏర్పాటు సంప్రదాయ తరగతి గదుల సరిహద్దులను అధిగమించి, ఎటువంటి ఆటంకాలు లేకుండా నిత్య జీవితంతో కలిసిపోయే పరిపూర్ణమైన అభ్యాస అనుభవాన్ని పెంచిపోషించింది.

వైదిక, హిందూ ధర్మానికి చెందిన ప్రాచీన గ్రంథాల జ్ఞానంలో గురుకుల వ్యవస్థ సారాంశం లోతుగా పాతుకుపోయి ఉన్నది. అది ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే ధర్మాల అనుసరణతో శరీరం, మేధ, ఆత్మల పరిపూర్ణవృద్ధిని పెంచి పోషించింది. అంతిమ లక్ష్యం, స్వీయ అనుభవం లేదా సాక్షాత్కారం. జ్ఞానోదయాన్ని పొందిన వ్యక్తి ఒక సమతులమైన, నైతికమైన, సంతృప్తికరమైన జీవితాన్ని జీవించగల సామర్థ్యాన్ని పెంపొందించడం.

పూజనీయుడైన గురువు, అంకితభావంతో ఉండే శిష్యుడి మధ్య బంధాన్ని పెంపొందించడం ద్వారా అనుకూలమైన తోడ్పాటును, శిక్షణను ఇచ్చేందుకు ఈ ప్రత్యేకమైన వాతావరణం సహాయపడింది. ఎదుగుతున్న వయసులో విద్యార్థులను తప్పనిసరిగా గురుకులాలలో నమోదు చేసుకునే వారు. ఎనిమిదేళ్ల లేత వయసులో చేరిన విద్యార్థులు తరచుగా యుక్తవయస్సులోకి వచ్చేవరకూ పలు సంవత్సరాలు గురువు మార్గదర్శనంలో గడిపేవారు.

ప్రాచీన భారతీయ గురుకులాలలో విద్యార్థులు ఆధ్యాత్మిక, నైతిక వృద్ధిపై దృష్టిపెట్టి వైదిక అధ్యయనం, తత్వశాస్త్రం, నీతిసూత్రాలను నేర్చుకునే వారు. వారు సంస్కృతాన్ని, శాస్త్రీయ సాహిత్యాన్ని, భాషావరమైన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు వ్యాకరణాన్ని నేర్చుకునేవారు. అధునాతన శాస్త్రీయ జ్ఞానాన్ని ప్రతిఫలించే గణితం, అంతరిక్ష శాస్త్రం అన్నవి అందులో సమగ్రమై ఉండేవి. యోగ, యుద్ధ కళలు సహా భౌతిక విద్య– విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండేలా చేసేవి. సంగీతం, నాట్యం, చిత్రలేఖనం కళలు, చేతివృత్తులు వంటివి సృజనాత్మకతను పెంపొందించేవి. మరోవైపు,

# ఆవిష్కరణే మార్గం'

సమకాలీన కార్పొరేట్ పాఠశాలలు విద్యాపరమైన విజయానికీ, పోటీకి ప్రాధాన్యతను ఇచ్చి, విద్యార్థుల వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక విద్య, నీతికి సంబంధించిన శాస్త్రాల అధ్యయనాన్ని పట్టించుకోవడం లేదు.

**కార్పొరేట్ పాఠశాలలకన్నా గురుకులం ఎలా భిన్నమైంది?**

సంప్రదాయ గురుకుల భావన దాదాపుగా అదృశ్యమైంది. నేటి విద్యావ్యవస్థ విద్యార్థులలో అవిశ్రాంత పోటీని ప్రోత్సహించి, ఒక నిరంతర పరుగును సృష్టిస్తుంది. అది తరచుగా వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక శిక్షణ, నైతిక విజ్ఞానాన్ని పెంపొందించడాన్ని విస్మరిస్తుంది.

**పరిపూర్ణ/ సమగ్ర విద్య :** గురుకులాలు మేధోపరమైన, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక వృద్ధిపై దృష్టిపెడుతుండగా, కార్పొరేట్ పాఠశాలలు విద్యా విజయాలు, పోటీని నొక్కి చెబుతాయి.

**అధ్యాపక-విద్యార్థి మధ్య సంబంధాలు:** గురుకులాలు, విద్యార్థి పరిపూర్ణమైన అభివృద్ధి కోసం సన్నిహితమైన, గురువు, ఉపదేశకుడు వంటి సంబంధాలను కలిగి ఉండగా, కార్పొరేట్ పాఠశాలలు మాత్రం లాంఛనప్రాయమైన, తరగతి గది ఆధారిత పరస్పర చర్యలతో కూడి ఉంటాయి.

**అభ్యాస వాతావరణం:** గురుకులాలు నిరంతర అభ్యాసాన్ని, సమూహాన్ని ప్రోత్సహించే, విద్యార్థి లీనమైపోయే ఆశ్రమ వాతావరణాన్ని అందిస్తాయి. కార్పొరేట్ వ్యవస్థలు సాధారణంగా ఒక నిర్మితితో, ఆశ్రమవాతావరణం లేని విధంగా ఉంటాయి.

**పాఠ్యాంశాల అంచనా:** గురుకులాలు భిన్న విషయాంశాలను అందించడమే కాదు, పరీక్షల కన్నా అవగాహనకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తాయి. కార్పొరేట్ పాఠశాలలు ప్రామాణిక విద్య, తరచుగా పరీక్షలపై దృష్టి పెడతాయి.

**ఒత్తిడి స్థాయిలు, పాఠ్యేతర కార్యకలాపాలు (ఎక్స్‌ట్రాకరిక్యులర్ యాక్టివిటీస్):** తక్కువ పరీక్షలు ఉండడం, పాఠ్యేతర కార్యకలాపాలు కూడా ఉండడంతో గురు కులాలలో ఒత్తిడి స్థాయి తక్కువగా ఉంటుంది. కాగా, కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యేతర ప్రతిభలకు ద్వితీయశ్రేణి స్థానమివ్వడంతో ఒత్తిడి అధిక స్థాయిలో ఉంటుంది.

**మహోన్నత నలందా విశ్వవిద్యాలయం**

ఇటీవలే ప్రపంచంలో అతిపురాతమైన, దాదాపు 800 సంవత్సరాలు విస్మరించిన నలందా విశ్వవిద్యాలయాన్ని తిరిగి కనుగొన్నారు. ఈ ప్రాచీన వ్యవస్థ గురుకుల విద్యావ్యవస్థలోకి లోతైన అంతర్దృష్టులతో పాటు ఆధునిక విద్యా వ్యవస్థలకు, పాఠశాలలకు అనువర్తింపచేయగల విలువైన పాఠాలను అందిస్తుంది.

భారతదేశంలోని బిహార్‌లో సాధారణ శకం 5వ శతాబ్దంలో ఏర్పాటు చేసిన నలందా యూనివర్సిటీ ప్రపంచంలోని తొలి ఆశ్రమ విశ్వవిద్యాలయాలలో ఒకటి కావడమే కాక, సమగ్ర, పరిపూర్ణ విద్యతో కూడిన గురుకుల వ్యవస్థకు మంచి ఉదాహరణ. ఈ ప్రముఖ విద్యాకేంద్రం చైనా, కొరియా, జపాన్, టిబెట్, మంగోలియా, టర్కీ, శ్రీలంక, ఆగ్నేయ ఆసియా సహా పలు ఆసియా దేశాల నుంచి విద్వాంసులను ఆకర్షించింది. నలందలోని విస్తృతమైన పాఠ్యప్రణాళికలో తర్కం, వ్యాకరణం, వైద్యం, ఆది భౌతికశాస్త్రం, తత్వశాస్త్రం, బౌద్ధ గ్రంథాలు భాగంగా ఉన్నాయి. విద్యార్థులు జీవితంలో వివిధ అంశాలను ఎదుర్కొనేందుకు వారిని సంసిద్ధం చేసేలా పరిపూర్ణ విద్యను అందించేవారు.

నలందా గురుకుల వ్యవస్థకు అధ్యాపకుడు-విద్యార్థి మధ్య సంబంధం కేంద్రంగా ఉండేది. అధ్యాపకులు లేదా గురువులు కేవలం బోధకులుగా మాత్రమే కాక విద్యార్థుల విద్య, వ్యక్తిగత ఎదుగుదలలో మార్గదర్శనం చేసే ఉపదేశకులుగా కూడా ఉండేవారు. ఈ సన్నిహితమైన సంబంధం లోతైన అవగాహనకు, జ్ఞానాన్ని అందచేయడానికీ సౌకర్యాన్ని కల్పిస్తుంది.

పూర్తి ఆశ్రమ విశ్వవిద్యాలయమైన నలంద, విద్యార్థులు, అధ్యాపకులు అదే ఆవరణలో జీవించే, లీనమైపోయే వాతావరణాన్ని సృష్టించి, నిరంతర అభ్యాసాన్ని, బలమైన సామాజిక భావనను పెంచి పోషించింది. ఆచరణాత్మక, ప్రయోగాత్మక అభ్యాసంతో విద్యార్థులు చర్చలు చేసి తర్కించేందుకే కాక, సైద్ధాంతిక జ్ఞానాన్ని తమ కార్యకలాపాలకు, వాస్తవ జీవన పరిస్థితులకు అనువర్తింప చేసి, విమర్శనాత్మక ఆలోచనను, సమస్యా పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రోత్సహించేవారు.

నలందలో కలుపుకు పోయే, అదే సమయంలో వైవిధ్యభరితమైన వాతావరణం అన్నది భిన్న సంస్కృతులు, నేపథ్యాల నుంచి విద్వాంసులను ఆకర్షించి, వరన్పర గౌరవాన్ని, సుసంపన్నమైన అభ్యాస అనుభవాన్ని ప్రోత్సహించింది. ఆధునిక విద్యా సంస్థలు నలంద విశ్వవిద్యాలయ గురుకుల వ్యవస్థ నుంచి స్ఫూర్తి పొంది, సంపూర్ణమైన, కలుపుకుపోయే, సుసంపన్నమైన అభ్యాసానికి తోడ్పడే వాతావరణాన్ని సృష్టించవచ్చు. విద్యార్థులలో ఒత్తిడి స్థాయిని తగ్గించి, వారి సంక్షేమాన్ని ప్రోత్సహించేలా కేవలం విద్యా విజయాలకే కాక సమాజానికి చేసే అర్థవంతమైన సహకారానికి సిద్ధం చేయవచ్చు.

**ఒక టీనేజర్‌గా ఒక సెమీ గురుకుల వ్యవస్థలో అనుభవం**

ఈ విషయాంశం పట్ల నాకు తీవ్రమైన ఆసక్తి ఉంది. ఎందుకంటే, 'ఈషా హోం స్కూల్'కు హాజరుకావడం వల్ల నాకు గురుకుల వ్యవస్థ గురించి వ్యక్తిగతంగా తెలుసుకునే అవకాశం లభించింది. వారు సెమీ-గురుకుల నమూనాను అనుసరిస్తున్నారు. 2005లో 'సద్గురు' స్థాపించిన 'ఈషా హోం స్కూల్' తమిళనాడులోని కోయంబత్తూరుకు సమీపంలోని ప్రశాంతమైన వెలియంగిరి పర్వతాల నడుమ ఉంటుంది. ఈ పాఠశాల తన రోజువారీ బోధనా పద్ధతులలో ఆయన విద్యా తాత్వికతను మిళితం చేస్తుంది.

ఇల్లు, పాఠశాలలోని ఉత్తమమైన అంశాలను మిశ్రమం చేసిన ఈ సంస్థ బలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టిస్తుంది. ప్రతి ఇంటినీ హౌజ్ పేరెంట్స్, అధ్యాపకులు పర్యవేక్షిస్తూ, అక్కడ వివిధ వయసుల వారు సోదరభావంతో మెలిగే వాతావరణాన్ని సృష్టించారు. ఇక్కడ విద్యార్థులు అటు తమ అధ్యాపకుల నుంచీ, స్నేహితుల నుంచీ కూడా నేర్చుకోవచ్చు. పరీక్షల ఒత్తిడి లేని క్రియాశీలమైన పాఠ్యప్రణాళిక - ప్రేరణతో కూడిన బోధనను, ఇష్టపూర్వకంగా నేర్చుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇక్కడ చాలామంది టీచర్లు వాలంటీర్లు.

మొదట్లో ఈ కొత్త వ్యవస్థలో సర్దుకోవడం

సవాలుగా అనిపించింది కానీ ఒక నెలరోజులలోనే అలవాటుపడి, ఈ అనుభవం లాభదాయకం అని తెలుసుకున్నాను. గురుకుల వ్యవస్థ జీవితంలో కీలకమైన నైపుణ్యమైన స్వేచ్ఛను నాలో గణనీయంగా పెంచింది. అంతకుముందు నేను నా తల్లిదండ్రులపై ఎక్కువగా ఆధారపడేదాన్ని, కానీ ఈ అనుభవం నాకు స్వావలంబనను బోధించింది. మన ప్లేట్లు, దుస్తులు మనమే శుభ్రం చేసుకోవడం అన్నది స్వీయ సంరక్షణ, స్వావలంబనను పట్టి చూపుతుంది. మరొకరితో బాత్‌రూంను పంచుకోవడం అన్నది మా సమయాన్ని సమర్థవంతంగా వ్యవస్థీకరించుకోవలసిన అవసరాన్ని పట్టి చూపింది. ఈషా హోం స్కూల్‌లో నేను గడిపిన సమయం ప్రత్యేకమైన షెడ్యూలుతో కూడిన సుసంపన్నమైన అనుభవం.

మా రోజు ఉదయం 5.15 గంటలకు శ్రావ్యమైన సంగీతం ప్రారంభమై, అనంతరం అథ్లెటిక్స్ లేదా ఎంపిక చేసుకున్న భరతనాట్యం వంటి వాటితో కొనసాగేది. యోగా, అనంతరం బ్రేక్‌ఫాస్ట్ కోసం నడక ప్రత్యేకమైంది. తరగతులు దృశ్యమాన అభ్యాసాన్ని ప్రోత్సహించేవి, ముఖ్యంగా బయాలజీ వంటివి బయటే బోధించేవారు. అసెంబ్లీలో సద్గురు, ప్రముఖ కళాకారులు పాల్గొనేవారు. సాయంత్రం ఆటలు, చేసిన పనులపై ప్రతిఫలించుకునేందుకు 'ప్రెజెన్స్ టైమ్', మంత్రోచ్ఛారణ అనేవి మేం విశ్రాంతి పొందేందుకు తోడ్పడేవి. ఉత్సాహంగా ఉండడం కోసం మాకు కఠినమైన నిద్ర షెడ్యూల్ ఉండేది. సహాయపడే హౌజ్ పేరెంట్స్, ఉత్సాహవంతమైన సమాజం ఆ అనుభవం మర్చిపోలేనిదిగా, వ్యక్తిగత వృద్ధిని, జీవితకాలపు స్నేహాలను పెంపొందించేదిగా చేసింది.

గురుకుల వ్యవస్థలో విస్మరించలేని అంశాలు రెండు. అవి విద్యకు గల గౌరవం, సంతోషంగా నేర్చుకునే అనుభవం. విద్య ఒక వ్యాపారంలా లేదా ఒక లక్ష్యాన్ని సాధించే పనిముట్టులా భావించే కార్పొరేట్ పాఠశాల వ్యవస్థలలో కాకుండా మేం నేర్చుకోవడానికి విలువిచ్చాం. ఉదాహరణకు, బయాలజీ క్లాసులను ప్రకృతి నడుమ నిర్వహించడంతో అవి ఎప్పటికీ జ్ఞాపకం ఉండేది. అదనంగా, పాఠశాల మాపై అతి హోం వర్క్‌లు, పరీక్షల భారం మోపకుండా, ఒత్తిడిని తగ్గించి, చదువులో నిజంగా ఆసక్తిని పెంపొందించింది. ఇది ఆరోగ్యంగా ఉండేందుకు, విద్యలో మెరుగ్గా రాణించడానికి దారి తీసింది.

గురుకుల వ్యవస్థ మాలో కృతజ్ఞతను, శ్రద్ధను నింపింది. ఆహారానికి ముందు మేం ప్రార్థన చేసేవాళ్లం, ఇది మా శ్రద్ధను, జాగరూకతను పెంచింది. ఒకరికొకరు వడ్డన చేసుకోవడం సహనాన్ని, సహకారాన్ని ప్రోత్సహించింది. ఈ సంపూర్ణ పద్ధతి మాలో ఉన్న ఇతర ప్రతిభలను పెంచి పోషిస్తూ, కేవలం విద్యే విజయానికి మార్గం కాదని చూపాయి. ఈ అవగాహన, వేం మరింత ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేందుకు తోడ్పడింది. ప్రతీదీ ఒక క్రమపద్ధతిలో, సమయానికి జరగడమే కాదు, కొన్ని నిర్దిష్ట నిబంధనలు, నిత్యకృత్యాలు మాలో క్రమశిక్షణను నింపాయి.

మరొక సుసంపన్నమైన అనుభవం సాయంత్రం ఆరు గంటలరకు ఇరవై నిమిషాల పాటు ఉండే మా రోజువారీ 'ప్రెజెన్స్ టైమ్.' ఈ సమయంలో మేం ఆ రోజు చేసిన పనులను సమీక్షించి, మంత్రోచ్ఛారణ ద్వారా మనసులను శుభ్రం చేసుకోవడం ద్వారా గణనీయంగా శ్రద్ధను పెంచుకున్నాం. అదనంగా, వివిధ వయసుల వారితో కలిసి ఇంట్లో ఉండడం వల్ల నా కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరిగాయి. అటు సీనియర్లు, ఇటు జూనియర్లతో కలిసి ఉండడం వల్ల ఒకరి నుంచి మరొకరు నేర్చుకునే అవకాశం ఉండేది. ఈ అనుభవం పరస్పర గౌరవాన్ని, అవగాహనను పెంపొందించుకొనేందుకు అమూల్యమైంది. గురుకులంలో నిర్మాణాత్మక, శ్రద్ధ, జాగురూకతతో కూడిన ఆచరణలు నా వ్యక్తిగత ఎదుగుదలకు, అభివృద్ధికి గణనీయంగా తోడ్పడ్డాయి.

సేవ్ సాయిల్ (మట్టిని సంరక్షించండి) ఉద్యమం వంటి పర్యావరణ చొరవలలోనే కాకుండా, భరతనాట్యం, సంగీతం, సంప్రదాయ యుద్ధకళ కలరిపయట్టు వంటి అనేక ఎక్స్‌ట్రాకరిక్యులర్ కార్యకలాపాలలో నిమగ్నం కావడంతో మా కమ్యూనికేషన్ నైపుణ్యాలు మెరుగుపడ్డాయి. ఈ కార్యకలాపాలు నాలో దాగి ఉన్న ప్రతిభను బయటపెట్టాయి, ఉదాహరణకు నాకు నాట్యం పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించాను, అప్పటి నుంచీ అది నా జీవితంలో ముఖ్య భాగమైంది.

మొత్తం మీద ఈషా హోం స్కూల్‌లోని గురుకుల వ్యవస్థ మాకు పాఠ్యాంశాల ఆవల ఉండే సమగ్ర విద్యా అనుభవాన్ని అందించడంతో పాటు, స్వేచ్ఛ, జాగరూకత, అభ్యాసం, వ్యక్తిగత వృద్ధి పట్ల లోతైన విలువను పెంపొందించింది.

అంతిమంగా, విద్యా పద్ధతుల పరిణామం అనేది సమాజంలో మారుతున్న అవసరాలను, విలువలను ప్రతిబింబిస్తుంది. ఆధునిక కార్పొరేట్ పాఠశాలలు కేవలం విద్య, పోటీపై దృష్టిపెడితే, ప్రాచీన గురుకుల వ్యవస్థ ఒక సంపూర్ణమైన పద్ధతిని అందిస్తుంది. ఇందుకు నలంద విశ్వవిద్యాలయం ఒక ఉదాహరణ. ఈ పద్ధతి మేధోపరమైన, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక సంక్షేమాన్ని పోషించడమే కాక అభ్యాసం, వ్యక్తిగత ఎదుగుదల పట్ల లోతైన గౌరవాన్ని పెంపొందిస్తుంది. ఈషా హోమం స్కూల్‌లో నా అనుభవాలు దానిలో లాభాలను పట్టి చూపుతాయి. గురుకుల సూత్రాలను ఆధునిక విద్యలో సమగ్రం చేయడం– ఒత్తిడిని తగ్గించడమే కాదు, సంక్షేమాన్ని ప్రోత్సహించి, నేర్చుకోవడంపట్ల నిజమైన ప్రేమను పెంచుతుంది. విద్యార్థులు విద్యా విజయాలతో పాటు సామాజిక తోడ్పాటును అందించేందుకు సిద్ధం చేస్తుంది.

**సాధనా కాకర్ల**

*(వ్యాసకర్త: హైదరాబాద్‌లోని ఓక్‌రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని. యునైటెడ్ స్టేట్స్‌లో జన్మించిన ఆమె గురుకుల వ్యవస్థ అనుభవాన్ని ప్రత్యక్షంగా పొందేందుకు ఈషా హోం స్కూల్‌లో చేరారు. అంతకు ముందు ఆమె న్యూజెర్సీలోని మన్రో టౌన్‌షిప్ మిడిల్ స్కూల్‌కు హాజరయ్యారు. రచయిత్రి వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆమె వ్యక్తిగతమైనవి.)*

'ఉత్తరం విప్పాను... వెన్నెల జలజలా రాలింది' అంటారు (ప్రేమలేఖలు) శేషేంద్ర. తపాలా శాఖ ప్రపంచానికి చేసిన సేవ స్మరణీయమైనది. వారి సేవలతో ఇంకొకరి సేవలను పోల్చలేం కూడా. దూరంగా ఉండే మనుషులను అక్షరవారథి ద్వారా కొంత సేపు కలిపి ఉంచేవే ఉత్తరాలు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జైలుకు ఉత్తరం వస్తే పండుగ. విదేశాలలో ఉన్న కొడుకు లేదా కూతురు నుంచి ఉత్తరం వస్తే, దాని వెంట వెన్నెల వచ్చేది. చదువు పూర్తయిన తరువాత నిరుద్యోగం చెర నుంచి విడిపిస్తూ వచ్చే నియామకపు ఉత్తర్వు పోస్ట్‌మెన్ అందించినప్పుడు కలిగే ఆనందం జీవితమంతా గుర్తుంచుకుంటాం కదా! కొత్తగా పెళ్లయినవారు రాసుకున్న ఉత్తరాలు అక్షరాలతో పాటు పూలబాణాలను కూడా తీసుకువస్తూ ఉండేవి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన తపాలా శాఖ ఒకనాడు సృజనాత్మక సాహిత్యంలో మెరుపులా మెరుస్తూనే ఉండేది. ఇప్పుడు ఉత్తరాలు తగ్గిపోయాయి. కానీ తపాలా సేవలు ప్రపంచానికి అవసరమే.

ఏటా అక్టోబర్ 9వ తేదీని ప్రపంచ తపాలా దినంగా నిర్వహిస్తారు. 1874లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ స్విస్ రాజధాని బెర్న్‌లో ఏర్పడింది. ఐదేళ్ల తరువాత 1879లో జపాన్ రాజధాని టోక్యోలో యూనియన్ సమావేశాలు జరిగినప్పుడు ప్రపంచ తపాలా దినోత్సవం గురించి ప్రకటించారు. అంటే ఇది ప్రపంచ తపాలా 150వ దినోత్సవం. అప్పటి నుంచి ప్రపంచంలోని పలు దేశాలు తపాలా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాయి. ఈ సందర్భంగా ప్రపంచ తపాలా విభాగాలు కొత్త కొత్త పథకాలను, సేవలను వినియోగదారుల కోసం ప్రకటించడం కూడా రివాజుగా మారింది. 2015లో ప్రపంచ తపాలా విభాగం వినూత్న నిర్ణయం తీసుకున్నది. ప్రపంచ దేశాలు నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరడానికి బహుళ ప్రణాళికలు నిర్దేశించుకున్నాయి. అందులో తన వంతు సహకరించాలని ప్రపంచ తపాలా ఉద్యమం నిర్ణయించింది. అంటే కటిక దారిద్ర్య నిర్మూలన, ఆకలి నిర్మూలన పోరాటం, సమ న్యాయం కోసం పోరు, వాతావరణ మార్పుల మీద పోరాటం వంటి 17 లక్ష్యాల సాధనలో తన వంతు సాయం చేయాలని తపాలా శాఖ నిర్ణయించింది. మిగిలిన ప్రపంచ దినోత్సవాలలో ఆయా విభాగాలు నిర్దేశించుకున్నట్టే యూనివర్సల్ పోస్టల్ యూనియన్ కూడా 2024 సంవత్సరానికి ఒక అంశాన్ని ఎంచుకున్నది. అదే, ప్రపంచ ప్రజానీకానికి సమాచార అందుబాటులో సాధికారత కల్పించడం. అలాగే 150 ఏళ్ల యూనియన్ సేవలను ప్రపంచానికి గుర్తు చేయడం.

గ్రామాలు ఎక్కువగా ఉండే భారత్ వంటి దేశంలో తపాలా సేవలు ఇప్పటికీ కీలకంగానే ఉన్నాయి. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా కూడా తపాలా సేవలకు దూరంగా ఉండాలన్న ఉద్దేశం కనిపించదు. పైగా 2030 నాటికి ప్రపంచంలోని మారుమూల తపాలా కార్యాలయాలలో కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే పని పూర్తి కావాలన్న లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నారు.

ఇవన్నీ ఎలా ఉన్నా, ఈ సందర్భంగా భావి తరాలకు ఒక లేఖ రాయమని యూనియన్ పిలుపునిచ్చింది. అదొక అద్భుతమైన అంశం. వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలు కాపాడ తాయన్న ఆకాంక్షను వ్యక్తం చేస్తూ ఆ లేఖ రాయాలి. లేఖల పోటీని కూడా 1971 నుంచి యూనియన్ నిర్వహిస్తున్నది. దీనికీ ఒక ఆశయం ఉంది. అది అక్షరాస్యతను పెంచడం. ఈ పోటీకి స్పందన కూడా విశేషంగానే ఉంది. ఏటా పన్నెండు లక్షల మంది పాల్గొంటున్నారు. యూనియన్ ఇచ్చే ఆధారంగా లేఖ రాయాలి. 9-15 ఏళ్ల బాలలు ఇందులో పాల్గొనవచ్చు.

ప్రపంచ దేశాల సామాజిక, ఆర్థిక పురోభివృద్ధిలో తపాలా శాఖ పాత్ర గురించి ప్రజానీకంలో చైతన్యం తేవడమే తపాలా దినోత్సవం ఉద్దేశం. అలాగే ప్రజల

దినచర్యలో తపాలా శాఖ పాత్ర ఉన్నదన్న సంగతిని తెలియచేయడం కూడా. ఈ కోణం నుంచి పథకాలు చేపట్టిన ప్రభుత్వాలకు యూనియన్ మద్దతు ఉంటుంది. ఏటా దాదాపు 150 దేశాలు తపాలా దినోత్సవాన్ని వివిధ మార్గాలలో నిర్వహిస్తాయి. కొత్త పథకాలు ప్రవేశపెట్టడం, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను సత్కరించడం వంటివి కూడా ఆ రోజు జరుగుతాయి. కొన్ని దేశాలలో తపాలా బిళ్లల ప్రదర్శన కూడా నిర్వహిస్తారు. ఇక గోష్టులు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడోత్సవాలు కూడా ఏర్పాటు చేసుకుంటారు.

వాట్సాప్‌లు, ఇంటర్నెట్‌లు, ఈబ్యాకింగ్ వంటి ఎన్ని సౌకర్యాలు వచ్చినా తపాలా శాఖలు తమదైన స్థానాన్ని ఇంకా నిలబెట్టుకుంటూనే ఉన్నాయి. ప్రపంచ జనాభాలో 28 శాతం పెద్దల ఆర్థిక లావాదేవీలు తపాలా శాఖ ద్వారానే జరుగుతున్నాయి.

ప్రపంచ పార్సిల్ బట్వాడాలో కూడా తపాలా శాఖది గణనీయమైన స్థానమే. 2018 సంవత్సరంలో ప్రపంచ దేశాలలోని తపాలా విభాగాలు 450 మిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన బట్వాడాలు అందించగా, 2020 సంవత్సరానికి అది 500 బిలియన్ డాలర్లకు పెరిగింది.

ప్రపంచంలోని 53 శాతం తపాలా కార్యాలయాలు బీమా సౌకర్యం కల్పిస్తున్నవే. ఇంకా, తక్కువ ఆదాయం కలిగిన వారి వెసులుబాటు కోసం ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నాయి.

తపాలా శాఖలకి ప్రపంచ వ్యాప్తంగా ఉత్తరాలు, బంగీలు అందచేయడంలో ఎనలేని కీర్తిప్రతిష్టలు ఉన్నాయి. అందుకు కారణం తపాలా శాఖలకు ప్రపంచ వ్యాప్తంగా 6,50,000 కార్యాలయాలు ఉన్నాయి. 53 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. చాలా దేశాలలో ప్రభుత్వాల నుంచి చట్టబద్ధమైన మద్దతు ఉంది.

**మనం ఏం చేయాలి?**

ఇష్టమైన వారు ఈ విధంగా తపాలా శాఖ పట్ల, పోస్ట్‌మెన్ లేదా మెయిల్ మెన్‌ను ఈ విధంగా గౌరవించుకోవచ్చునని యూనివర్సల్ పోస్టల్ యూనియన్ కొన్ని సూచనలు చేసింది.

పోస్ట్‌మెన్ సాధకబాధకాల గురించి ఒక మాట అడగడం.

ఆయన లేదా ఆమె సేవలతో పాటు, వారి సహోద్యోగుల గురించి చిన్నమాట!

మనం పోస్ట్‌మెన్ సేవలను ఎంత గౌరవిస్తున్నాం! విలువ ఇస్తున్నాం!

ఇవి వారి ఎదుట వ్యక్తం చేయండి!

ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా ఆ శాఖ ఉద్యోగులకు జాగృతి శుభాకాంక్షలు తెలియచేస్తున్నది.

***పత్రికను ఎంతో నిజాయతీతో చందాదారులకు చేరుస్తున్న ప్రతి తపాలా ఉద్యోగికి జాగృతి ధన్యవాదాలు చెబుతున్నది.*** ★

# 'భారతమాతకు జై' నినాదం సమ

'భా'రతమాతకు జై' అన్న నినాదంలోని తత్వం ఏమిటి? తాజాగా కర్ణాటక హైకోర్టు చెప్పింది ఆలకిస్తే అది బాగా అర్థమవుతుంది. అలాగే హైకోర్టు ఇలాంటి వివరణ ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో కూడా గమనించాలి. బహుశా తరువాత సిగ్గ పడాలి. కనీసం కాంగ్రెస్‌వాళ్లు తలదించుకోవాలి. ఇదీ కోర్టువారి నిర్వచనం– 'భారతమాతకు జై అన్న నినాదం సామరస్యాన్ని పెంచేది మాత్రమే. ఆ నినాదం వైరుధ్యాలకు దారి తీసేది కాదు'. భారతమాతకు జై అని నినదించి, ముస్లిం మతోన్మాద గూండాల చేతిలో కత్తిపోట్లకు, గాయాలకు గురైన ఒక బృందం మీద కర్ణాటక పోలీసులు పెట్టిన కేసు విచారణకు వచ్చినప్పుడు హైకోర్టు ఆ విధంగా స్పందించింది. సురేశ్‌కుమార్, ఎం. వినయ్‌కుమార్, సుభాశ్, రంజన్, ధనుంజయ్ అనే ఐదుగురు దాఖలు చేసిన వ్యాజ్యం మీద జస్టిస్ ఎం. నాగప్రసూన ఈ వివరణ ఇచ్చారు. ఇంతకీ జరిగింది ఏమిటి?

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన జూన్ 9, 2024న పిటిషనర్లు ఆ సంబరాలలో పాల్గొని తిరిగి వస్తున్నారు. బొల్యార్ గ్రామంలోని (ఉల్లాల్ తాలూకా) సమాధాన్ బార్ సమీపంలోకి వచ్చేసరికి వారి మీద దాదాపు 25 మంది దాడికి దిగారు. ఈ ఐదుగురు చేసిన నేరం ఒకటే– భారతమాతకు జై అంటూ నినాదాలు ఇవ్వడమే. వీరిలో సురేశ్‌ను ఆ దుండగులలో ఒకడు పొట్టలో కత్తితో పొడిచాడు. నందకుమార్‌ను కూడా వీపు మీద కత్తితో గాయపరిచారు. ఆ రాత్రి 11

# ఆక్రమిత కశ్మీర్‌ను లాగేసుకుంటారేమో!

**అ**ధీనరేఖను దాటి, పాక్ అధీనంలో ఉన్న కశ్మీర్ భాగాన్ని వశం చేసుకుంటామన్న తీరులో భారత్ సంకేతాలు ఇస్తున్నదని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీష్ మళ్లీ ఐక్య రాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గగ్గోలు పెట్టాడు. సెప్టెంబర్ 27న ఆయన అక్కడ మాట్లాడాడు. పాకిస్తాన్ పాచిపాట సంగతి అలా ఉంచితే, కశ్మీర్ విషయంలో ఆ దేశానికి కొమ్ము కాస్తున్న టర్కీ ఇప్పుడు మొహం చాటేసినట్టే కనిపిస్తున్నది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో టర్కీ లేదా తుర్కియే అధ్యక్షుడు ఎర్డాగన్ మాట్లాడాడు. అయితే పూర్వం వలే కశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌కు వత్తాసు పలకలేదు. అసలు కశ్మీర్ అంశమే లేవనెత్తలేదు.

భారత్ తన సైనిక సంపత్తిని విశేషంగా పెంచుకుంటున్నదని పాక్ ప్రధాని షెహబాజ్ ఆరోపించాడు. అంతేనా! 2019లో రద్దు చేసిన 370 అధికరణాన్ని (కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చేది) పునరుద్ధరించాలని ఉచిత సలహా కూడా పడేశాడు. పాలస్తీనా ప్రజల మాదిరిగానే కశ్మీరీలు కూడా తమ స్వేచ్ఛ కోసం, స్వయం నిర్ణయాధికారం కోసం శతాబ్ద కాలంగా పోరాడుతున్నారని పెద్ద అబద్ధాన్ని అంతర్జాతీయ వేదిక మీద చెప్పాడు. భారత్‌లో అమలవుతున్న హిందూ ఆధిపత్య ధోరణితో ముస్లిం వ్యతిరేకత తీవ్రంగా

పెరిగిపోయిందని కూడా ఇంకో అబద్ధాన్ని పంచాడు. భారత్‌లో ఉన్న 20 కోట్ల ముస్లింలను అణచివేయాలని, ఆ దేశంలో ఉన్న ముస్లిం వారసత్వాన్ని తుడిచి పెట్టేయాలని ప్రయత్నం జరుగుతున్నదని కూడా అన్నాడు. వీటన్నిటి కంటే కలవర పరిచే అంశం, భారత్ గణనీయంగా పెంచుకుంటున్న సైనిక సామర్థ్యమని, దానిని పాకిస్తాన్ కోసం మోహరించారని పాక్ ప్రధాని వ్యాఖ్యానించాడు.

తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగన్ విషయానికి వద్దాం. ఆయన తన ప్రసంగంలో కశ్మీర్ విషయం ప్రస్తావించలేదు. ఇది భారత దౌత్య విజయంగా అంతర్జాతీయ నిపుణులు పేర్కొన్నారు. ఎర్డొగన్ తన ప్రసంగంలో ప్రస్తావించనంత మాత్రాన ఆ దేశం ఈ అంశంలో మనసు మార్చుకుందని అర్థం కాదని పాకిస్తాన్ భాష్యం చెప్పింది. పాశ్చాత్య దేశాల కూటములకు అతీతంగా ఆవిర్భవిస్తున్న బ్రిక్స్‌లో తర్కుయే సభ్యత్వం తీసుకోవాలని అనుకుంటున్న నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. నిజానికి ఫిబ్రవరిలో జరిగిన జనరల్ అసెంబ్లీ సమావేశంలో కూడా కశ్మీర్ అంశంలో తుర్కియే పాకిస్తాన్‌కు అనుకూలంగానే మాట్లాడింది. దానికి యూఎన్ మానవ హక్కుల సమితి 55వ సమావేశంలో భారత్ చెంప పగిలే రీతిలో సమాధానం ఇచ్చింది. బ్రిక్స్‌లో చేరాలన్న తుర్కియే అభిమతం గురించి ఎర్డొగన్ పలుమార్లు వ్యక్తం చేశారని, తమ అభ్యర్థనకు దాదాపు ఆమోదముద్ర కూడా పడిందని ఆ దేశ ప్రధాన రాజకీయ పక్షం ఏకే పార్టీ అధికార ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా దేశాల వేదికగా ఉన్న బ్రిక్స్‌లో ఈ సంవత్సరం ఇరాన్, ఈజిప్ట్, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేరాయి. ఇంకా చిత్రమైన విషయం– ఈ సమావేశాలకు ముందు ఎర్డొగన్‌ను కలుసుకున్న షెహబాజ్ కూడా ఆయన దగ్గర కశ్మీర్ అంశం తీసుకురాలేదు. పాలస్తీనా, ఇజ్రాయెల్ సమస్య గాజా గురించే మాట్లాడాడు. ఎర్డొగన్ 2019 నుంచి అదే పనిగా కశ్మీర్ అంశం గురించి పాక్‌కు అనుకూలంగా మాట్లాడుతూనే ఉన్నాడు. ఇప్పుడు తన వైఖరిలో మార్పు కనపించడం పెద్ద పరిణామమని విశ్లేషకుల అంచనా. కశ్మీర్ విషయంలో తను నమ్ముకున్న తుర్కియే కూడా మొండిచేయి చూపడంతో పాకిస్తాన్ కంగు తిన్నది. ★

# రసతను పెంచేదే!

గంటలకు పోలీసులకు వీరు ఫిర్యాదు చేశారు. కేసు నమోదైన తరువాత ఫిర్యాదును రిజిస్టర్ చేశారు. అయితే మరుసటి రోజు మరొక ఫిర్యాదు నమోదైంది. దీనిని పీకే అబ్దుల్లా అనేవాడు చేశాడు. మొహియుద్దీన్ జుమా మసీదు వద్ద (బొల్యార్) తనను ఆ ఐదుగురు బెదిరించారని అతడి ఫిర్యాదు. ఈ దేశం విడిచిపోవాలని ఆదేశించారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఆ ఐదుగురి మీద 153ఏ సెక్షన్ కింద నమోదు చేయడం ఆ సెక్షన్‌ను దారుణంగా దుర్వినియోగం చేయడమేనని జస్టిస్ నాగప్రసూన తీర్పు చెప్పారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించడానికి ప్రయత్నించిన వారి మీద నమోదు చేస్తారు. అయితే భారతమాతకు జై అన్న నినాదం వైరుధ్యాలను పెంచదనీ, సామరస్యాన్ని పంచుతుందని న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ★

# ఎన్నికల తరువాత ఆక్రమిత కశ్మీర్ మనదే!

జమ్ముకశ్మీర్‌లో ఎన్నికలు పూర్తయ్యి, బీజేపీ అధికారంలోకి వచ్చాక ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమవుతుందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. కశ్మీర్‌లోని ఆర్ఎస్ పురా ప్రాంతంలో సెప్టెంబర్ 26న యోగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 370 అధికరణాన్ని రద్దుచేసిన తరువాత రాష్ట్రంలో ఎలాంటి పండుగ వాతావరణం నెలకొన్నదో అంతా చూశారని ఆయన చెప్పారు. అదే సమయంలో పాకిస్తాన్ కూడా పతనమవుతుందని అన్నారు. పాకిస్తాన్ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోలేకపోయిందనీ, కిలో గోధుమ పిండి రూ. 500 అమ్ముతున్నారని యోగి విమర్శిం చారు. అదే భారతదేశంలో నరేంద్ర మోదీ 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నారని తెలియచేశారు. పాకిస్తాన్ మానవాళి పట్ల ఒక క్యాన్సర్ వంటిదని యోగి విమర్శించారు. ★

# వక్ఫ్ బోర్డు మీద గెలిచిన ఝాన్సీ రాణి

**18**57 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో ఈస్టిండియా కంపెనీ ఝాన్సీ లక్ష్మీబాయిని ఓడించి, యుద్ధంలోనే చంపింది. కానీ 2024లో ఆ మహా యోధురాలి విగ్రహం వక్ఫ్‌బోర్డును న్యాయపోరాటంలో ఓడించి దేశానికి కొత్త స్ఫూర్తిని ఇచ్చింది. అదెలా జరిగింది? కొన్ని ముస్లిం సంఘాలలో రోజు రోజుకీ మతోన్మాదం వెర్రితలలు వేస్తున్నది. నిజం చెప్పాలంటే పెట్రేగిపోతోంది. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో హిందువులు, ముస్లింలు కలసి పోరాడారు. విప్లవకారులు ఆఖరి మొగల్ చక్రవర్తి బహుదుర్ షా జఫార్‌ను విప్లవ నాయకునిగా ప్రకటించారు. నానాసాహెబ్, తాత్యాతోపే, ఝాన్సీ లక్ష్మీబాయి, రాజా కున్వార్‌సింగ్ వంటివారు ఆ విధంగా చరిత్రకు ఎక్కారు. కానీ ఇప్పుడు ఏమైంది? ఢిల్లీలోని షాహీ ఈద్గా పార్కులో ఆవిష్కరించదలచిన ఝాన్సీ లక్ష్మీబాయి విగ్రహ ప్రతిష్ఠ జరగకుండా ఆపవలసిందంటూ ఢిల్లీ షాహీ ఈద్గా మేనేజింగ్ కమిటీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిమీద గట్టిగానే చీవాట్లు పెడుతూ సెప్టెంబర్ 25వ తేదీన కోర్టు తీర్పు వెలువరించింది. కమిటీ పిటిషన్ కొట్టివేస్తూ, చరిత్రను మతాల ఆధారంగా చూడకూడదని గడ్డి పెట్టింది. కులమతాలకు అతీతంగా అంతా గౌరవించే జాతీయ నాయకురాలు రాణీ లక్ష్మీబాయి అని కోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ద్వారా మతోన్మాద క్రీడకు తెగించడం సరికాదని కూడా హెచ్చరించింది. నిజానికి షాహీ ఈద్గా కమిటి వేసిన పిటిషన్‌ను ఇదివరకే హైకోర్టు కొట్టివేసింది.అయినా మళ్లీ మరొక ధర్మాసనానికి అప్పీలు చేసింది.

ఈద్గా కేసు విభజనకు దారి తీసేదని, పైగా కోర్టు సమయాన్ని వృథా చేసిందని విమర్శించింది. మొదటి ఒకే న్యాయమూర్తి ఉన్న ధర్మాసనం ఇచ్చిన తీర్పును విమర్శిస్తూ ఈద్గా కమిటీ, న్యాయమూర్తి న్యాయబద్ధంగా వ్యవహరించలేదని వ్యాఖ్యానించినందుకు కూడా న్యాయమూర్తి కమిటీని దుయ్యబట్టారు. మోతీఖాన్ ప్రాంతంలో ఉన్న (ఢిల్లీలో) ఉన్న సదర్ బజార్ ప్రాంతంలోని విగ్రహం పెట్టదలచిన ప్రదేశం వక్ఫ్‌కు చెందుతుందని పిటిషన్‌లో కమిటీ పేర్కొన్నది. కాబట్టి ఆ ప్రాంతంలో, ఆ పార్కులో ఎవరి విగ్రహాలు ప్రతిష్ఠించకుండా సంయమనం పాటించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కమిటీ కోరింది. నిజానికి దేశ రాజధానిలోని రాణీ లక్ష్మీబాయి మర్గ్‌ను వెడల్పు చేసే క్రమంలో ఆ స్వాతంత్ర్య సమరయోధురాలి విగ్రహాన్ని వేరొక చోటికి తరలించవలసి వచ్చింది. ఆ క్రమంలోనే విగ్రహాన్ని ఈద్గా పార్కులో ప్రతిష్ఠించాలని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది. ఇంత జరిగాక ఈద్గా కమిటీ కోర్టుకు వ్యాజ్యాన్ని ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరింది. ఇలాంటి సమాజ ఆగ్రహానికి గురి అయ్యే, సమయం వృథా చేసే వాదనలు కోర్టుకు తెచ్చినందుకు మొదట క్షమాపణ చెప్పి వ్యాజ్యం ఉపసంహా రించుకోవచ్చునని కోర్టు చెప్పింది. ఈ వివాదమంతా త్వరలో జరగబోయే ఎన్నికలలో మైనారిటీ ఓట్ల కోసం ఆప్ సృష్టించినదేనని బీజేపీ ఢిల్లీ శాఖ అధ్యక్షుడు సచిదేవ్ ఆరోపించారు. కాబట్టి వక్ఫ్‌బోర్డు తమవని ప్రకటించుకున్న భూములలో, ప్రాంతాలలో జాతీయ నాయకుల విగ్రహాలు కూడా ఉండకూడదన్నమాట. అంటే వక్ఫ్ చట్టాన్ని సవరించడం కాదు, యమునలో నిమజ్జనం చేయవలసిన అవసరమే ఎక్కువ. ★

కథ

# మన ఇంటి పా

"నువ్వు ఎంత చెప్పినా సరే, నేను సమాధానపడలేకపోతున్నాను వల్లీ! సహజంగా మనిద్దరి మధ్యా జరిగే రొమాన్స్ బిడ్డగా పుట్టడం వేరు... ఇది వేరు. నువ్వు నెల తప్పిన మరుక్షణం నుంచీ మనిద్దరం పుట్టబోయే బిడ్డ గురించి మాట్లాడుకోవడం, ఆ పసిగుడ్డుని ప్రేమించడం... ఆ కలలూ, ఊహలూ, ప్రేమా ఎంత అద్భుతంగా ఉంటాయో కాస్త ఊహించు. నువ్వు చెప్పిన పద్ధతిలో అంతా యాంత్రికమే! ఏ జొమాటో లోనో ఆర్డరిచ్చి వచ్చిందాన్ని నోరు మూసుకు తినడం ఎలాగో ఇదీ అలాగే."

శరత్ మాట్లాడుతూ ఉండగానే, "అబ్బా శరత్.." అంటూ ప్రవల్లిక అడ్డు తగిలింది.

"ఇప్పటికి లక్షసార్లు చెప్పాను... నేను కడుపుతో ఉండటం.. పొట్ట కోయించుకోవడం.. ఆ ప్రసక్తే లేదు! నాకు ఉద్యోగంలో ఎదుగుదల చాలా ముఖ్యం. కడుపుతో ఉండటమంటే నా కెరీర్ నుంచి విడి పోవడమే. అసలు పిల్లల్ని పెంచడానికే నేను సిద్ధంగా లేను. ఒకవైపు జనాభా పెరుగుదల ఇంత దారుణంగా ఉంటే మరోవైపు నీలాంటి చదువుకున్నవాళ్లు కూడా పిల్లలో పిల్లలో అని దేవులాడ్డం చూస్తే నాకు ఒళ్లు మండుతోంది! అయినా నీ మీద ప్రేమ కొద్దీ సరే అన్నాను. నీకు పిల్ల కావాలంటే నేను చెప్పినదానికి ఒప్పుకో! లేదంటే పిల్లల సంగతి వదిలేసి నన్ను హాయిగా బతకనీ!"

గుక్క తిప్పుకోకుండా భార్య మాట్లాడిన దానికి జవాబు చెప్పే ఓపిక శరత్‌కి లేకపోయింది. ఇప్పటికే ఆమెతో వాదించీ వాదించీ అతడు మానసికంగా చాలా అలసిపోయి ఉన్నాడు. మాతృత్వం కోసం తపించే ఆడవాళ్లే తెలుసు గానీ ఇలా పిల్లలు వద్దు అనే ఆడదాన్ని అతను ఇప్పటి వరకు చూడలేదు. పెళ్లయి రెండేళ్లయిందని, పిల్లలు కావాలంటూ తను పట్టుబట్టినప్పుడు భార్య నోటి నుంచి "అయితే సరోగసికి వెళ్లు" అన్న మాట రాగానే అతనికి షాక్ తగిలినట్టయింది. అప్పటి నుంచీ ఆమెకి నచ్చ జెబుతూనే ఉన్నాడు. అయినా ఆమెలో కించిత్తూ మార్పు లేదు.

ఇంట్లో వంట చెయ్యకుండా బయటి నుంచి ఆహారాన్ని తెచ్చుకు తింటూ ఉంటే, క్రమేపీ కుటుంబ వ్యవస్థ అంతరించిపోతుందని నలభయ్ ఏళ్ల కిందటే అమెరికన్ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. అయినా ఎవరూ వినలేదు. కుటుంబం కోసం పాకులాడనూ లేదు. ఇప్పుడు ఆ సంస్కృతి భారతదేశంలోనూ వేళ్లూను కుంది. రకరకాల కారణాలతో డైవోర్సుల సంఖ్య కూడా నానాటికీ పెరుగుతోంది. ఇంక ఆడవాళ్లు పిల్లల్ని కనడం కూడా మానేస్తే... భవిష్యత్తు ఉహించడానికే భయం వేసింది శరత్‌కి.

* * *

"సరోగసీకి వెళదామన్నావుట?!" కూతుర్ని అడిగింది జానకి.

ఇంటర్మీడియట్ అవగానే పెళ్లి చేసేశారు జానకికి. భర్తనీ, అత్తమామల్నీ ఒప్పించి, నెమ్మదిగా ఒక్కో మెట్టూ ఎక్కుతూ, ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ తీసుకుంది. బిజినెస్ స్కూల్లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నా నూటికి నూరుపాళ్లూ సంప్రదాయ గృహిణిలా ప్రవర్తించే తల్లిని చూస్తే ప్రవల్లికకి కాస్త బెదురే. చెప్పా పెట్టకుండా తల్లి రావడంతో అనుమానం కూడా కలిగింది.

అనుకున్నట్టే తల్లి సరోగసీ గురించి అడుగు తోంది. ముందు కాస్త తడబడినా ధ్కైర్యం తెచ్చుకుంది ప్రవల్లిక.

"అవును. నాకసలు పిల్లల్ని కనడం, పెంచడం రెండూ ఇష్టం లేదు!"

"ఎందువల్ల?!"

శరత్‌కి చెప్పిన జవాబే తల్లికీ చెప్పింది.

కూతురు చెప్పిందంతా సావకాశంగా వింది జానకి. తర్వాత, "సరే, అయితే. సరొగేట్ మదర్‌గా

# దరింటి పువ్వు

బి.ఎల్. గాయత్రి

నేనే ఉంటాను!" అంది మామూలుగా

ఈసారి షాక్ ప్రవల్లికకి తగిలింది. "నువ్వా" అంది దిగ్భ్రాంతితో

"అవును. నేనే. ఏం.. నేను ఆరోగ్యంగా ఉన్నాను. వయసు కూడా తక్కువే.. నలభయ్ ఏడు. విదేశాల్లో ఎక్కడో బిడ్డల్ని కనలేని కూతురి కోసం తల్లి సరొగేట్‌గా వ్యవహరించిందని పేపర్లో చదవలేదా నువ్వు?!" జానకి మాటలు మామూలుగా ఉన్నాయి.

"ఎక్కడో ఎవరో ఏదో చేశారని మనం కూడా అదే చేస్తామా..." కోపం దాచుకోలేకపోయింది ప్రవల్లిక

"నువ్వు చేస్తున్నది అదేగా. నువ్వు కోరుకుంటున్న సరోగసీ భారతీయ సంస్కృతిలో లేదు. నలభయ్ ఏడేళ్ల కిందట అమెరికాలో పుట్టింది. భారతీయులు రక్తసంబంధానికిచ్చే విలువ మరి దేనికీ ఇవ్వరు. పిల్లలు పుట్టకపోతే ఏ అన్న దమ్ముడి సంతానాన్నో తెచ్చి పెంచుకుంటారు గాని, పరాయి బిడ్డని కూడా సాధ్యమైనంత వరకూ తెచ్చుకోరు. డబ్బులిచ్చి గర్భాన్ని అద్దెకు అసలు తీసుకోరు. పునర్జన్మని పూర్తిగా విశ్వసించే భారతీయులు, చచ్చిపోయిన పెద్దలే మళ్లీ తమ వంశంలో పుడతారని నమ్ముతారు. జీన్స్‌కి నూటికి నూరుపాళ్లూ విలువ ఇస్తారు. నువ్వు పిండాన్ని మరో గర్భంలో ప్రవేశపెట్టినంత మాత్రాన, ఆ మనిషి రక్తం కలవకుండా పోతుందా?! ఆ మనిషి పోలికలు, బుద్ధులు కొన్నయినా రాకుండా పోతాయా?!"

"అయితే...?! అందుకని అల్లుడి స్పెర్మ్‌ని నీలో పెట్టుకుంటానని చెప్పడానికి సిగ్గు లేదూ?!" ఉక్రోషంతో పూర్తిగా తెగించింది ప్రవల్లిక

జానకి నవ్వింది. "ఇలా అడుగుతున్నావంటే నీలో భారతీయత పూర్తిగా చచ్చిపోలేదన్నమాట. ఒక్క భారతీయులకే ఇటువంటి భావోద్వేగం ఉంటుంది. మిగతా ప్రపంచదేశాలన్నీ కేవలం పని జరగడం గురించే ఆలోచిస్తాయి."

తల్లి మాటకి ప్రవల్లిక జవాబు చెప్పలేక పోయింది.

"చూడు, మనం చదువుకుని ఉద్యోగాలు చేస్తున్నంత మాత్రాన, ప్రకృతికి ఎదురు తిరిగేంత గొప్పవాళ్లం కానక్కర్లేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మహిళా పారిశ్రామికవేత్తలంతా నవమాసాలూ మోసి బిడ్డల్ని కని, మాతృత్వపు మాధుర్యాన్ని మనసారా అనుభవించిన వాళ్లే. కెరీర్ సాకుతో పిల్లల్ని కనడానికి వ్యతిరేకిస్తున్నది నిజానికి బాధ్యతల నుంచి పారి పోవడానికే. పొద్దున్నే నిద్ర లేచి వంట చేసి, పిల్లల్ని చూసుకుంటూ ఉద్యోగం చేసేంత ఓపిక నీకు లేదు. తీరిగ్గా ఏ ఎనిమిదికో లేచి, జొమాటోలో ఆర్డర్ చేసుకుని...ఈ రకమైన స్వేచ్ఛా జీవితానికి అలవాటు పడ్డావు. మితి మీరిన స్వేచ్ఛ వ్యక్తినీ, సమాజాన్నీ ఒక్కలాగే దెబ్బతీస్తుంది. ఒక్కసారి కళ్లు తెరిచి నీ సహ్యోగుల్ని చూడు. వాళ్లలో ఎందరు పిల్లల్ని కని పెంచుకుంటూ ఉద్యోగం చేస్తున్నారో గమనించు." అంటూ ఒక్కక్షణం ఆగింది జానకి.

"అయినా ఇలాంటి మాటల వల్ల నీలో మార్పు రాదు. నీకు చెప్పీ చెప్పీ విసిగెత్తిపోయే శరత్ మా దగ్గరకి వచ్చాడు. ఇప్పుడు అసలు విషయం విను. శరత్ నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు. నువ్వు వారానికి నాలుగు రోజులు వంట చెయ్యకపోయినా, చదువు రాని పల్లెటూరి వాళ్లంటూ అతని తల్లి దండ్రుల్ని చిన్నచూపు చూసినా కూడా భరించాడు. కానీ, పిల్లల కోసం సహజ మార్గాన్ని వదిలేసి పక్కదారులు పట్టడం మాత్రం శరత్‌కి ససేమిరా ఇష్టం లేదు. అలాగే నిన్ను వదులుకోవడానికీ అతను సిద్ధంగా లేడు. అందుకే నీకు కొంత గడువి వ్వాలని నిశ్చయించుకున్నాడు. ఆ గడువు లోపల కూడా నీ నిర్ణయం మారకపోతే ఇంక విడాకులే గతి!"

"ఏమిటీ..." ప్రవల్లిక ఎగిరిపడిరది.

"పిల్లల్ని కననంత మాత్రాన ప్రేమించి పెళ్లాడినదాన్ని వదిలేస్తాడా...అంత మూర్ఖుడన్న నీ అల్లుడు!"

"మూర్ఖత్వం అతనిదో నీదో నెమ్మదిగా నీకే తెలుస్తుంది. నీకే గనుక పిల్లలు పుట్టరు అని డాక్టర్ చెబితే, నిన్ను మరింత అపురూపంగా చూసుకుని ఉండేవాడు శరత్. కాని పిల్లలే వద్దు అంటున్న నీ మనస్తత్వాన్ని అతను భరించలేకపోతున్నాడు. ఏడాది వరకూ అతను ఇక్కడి ఆఫీసుకి రాడు. ఫోన్‌లో కూడా దొరకడు. ఇదిగో ఇది నీకివ్వమన్నాడు!" పర్సులోంచి చిన్న కాగితం తీసి ఇచ్చింది జానకి.

కోపంతోనూ బాధతోనూ కంపించిపోతూ కాగితం మడత విప్పింది ప్రవల్లిక. "ప్రేమించే హృదయం మాతృత్వాన్ని ఎప్పుడూ వద్దనుకోదు వల్లీ! పుట్టింట్లోనూ అత్తింట్లోనూ కూడా నీ వెనకపడేవాళ్ల వల్ల నీలో నియంతృత్వం పెరిగింది. ప్రేమించే వాళ్లకి తిరిగి ప్రేమను అందించడానికి బదులు, నిర్లక్ష్యాన్ని అందిస్తు న్నావు. కొన్నాళ్లపాటు ఒక్కర్తివీ ఉంటే ప్రేమ విలువ నీకే తెలుస్తుంది. నిన్ను అమ్మా అని పిలుస్తూ హత్తుకుపోయే పాపాయి కోసం నువ్వే పాకులాడ తావు! ఆ రోజు రావాలన్నదే నా కోరిక. నిన్ను శాశ్వతంగా దక్కించుకోవడం కోసమే తాత్కాలికంగా వదిలి వెళుతున్నాను. ఎప్పటికీ నీవాడిగానే ఉండాలను కునే... శరత్"

ప్రవల్లికకి ఒక్కసారిగా రోషం, ఆవేశం ముంచు కొచ్చాయి. పొమ్మను... ఎవ్వరూ అక్కర్లేదు తనకి. తనొక్కర్తీ హేపీగా బతకగలదు!!

* * *

వారం రోజులు గడిచాయి. పిచ్చెక్కినట్టే ఉంది ప్రవల్లికకి. తన జీవితంలో శరత్ ఎంత గాఢంగా అల్లుకుపోయి ఉన్నాడో క్షణక్షణమూ తెలిసొస్తోంది. తనెప్పుడూ పొద్దున్నే లేవలేదు. ఆకలి వేసినప్పుడు తప్ప తనకసలు వంటిల్లే గుర్తు రాదు. పొద్దున్నే లేచి, "ఇవాళ ఫలానా వండుకుందాం పద" అంటూ తనని వంటింట్లోకి నడిపించి, తను పని చేస్తూ తన చేత కూడా చేయించేవాడు శరత్. క్షణాల మీద రుచికర మైన భోజనం తయారయేది. ఇద్దరూ హాయిగా తినేవారు. ఇప్పుడు కడుపులో ఆకలి దహించుకు పోతూ ఉంటే, వంట ప్రాముఖ్యత తెలిసొస్తోంది.

అపరిచితులతో కూడా స్నేహంగా మాట్లాడే మనిషి శరత్. ఆ స్నేహతత్త్వం అతని మొహంలో తెలిసేది కాబోలు..పసిపిల్లలంతా అతన్ని చూస్తూనే బోసి నవ్వులు నవ్వేవారు. చంటిపిల్లలు కనిపించడం ఆలస్యం, శరత్ చేతులు జాపి వాళ్లని ఎత్తుకుని ముద్దులాడేవాడు. తననీ ఎత్తుకోమనేవాడు. తను ఎప్పుడైనా చేతులు జాపినా..అదేం విచిత్రమో గాని ఆ పసివాళ్లు శరత్‌ని వదిలి తన దగ్గరకి వచ్చేవాళ్లు కాదు. బహుశా తన హృదయకాఠిన్యం వాళ్ల మనసులకి తెలిసేదేమో!

ప్రవల్లికకి నెమ్మదిగా తనలోని లోపాలు తెలిసి రాసాగాయి. తనకి చిన్నప్పటినుంచీ బద్ధకం ఎక్కువ. ఇంట్లో పని ఎప్పుడూ చెయ్యలేదు. తల్లి తనని దెబ్బలాడినా లొంగలేదు. ఇంట్లో తనొక్కర్తే. బాధ్యతలు లేవు. పెళ్లయ్యాక శరత్ తనని అమ్మలాగే ఆదరించాడు. అత్తగారు కూడా తనని ఎప్పుడూ ఏమీ అనలేదు. వచ్చినప్పుడల్లా రెండు పూటలా రుచి రుచిగా వండిపెట్టేది. ఇంతమంది తన చుట్టూ

కోటగోడల్లా నిలబడి తనని సుఖపెడుతూ ఉంటే తనకి వాళ్ల విలువ తెలియలేదు. ఒక బిడ్డని కని, తను కూడా ఆ వంశాంకురాన్ని సాకి, ప్రేమ నందించాలన్న ఆలోచన రాలేదు. చదువులో ర్యాంకులు తెచ్చుకుని, లక్షల ప్యాకేజీతో ఉద్యోగం చేయడం వల్ల తనంత గొప్పది లేదని మిడిసిపడింది. నిజానికి తెల్లవారి లేస్తే ఏం చెయ్యాలో తనకి తెలీదు. మొద్దుపిల్ల అఆలు దిద్దుతున్నట్టు తడబడుతూ వంటింట్లోకి వెళ్లి, ఏం చేయాలా అని గంట ఆలోచించే సరికి ఆఫీసు వేళయిపోతోంది. ఈ పనులన్నీ తను క్రమేపీ నేర్చుకోవచ్చు గాక... కాని తనని ప్రేమించేదెవరు? ఎంత అలిసిపోయినా శరత్ సాన్నిధ్యం, అతని వెచ్చని కౌగిలి తనకు హాయినిచ్చేవి. ఇప్పుడు బతుకులో ఆ వెచ్చదనం ఏదీ?

గొప్పగొప్ప మహిళా పారిశ్రామికవేత్తలంతా తమ తమ పిల్లల గురించి గర్వంగా చెప్పుకుంటున్న మాటలన్నీ ఇన్నాళ్లూ తనెందుకు వినలేదో...ఇప్పుడు టీవీలోనూ పేపర్లలోనూ ఎక్కడ చూసినా అవే! ప్రపంచమంతా తల్లీపిల్లల అనుబంధాన్ని తనకి విశ్వరూపంలో ప్రదర్శిస్తున్నట్టుంది.

ఆ రోజు ప్రవల్లిక ఆఫీసుకి వెళ్లేసరికి ఆఫీసంతా రంగు రంగుల తోరణాల తోనూ, బెలూన్లతోనూ అలంకరించి ఉంది. ఆడా మగా అందరూ బాగా తయారై వచ్చారు. ఆశ్చర్యపోతూ చూసిన ప్రవల్లికకి ప్రతి ఉద్యోగి పక్కనా వాళ్ల పిల్లలు కనబడి, ఆ రోజు ఫన్ అండ్ ఫ్రొలిక్ డే కదా అని గుర్తొచ్చింది. ప్రవల్లిక పని చేస్తున్న కంపెనీ ఏడాదికోసారి ఆ వేడుక నిర్వహిస్తుంది. ఆ రోజు ఉద్యోగులంతా తమ పిల్లల్ని తీసుకొస్తారు. కంపెనీ పిల్లలందరికీ ఏవో చిన్న చిన్న బహుమతులిస్తుంది. ఆఫీసులో అల్లిబిల్లిగా తిరుగుతున్న చిన్నపిల్లల్ని, తల్లుల చంకల్లోంచి బోసినవ్వులు నవ్వుతున్న పసివాళ్లనీ కుతూహలంగా చూడటం ప్రారంభించింది ప్రవల్లిక.

ప్రతి వాళ్లూ తమ పిల్లల్ని సగర్వంగా చూపిస్తున్నారు. "మా యువరాణి" "మా బాస్.." లాంటి మాటలతో ఆఫీసు మారుమోగుతోంది.

ఎప్పుడూ మొహం ముడుచుకుని ఉండే టీమ్ లీడ్ నలభయ్ ఏళ్ల భారతి, తన రెండేళ్ల కొడుకుని చంకనేసుకుని అందరికీ చూపిస్తూ, "మా పెళ్లయిన పన్నెండేళ్లకి పుట్టాడు వీడు. అప్పటిదాకా పిల్లల కోసం ఎన్ని పూజలు చేశామో ఇద్దరం. వీళ్ల నాన్నకి అపురూపాల బిడ్డ. వీడు కాస్త కుయ్ అంటే చాలు... నన్ను తన్నడానికొస్తాడాయన" అని నవ్వుతూ చెబుతోంది. "నాకు వీణ్ణి వదిలేసి ఆఫీసుకి రావాలని పించదస్సలు. వచ్చిన దగ్గర్నించీ ఎంత తొందరగా వెళ్లిపోదామా అనే ఉంటుంది. అసలు ఉద్యోగం మానేద్దామా అనే ఆలోచిస్తున్నాను" అని ఆవిడ చెబుతూ ఉంటే, "అందుకే కాబోలు ఎప్పుడు చూసినా మొహం ముడుచుకుని ఉంటుంది" అనుకున్నారు అందరూ.

ప్రవల్లికతో చనువుగా ఉండే శైలజ తన ఎనిమిది నెలల పాపని తీసుకుని వచ్చింది. శైలజకి పెళ్లయి ఏడాదిన్నర అయిందంతే.

**"మనింట్లో ఒక బుల్లి మొక్క ఉందనుకో. దాని చిగురాకుల మధ్య చిట్టి మొగ్గ కనిపిస్తే నీకు ఎంత ఆనందంగా ఉంటుంది?! ఎప్పుడెప్పుడు ఆ మొగ్గ వికసిస్తుందా అని ఆ మొక్క చుట్టే తిరుగుతావు. పువ్వు బాగా పెద్దదిగా అందంగా ఎదగాలని ఏవేవో ఎరువులు వేస్తావు. ఆ మొగ్గ పువ్వుగా వికసించిన రోజున నీకు కలిగే ఆనందానికి సాటి ఏదైనా ఉందా?! అదే బజారులో కొన్న పువ్వు అయితే ఈ ఆనందాలన్నీ ఉంటాయా...మన ఇంటి పొదరింటి పువ్వుకీ బజారు పువ్వుకీ అదీ తేడా!!"**

"మా ఆయన ఇప్పటినుంచీ పిల్లలొద్దన్నారు. కానీ నేనే ఒప్పుకోలేదు. నాకు పిల్లలంటే ప్రాణం. అసలు నేను పెళ్లి చేసుకున్నదే పిల్లల కోసం" అంటోంది నవ్వుతూ.

ఆ మాట వినగానే ప్రవల్లికకి శరత్ మాటలు గుర్తొచ్చాయి.

"మనింట్లో ఒక బుల్లి మొక్క ఉందనుకో. దాని చిగురాకుల మధ్య చిట్టి మొగ్గ కనిపిస్తే నీకు ఎంత ఆనందంగా ఉంటుంది?! ఎప్పుడెప్పుడు ఆ మొగ్గ వికసిస్తుందా అని ఆ మొక్క చుట్టే తిరుగుతావు. పువ్వు బాగా పెద్దదిగా అందంగా ఎదగాలని ఏవేవో ఎరువులు వేస్తావు. ఆ మొగ్గ పువ్వుగా వికసించిన రోజున నీకు కలిగే ఆనందానికి సాటి ఏదైనా ఉందా?! అదే బజారులో కొన్న పువ్వు అయితే ఈ ఆనందాలన్నీ ఉంటాయా...మన ఇంటి పొదరింటి పువ్వుకీ బజారు పువ్వుకీ అదీ తేడా!!"

శైలజ కూతురు చాలా బావుంది. బొద్దుగా, ముద్దుగా ఉంది. నోరంతా తెరిచి నవ్వుతోంది. ఆ బోసినవ్వుకి అందరూ పరవశించిపోతూ "చాలా బావుంది పాప" అని పిల్లని ఎత్తుకుంటూ ఉంటే శైలజ గర్వానందాలతో పొంగిపోతోంది.

"శరత్ ఇప్పుడిక్కడ ఉంటే తప్పకుండా ఈ పాపని ఎత్తుకుని ఉండేవాడు" అనుకుంది ప్రవల్లిక

శైలజ పాపని తీసుకుని ప్రవల్లిక దగ్గరకొస్తూ "మా రాణీగార్ని ఎత్తుకోవా నువ్వు?!" అంది

ప్రవల్లిక అప్రయత్నంగా చేతులు జాపింది. శైలజ బిడ్డని అందించింది.

పిల్లల్ని ఎత్తుకోవడం సరిగ్గా రాని ప్రవల్లిక రెండు చేతులూ జాపి అడ్డంగా పొత్తిళ్లలో ఉన్నట్టుగా ఎత్తుకుని, పసిదాని మొహంలోకి చూసింది. అప్పటిదాకా నవ్వుతూ ఉన్న పాపాయి, నవ్వడం మానేసి సీరియస్‌గా ప్రవల్లిక మొహంలోకి చూస్తోంది.

ప్రవల్లికకి చివుక్కుమంది. "నన్ను చూస్తే నీక్కూడా నవ్వు రాదా... ప్లీజ్, నవ్వు" అనుకుంది మనసులోనే

ఆ మాట అర్థమైనట్టు పాపాయి నోరంతా విప్పి నవ్వింది. ప్రవల్లిక మనసు ఒక్కసారి గంతులేసింది. పరవశించిపోతూ అప్రయత్నంగా బిడ్డని గుండెలకి హత్తుకుంది. తన మొహానికి ప్రవల్లిక రొమ్ము తగలగానే పాపాయి అలవాటైన ధోరణిలో నోరు తెరిచి పాల కోసం తడుముకోవడం ప్రారంభించింది. పసిదాని చిట్టినోరు తన రొమ్ముకి తగిలేసరికి ప్రవల్లిక గుండె ఒక్కసారిగా జల్లుమంది.

ఏదో తెలియని ఆనందంతో శరీరమంతా ప్రకంపించింది. ఆ ఆనందంలో స్వచ్ఛత, ఏదో దివ్యత్వం మనసుకు స్ఫురించాయి. ఈ లోపల పాలు దొరక్కపోయే సరికి పాపాయి ఏడుపు మొదలు పెట్టింది. కూతురి ఏడుపు వింటూనే శైలజ ఒక్క ఉదుటున వచ్చి పాపని తీసుకుంది.

ప్రవల్లిక పాపని అందిస్తూ, "శైలజా! పిల్లలు లేకపోతే ఏమవుతుంది?!" అంటూ ప్రశ్నించింది.

శైలజ చాలా తేలిగ్గా జవాబిస్తూ, "జీవితంలో పరిపూర్ణత ఉండదు. కేవలం సెక్స్ కోసం ఎవరూ పెళ్లి చేసుకోరు గదా" అనేసి పాపని తీసుకుని వెళ్లిపోయింది.

ఒక్క ముక్కలో గీత బోధించినట్టయింది ప్రవల్లికకి. తన కర్తవ్యం కూడా తెలిసొచ్చింది. ఆఫీసులో సెలవుకి చెప్పేసి, సాయంత్రానికల్లా బస్సెక్కి అత్తవారి ఊరికి బయల్దేరింది.

ఏడాది తిరక్కుండా నెల రోజుల పసికందుని ఒళ్లో పెట్టుకుని బాలసార పీటల మీద కూర్చున్న ప్రవల్లిక మొహం, ఎన్నడూ లేనంత అందంగా, ఆనందంగా మెరుపులీనుతూంటే, ఆ మెరుపుల్ని చూస్తూ మైమరచిపోయాడు శరత్!!

వచ్చేవారం కథ..

**కృష్ణపక్షం**

**- జొన్నలగడ్డ రామలక్ష్మి**

మేధో క్రీడ చదరంగంలో విశ్వగురువును తానేనని భారత్ చాటుకొంది. 2024 చదరంగ ఒలింపియాడ్ పురుషుల, మహిళల టీమ్ విభాగాలలో బంగారు పతకాలు సాధించడంతో పాటు..వ్యక్తిగత విభాగంలో సైతం సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శించింది. ఇతిహాస క్రీడ చదరంగంలో భారత 'బంగారు కల' ఎట్టకేలకు నెరవేరింది. చదరంగ ఒలింపియాడ్ లో స్వర్ణపతకాలు సాధించాలన్న భారత పురుషుల, మహిళల జట్ల లక్ష్యం సాఫల్యమయ్యింది.

# చదరంగ 'విశ్వగురువు' భారత్!

హంగరీ రాజధాని బుడాపెస్ట్ వేదికగా ముగిసిన 45వ విశ్వచదరంగ ఒలింపియాడ్ పురుషుల, మహిళల విభాగాలలో రష్యా, చైనా, అమెరికా, కజకిస్థాన్ జట్ల ఆధిపత్యానికి భారత్ తొలిసారిగా గండి కొట్టి స్వర్ణపతకాలు కైవసం చేసుకోడం ద్వారా చరిత్ర సృష్టించింది.

ఒలింపిక్స్ తరహాలోనే చదరంగంలోనూ ప్రపంచ దేశాల నడుమ ప్రతి రెండేళ్లకు ఒలింపియాడ్ నిర్వహిస్తారు. పురుషుల, మహిళల టీమ్ విభాగాలతో పాటు వ్యక్తిగత విభాగాలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాల కోసం అంతర్జాతీయ చదరంగ సమాఖ్య పోటీలు నిర్వహిస్తూ వస్తోంది. భారత్ ఇప్పటి వరకూ పురుషుల టీమ్ విభాగంలో రెండంటే రెండు కాంస్య పతకాలు సాధించగలిగింది. ట్రోమ్సో వేదికగా జరిగిన 2014 ఒలింపియాడ్, 2022 చెన్నై చదరంగ ఒలింపియాడ్ పోటీలలో భారత పురుషుల జట్టు కంచు పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే.. 2024 ఒలింపియాడ్‌లో అంచనాలకు మించి రాణించి భారత్ పురుషుల, మహిళల విభాగాలలో విశ్వవిజేతగా అవతరించింది.

### యువగ్రాండ్ మాస్టర్ల జోరుతో....

భారత చదరంగం అనగానే ఐదుసార్లు విశ్వవిజేత విశ్వనాథన్ ఆనంద్ (54)మాత్రమే గుర్తుకు వస్తాడు. ఆయన వారసులుగా మెరికల్లాంటి నలుగురు కుర్ర గ్రాండ్ మాస్టర్లు దూసుకొచ్చారు. తెలుగుతేజాలు పెంటేల హరికృష్ణ, అర్జున్ ఇరగేసిలతో పాటు గుకేశ్, ప్రజ్ఞానందా, విధిత్ గుజరాతీ భారత పురుషుల జట్టులోసభ్యులుగా ఉంటే..మహిళల జట్టుకు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక, తాన్యా సచ్ దేవ్, వైశాలీ, దివ్య దేశ్ ముఖ్, వంటికా అగర్వాల్ ప్రాతినిధ్యం వహించారు.

టీమ్ స్వర్ణ పతకం కోసం మొత్తం 11 ప్రపంచ మేటి జట్లు తలపడితే భారత్ తిరుగులేని విజేతగా అవతరించింది. టీమ్ విభాగంలో బంగారు పతకం సాధించాలంటే జట్టులో ఒకరో ఇద్దరో ప్రతిభావంతులు ఉంటే సరిపోదు. జట్టులోని ఐదుగురు సభ్యులు ఒకేస్థాయి ప్రతిభ కలవారైతేనే విజేతగా నిలిచే అవకాశం ఉంటుంది. భారత పురుషులజట్టు తొలిరౌండ్లో మొరాకోను 4-0తోనూ, రెండోరౌండ్లో ఐస్ లాండ్ ను 4-0తోను చిత్తు చేయడం ద్వారా శుభారంభం చేసింది. మూడోరౌండ్లో ఆతిథ్య హంగెరీ-బీ జట్టును 3.5- 0.5, నాలుగోరౌండ్లో సెర్బియా, 5వ రౌండ్లో అజర్ బెజాన్, 6వ రౌండ్ లో హంగెరీ ప్రధానజట్టును, 7వ రౌండ్లో చైనాను 2.5- 1.5తోను, 8వ రౌండ్లో ఇరాన్ ను సైతం 3.5- 0.5 పాయింట్లతోను అధిగమించింది.

కీలక 9వ రౌండ్ లో ఉజ్బెకిస్థాన్‌తో పోరును 2-2తో సమం చేయడంతో పాటు 10వ రౌండ్లో పవర్ ఫుల్ అమెరికాను సైతం 2.5- 1.5 పాయింట్లతో కంగు తినిపించడం ద్వారా బంగారు పతకానికి చేరువయ్యింది. నిర్ణయాత్మక ఆఖరి, 11వ రౌండ్ పోరులో స్లవేనియాపై 3.5- 0.5తో నెగ్గడం ద్వారా విశ్వవిజేతగా భారత్ తొలిసారి స్వర్ణపతకం అందుకోగలిగింది.

భారత విజయాలలో తెలంగాణా గ్రాండ్ మాస్టర్ అర్జున్, తమిళనాడు గ్రాండ్ మాస్టర్ గుకేశ్ ప్రధానపాత్ర పోషించారు. మొత్తం 22 పాయింట్లకు భారతజట్టు 21 పాయింట్లు సంపాదించడం ద్వారా అగ్రస్థానంలో నిలిచింది.

### మహిళల విభాగంలోనూ అదేజోరు...

మహిళల విభాగంలో నిలకడగా రాణిస్తూ వచ్చిన భారత్‌కు ఆఖరి రౌండ్లో అదృష్టం కూడా కాస్త కలసి వచ్చింది. జమైకా, చెక్ రిపబ్లిక్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, కజకిస్థాన్,ఆర్మేనియా, జార్జియా, పోలెండ్, అమెరికా, చైనా జట్లను ఓడించిన భారత్ ఆఖరి, 11వ రౌండ్ లో అజర్ బేజాన్‌ను 3.5-0.5 పాయింట్లతో చిత్తుచేసి తొలిసారిగా బంగారు పతకం అందుకోగలిగింది. నిర్ణయాత్మక 11వ రౌండ్ పోరులో టైటిల్ ఫేవరెట్ కజకిస్థాన్‌ను అమెరికా నిలువరించడంతో భారత మహిళలకు బంగారు పతకం ఖాయమయ్యింది.

### భారతజట్లకు ప్రధాని ప్రశంసలు...

చదరంగ ఒలింపియాడ్ లో తొలిసారిగా బంగారు పతకాలు సాధించడం ద్వారా దేశానికే గర్వకారణంగా నిలిచిన భారతజట్ల సభ్యులను ప్రధాని నరేంద్ర మోడీ తన నివాసానికి పిలిపించుకొని మరీ అభినందించారు.గంటపాటు భారత గ్రాండ్ మాస్టర్లతో గడపడం ద్వారా వారిలో స్ఫూర్తిని నింపారు. మొత్తం 11 రౌండ్ల పోరులో గుకేశ్ 10 పాయింట్లు సాధించడం ద్వారా అత్యధిక విజయాలు సాధించిన ఆటగాడిగా వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం సాధించ గలిగాడు.

### పతక విజేతలపై కానుకల వర్షం...

చదరంగ ఒలింపియాడ్ బంగారు పతక విజేతలకు కేంద్ర క్రీడామంత్రిత్వశాఖతో పాటు.. భారత చదరంగ సమాఖ్య, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రప్రభుత్వాలు నగదు బహుమతులు ప్రకటించాయి. భారతజట్టులోని ఒక్కో సభ్యుడికి 25 లక్షల రూపాయల చొప్పున జాతీయ చెస్ సమాఖ్య అందచేసింది. శిక్షకులు, సహాయశిక్షకులకు సైతం నగదు బహుమతులు ప్రకటించింది.

యువగ్రాండ్ మాస్టర్ గుకేశ్‌కు రూ.70 లక్షలు, ప్రజ్ఞానందకు రూ.70 లక్షలు, అర్జున్ ఇరగేసికి రూ.45, విదిత్ గుజరాతీకి రూ.45, హరికృష్ణకు రూ.45 లక్షలు, ద్రోణవల్లి హారికకు రూ.45 లక్షలు,వైశాలికి రూ. 70 లక్షలు, దివ్యదేశ్ ముఖ్‌కు రూ.45 లక్షలు, వంటికా అగర్వాల్‌కు రూ.45 లక్షలు, తాన్యా సచ్ దేవకు రూ.45 లక్షల నగదు దక్కింది.

అర్జున్, హారికలకు తెలంగాణ ముఖ్యమంత్రి 25 లక్షల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. ప్రపంచ చదరంగంలో విశ్వనాథన్ ఆనంద్ వ్యక్తిగత విభాగంలో ఐదు ప్రపంచ టైటిల్స్‌తో అతిగొప్ప విజయాలతో దేశానికే గర్వకారణంగా నిలిస్తే.. ఇప్పుడు ఒలింపియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు సాధించిన విజయాలు అతిపెద్దవిగా మిగిలిపోతాయి. ★

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# రైతు మేళాతో గిట్టుబాటు ధరలు

**అనకాపల్లి :** రైతు మేళాల ద్వారా అందరికీ నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి ఉండడమే కాకుండా దళారీలు లేకుండా నేరుగా రైతులకే గిట్టుబాటు ధర లభిస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి జలగం కుమారస్వామి అన్నారు. భా.కి. సంఘ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28,29 తేదీలలో ఇక్కడి వివి రమణ రైతుభారతి కళామందిర్‌లో మేళా జరిగింది. మేళాను కుమార స్వామి ప్రారంభించి ప్రసంగించారు. రైతులు గ్రామాలలో పండించిన పంటలను ప్రదర్శించి, విక్రయించారు.

రెండవరోజు కార్యక్రమంలో పట్టణ వాసులు విశేషంగా పాల్గొన్నారు. రైతులు ఉత్సాహంగా వారి ఉత్పత్తులను విక్రయించారు. టీడీపీ యువనేత దాడి రత్నాకర్, పార్టీ ముఖ్య నాయకులు పైలా ప్రసాద్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా నాగజగదీష్ పాల్గొని మంచి కార్యక్రమాన్ని చేపట్టారని, అనకాపల్లి బెల్లంకు గల ప్రాచుర్యాన్ని మరల పూర్వ వైభవస్థితికి తీసుకు రావాలని, అందుకు తగు సహకారం అందిస్తామని తెలిపారు.

ఉత్తమంగా నిర్వహించి వ్యాపారం నిర్వహించి నందుకుగాను అచ్చుతాపురం రైతు సంఘం స్టాల్‌కు పురస్కారం దక్కింది. రెండురోజుల పాటు పాల్గొన్న సందర్శకులకు కూపన్స్ ద్వారా లక్కీ డ్రా నిర్వహించి, విజేత మాడుగుల మండల రైతు పోతురాజుకు పైలా ప్రసాద్‌నాయుడు బహుమతి అందజేశారు. ఈ రకమైన మేళాలు విస్తృతంగా జరగాలని రైతు సంఘాలు ఆశాభావం వ్యక్త పరిచాయి.

ఎఫ్‌పీసీలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌లో తమ ఉత్పత్తులను ప్రదర్శించి అమ్మకానికి పెట్టడంతో పలువురు సందర్శకులు నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ఈ మేళాలో విశాఖపట్నం, విజయనగరం నుంచి 4, శ్రీకాకుళం 2, తూర్పు గోదావరి 1, అనకాపల్లి జిల్లా నుంచి 8 రైతు ఉత్పత్తి దారుల సంఘాలు పాల్గొన్నాయి. ఈ మేళాలో కృషి విజ్ఞానకేంద్రం చైర్మన్ బీవీ శ్రీరామ్‌మూర్తి, సీనియర్ సైంటిస్ట్ కె.శైలజ, విశాఖ పట్నం మిద్దితోటల సంఘం అధ్యక్షులు దాట్ల సుబ్ర మణ్యవర్మ, అగ్రికల్చర్ సైంటిస్ట్ కె.అశోక్ కుమార్, భారతీయ విద్యా కేంద్రం అధ్యక్షులు రాపర్తి సత్య నారాయణ పాల్గొన్నారు.

# కామారెడ్డిలో మహాకవుల జయంత్యుత్సవం

**కామారెడ్డి:** సెప్టెంబర్ 29న సామాజిక సమరసత ఆధ్వర్యంలో స్థానిక వశిష్ఠ డిగ్రీ కళాశాలలో తెలుగు సాహిత్యంలో మేరునగధీరులైన కవులు గుర్రం జాషువా, బోయి భీమన్న, దున్నఇద్దాసు, చిలకమర్తి లక్ష్మినరసింహం పంతులు జయంతి కార్యక్రమం ఉత్సహంగా జరిగింది. అతిథిగా తెలంగాణ కళావిభాగం కన్వీనర్ బండిరాజుల శంకర్, యాదగిరిజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పోరెడ్డి రంగయ్య, సామలకిరణ్, బండకాడి అంజయ్య గౌడ్ అష్టావధాని పాల్గొన్నారు. కామారెడ్డి, నిర్మల్, సిద్దిపేట, మెదక్, రంగారెడ్డి జిల్లాల నుండి 40 మంది కవులు పాల్గొన్నారు. సామాజిక సమరసత గౌరవ అధ్యక్షులు తుమ్మ రామచంద్రం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సమరసత ఇందూర్ విభాగ్ సహ సంయోజక్ సంగన్నగారి బాలరాజు గౌడ్, అధ్యక్షుడు అమృత రాజేంద్ర పాల్గొన్నారు.

# 1200 మంది గిరిజన బాలలతో నెల్లూరులో మేళా

**నెల్లూరు :** స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్‌లో సెప్టెంబర్ 29, 2024న బాలమేళా జరిగింది.సింహపురి వైద్య సేవా సమితి ఆధ్వర్యంలో ఏడు మండలాల్లోని 50 కేంద్రాలలో జరుగుతున్న బాలసంస్కార కేంద్రాల (సాయం బడులు) నుండి దాదాపుగా 1200 మంది గిరిజన బాలబాలికలు పాల్గొన్నారు. ఇంకా ఈ బాలల తల్లిదండ్రులు, శిక్షణ ఇస్తున్న ఆచార్యులు

కూడా మేళాకు హాజరయ్యారు. ఇస్కాన్ దేవాలయ అధ్యక్షులు సుఖదేవ స్వామి మహారాజ్ జ్యోతిప్రజ్వలన గావించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత బ్యాంకు ఉద్యోగి యాదగిరి సుధాకరరావు, ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యాకారిణి సభ్యులు దువ్వూరు యుగంధర్ ప్రసంగించారు. మేళాలో పాల్గొన్నవారికి ప్రేరణ, స్ఫూర్తిని ఇచ్చే విధంగా, ఉత్సాహాన్ని నింపే తీరులో వారు ప్రసంగించారు. గిరిజనులు కూడా అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు ఈగా రామయ్య కార్యక్రమం నిర్వహించారు.

ముగింపు కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి సభ్యులు దువ్వూరు యుగంధర్ ప్రసంగిస్తూ గిరిజనులు భావిభారత పౌరులైన విద్యార్థుల విద్యాభివృద్ధి, మానసిక వికాసం, ఆరోగ్య పరిరక్షణతో పాటుగా వారి సర్వతోముఖాభివృద్ధికి చేయూతనందిస్తున్న సింహపురి వైద్యసేవా సమితి ట్రస్టు సేవలను అభినందించారు. సింహపురి వైద్య సేవాసమితి ట్రస్టు వైస్ చైర్మన్ బాలు సుబ్బారావు, కోశాధికారి గుర్రం సుధాకర్‌రావు, జయభారత్ హాస్పిటల్ మేనేజర్ గురుప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు చక్కగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ పీబీకే పరిమళ, రిటైర్డ్ డీఐజీ చౌటూరు వెంకటేశ్వర్లు, భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి జేపీ జైన్, రామకృష్ణ సేవాసమితి నుండి హరనాథ్, సేవాభారతి జిల్లా అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డా॥ జీఏ సుబ్రమణ్యం. శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేత భయ్యా రవి, వాత్సల్య కార్యదర్శి సాంబశివరావు, సత్యసాయి సేవా సంస్థ అధ్యక్షులు సుధాకర్‌రావు, నెల్లూరు పుర ప్రముఖులు హాజరైనారు.

సాయంబడులు సంయోజకులు ఇంచార్జ్ నంబూరు సుబ్బారావు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాయామ నిర్వహణలో ప్రముఖపాత్ర పోషించారు.

అనేక మంది వక్తలు తమ ప్రసంగాల్లో సింహపురి వైద్యసేవాసమితి ఆధ్వర్యంలో గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికి జరుగున్న అనేక కార్యక్రమాలను గురించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇస్కాన్, సత్యసాయి సేవాసమితి, రామకృష్ణ సేవా సమితి, భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్, బాబారామ్‌దేవ్ మందిర్ ట్రస్ట్, జనహిత సంస్థలకు సంబంధించిన ప్రముఖులు భవిష్యత్‌లో సింహపురి వైద్యసేవాసమితి గిరిజనుల కోసం నడుపుతున్న కార్యక్రమాలకు తమవంతు సహకారమందిస్తామని తెలియజేశారు.

## తెలుసుకుందాం

# నీలకంఠేశ్వర ఆలయం
## నిజామాబాద్

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈ ఆలయం కొలువుదీరింది. శివలింగం స్వయంభువుగా వెలిసిన శివాలయమిది. 1వ శతాబ్దంలో ఈ ఆలయాన్ని జైనుల కోసం శాతవాహన రాజు శాతకర్ణి - 2 నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణం ఉత్తర భారతీయ నిర్మాణ శైలిలో ఉంటుంది. ఇది దేవాలయంగానే కాకుండా నిజాం వ్యతిరేక పోరాటంలో రజాకార్లపై తిరుగుబాటు చేసిన స్థానిక ఉద్యమకారులకు రహస్య స్థావరంగానూ నిలిచింది. ఈ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఆంధ్రమహాసభ తెలంగాణ విమోచన పోరాటానికి నాంది పలికింది.

## కథ

# కోతి - రొట్టె

అనగనగా ఓ ఊరు.. ఆ ఊరిలో రెండు పిల్లి పిల్లలుండేవి.

ఒకరోజు ఆహారం కోసం వెతుకుతూ ఉండగా వాటికొక రొట్టె దొరికింది.

దానిని పంచుకునే క్రమంలో వాటి మధ్య గొడవ జరిగింది.

రొట్టెను ముందు నేను చూశానని ఒకటి.. నేను ముందు పట్టుకున్నానని మరొకటి ఇలా గొడవకు దిగాయి.

ఎంతకూ తేలకపోయేసరికి ఆ రొట్టె తీసుకుని కోతి వద్దకు వెళ్లి తీర్పు చెప్పమన్నాయి.

ఆ రొట్టెను చూసిన కోతి దానిని ఎలాగైనా కాజేయాలనుకుంది.

## పద్యం

అల్పుడెపుడుఁబల్కునాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

**భావం :** తక్కువ బుద్ధి గలవాడు ఎప్పుడూ గొప్పలు చెప్పుచుండును. మంచి బుద్ధి గలవాడు తగినంత మాత్రమే మాట్లాడును. కంచు మోగినంత పెద్దగా బంగారం మ్రోగదు కదా! అని భావం.

## శ్లోకం

శనైः పంథాः శనైः కంథాः
శనైः పర్వత బంధనమ్
శనైర్విద్యా శనైర్విత్తం
పంచైతాని శనైः శనైः

**భావం :** మార్గ నిర్దేశనం, బొంత కుట్టడం, పర్వతాన్ని దాటడం, విద్యను గ్రహించడం, ధనం సమీకరించడం..ఈ ఐదు పనులు నిదానంగా చేయాలి.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| స్వాగతం | ఆలస్యం |
| తన | వీడ్కోలు |
| శీఘ్రం | పర |
| సాధ్యం | మెత్త |
| గట్టి | అసాధ్యం |

**జవాబులు :** స్వాగతం-వీడ్కోలు; తన-పర; శీఘ్రం-ఆలస్యం; సాధ్యం-అసాధ్యం; గట్టి-మెత్త

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

కె. మాధవన్

కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్ట్ నాయకుడు. 1915 ఆగస్ట్ 25న జన్మించారు. పాఠశాల వయసులోనే స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. అనంతరం ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 ఆగస్ట్ 20న అరెస్టై ఆరు నెలల పాటు కఠిన కారాగారం శిక్షను అనుభవించారు. కాంగ్రెస్ పార్టీలో, సీపీఐలో చురుగ్గా పనిచేశారు. 2016 ఆగస్ట్ 25న మరణించారు.

అది ఒక త్రాసు తెచ్చి రొట్టెను రెండు ముక్కలు చేసింది.

ఒకదానిలో బరువు ఎక్కువైందని దానిలో కొంచెం తినేసింది.

ఈసారి మరోపక్క బరువైంది.. రెండోదానిలో కొంచెం తినేసింది.

ఇలా రొట్టె మొత్తాన్ని తినేసింది. తాము తెచ్చిన రొట్టెను ఆ కోతి తినేస్తుంటే ఆ పిల్లి పిల్లలు ఆకలితో చూస్తూ ఉండిపోయాయి.

ఇద్దరూ రాజీ పడి చెరో ముక్క తీసుకొని ఉంటే ఆకలి తీరేదని.. అనవసరంగా కోతి దగ్గరికి వెళ్లి తప్పు చేశామని తెలుసుకున్నాయి. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఢిల్లీ కొత్త సీఎంగా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?
2. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఏ రోజు జరుపుకుంటారు?
3. ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు లభించిన తెలుగు సినీ హీరో ఎవరు?

సమాధానాలు : 1. ఆతిశీ; 2. సెప్టెంబర్ 28; 3. మోహన్‌లాల్ ఏరంజీవి.

## మెదడుకు మేత

తెల్లటి శనగలలో
ఒకటే రాయి..
చేతితో చల్లడం..
నోటితో ఏరడం..
ఏమిటది?

జవాబు : ఉప్పు

## మంచిమాట

విజయం
సాధించాలంటే..
మొదట చేసే పనిని
ప్రేమించాలి!

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీ నరసమ్మ
ఇప్పుడు మీ కోసం
సరికొత్త ప్యాకింగ్‌లో
సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
PREMIUM
CRANE
BETEL NUT PIECES
₹5
CRANE
SWEET BETEL NUT PIECES
Since 60 Years
TARA ◆ 9044

# వారఫలాలు

07-13 అక్టోబర్ 2024

సింహంభట్ల సుబ్బారావు
6300674054

## మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొన్ని కార్యక్రమాలు జాప్యమైనా పూర్తి చేస్తారు. ఆత్మీయుల సలహాలతో కొన్ని నిర్ణయాలు. ఆస్తుల విషయంలో ఒప్పందాలు. అనుకున్న రాబడి దక్కి అవసరాలు తీరతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. 7,8తేదీలలో అనుకోని ప్రయాణాలు. అప్పులు చేస్తారు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

## వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం ఆశించినంతగా పెరుగుతుంది. సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. ఇంటి నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. కొత్త కాంట్రాక్టులు పొందుతారు. వ్యతిరేక పరిస్థితులు సైతం అనుకూలం. ఉద్యోగులకు అనుకూల మార్పులు ఉంటాయి. రాజకీయవేత్తలు, పరిశోధకులు, ఒక సమాచారం ఊరటనిస్తుంది. 10,11 తేదీల్లో ప్రయాణాలు వాయిదా. వృథా ఖర్చులు. గణేశోస్తోత్రాలు పఠించండి.

## మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆత్మీయుల నుంచి పిలుపు అందుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. ఇంటి నిర్మాణాలలో అవాంతరాలు తొలగుతాయి. విద్యార్థులు ఊహించని అవకాశాలు పొందుతారు. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు అవార్డులు దక్కే అవకాశం. 12,13 తేదీల్లో అనుకోని ఖర్చులు. స్నేహితులతో విభేదాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

## కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆదాయానికి ఇబ్బంది లేకుండా గడుపుతారు. చిరకాల ప్రత్యర్థులను ఆకట్టుకుని ముందుకు సాగుతారు. జీవిత భాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగులకు కొన్ని సమస్యలు తీరి ఊరట లభిస్తుంది. రాజకీయ, పరిశ్రామికవేత్తలు, రచయితల కృషి ఫలిస్తుంది. 7,8 తేదీలలో లెనిపోని ఖర్చులు. కుటుంబబాధ్యతలు పెరుగుతాయి. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

## సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ముఖ్య కార్యక్రమాలు సజావుగా పూర్తి చేస్తారు. ఒక కోర్టు వ్యవహారంలో కొంత పురోగతి కనిపిస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. వ్యాపారులకు అనుకున్న లాభాలు తథ్యం. ఉద్యోగులు పదోన్నతులు. రాజకీయ వేత్తలు, కళాకారులకు ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. 8,9 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక వేదన. దూరప్రయాణాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

## కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త కార్యక్రమాలను చేపడతారు. ఆత్మీయులతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ప్రత్యర్థులను కూడా ఆకట్టుకుంటారు. చిన్ననాటి స్నేహితుల నుంచి ఊహించని సహాయం అందుతుంది. వ్యాపారులు మరింతగా లాభపడతారు. ఉద్యోగస్తులకు అనుకూల మార్పులు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు విదేశీ పర్యటనలు. 10,11 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

## తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

బంధువులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నిరుద్యోగుల ప్రయత్నాలు ముందుకు సాగవు. కష్టం మీద ఫలితం వేరొకరిదిగా ఉంటుంది. వ్యాపారులు స్వల్ప లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు ఉండవచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు కొద్దిపాటి చికాకులు. 9,10 తేదీలలో శుభవార్తలు. ఆంజనేయ దండకం పఠించండి.

## వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఏ పని చేపట్టినా పూర్తి చేసేవరకూ విశ్రమించరు. అనుకున్న ఆదాయం సమకూరే సమయం. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. విద్యార్థులకు భవిష్యత్తుపై భరోసా ఏర్పడుతుంది. ఉద్యోగస్తులకు విధుల్లో అనుకూల పరిస్థితులు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, రచయితలకు విజయాలు. 12,13 తేదీల్లో ఖర్చులు. శివస్తోత్రాలు పఠించండి.

## ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

రాబడికి లోటు ఉండదు. అయితే ఖర్చులు కూడా తప్పకపోవచ్చు. పరిచయాలు విస్తృతమవుతాయి. విద్యార్థులు, నిరుద్యోగులు కోరుకున్న అవకాశాలు సాధిస్తారు. ఉద్యోగులు కొన్ని అవాంతరాలు ఎదురైనా అధిగమిస్తారు. రాజకీయవేత్తలు, పరిశోధకులు, క్రీడాకారులకు విదేశీ పర్యటనలు. 9,10తేదీలలో దూరప్రయాణాలు. బంధువర్గంతో విభేదాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

## మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

మొదట్లో ప్రతిబంధకాలు, సమస్యల మధ్య గడుపుతారు. క్రమేపీ అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. అవసరాలకు సరిపడ ఆదాయం సమకూరుతుంది. స్థిరాస్తి క్రయవిక్రయాలలో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారులు భాగస్వాములతో ఉత్సాహంగా గడుపుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు అవార్డులు దక్కవచ్చు. 12,13 తేదీలలో వృథా ఖర్చులు. కుటుంబంలో ఒత్తిళ్లు. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

## కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

మధ్యమధ్యలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందడుగు వేస్తారు. స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. కాంట్రాక్టర్లకు అనుకూల సమాచారం. వాహనాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగులకు హోదాలు పెరిగి ఊరట చెందుతారు. పారిశ్రామిక వేత్తలు, రచయితలు, క్రీడాకారులకు పురస్కారాలు అందుకుంటారు. 10,11 తేదీల్లో దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. శివస్తుతి మంచిది.

## మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం సంతృప్తినిస్తుంది. కొత్త వ్యక్తులతో పరిచయాలు కొంత ఉత్సాహాన్నిస్తాయి. సమాజ సేవలో భాగస్వాములవుతారు. ప్రత్యర్థులను సైతం ఆకట్టుకుంటారు. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందే సూచనలు. ఉద్యోగస్తులకు ఉన్నత పోస్టులు రావచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులు సమస్యల నుంచి ఒడ్డునపడతారు. 7,8 తేదీల్లో ఖర్చులు అధికం. ఆకస్మిక ప్రయాణాలు. ఆదిత్య హృదయం పఠించండి.

# పదరసం-484



## ఆధారాలు

**అడ్డం**

1) శాశ్వతం కాదు (4)
3) అల్లసానివారి అల్లిక అని వాడుక (4)
5) అర్జునుని మనుమడు (4)
6) ఒకరితోపాటు ఉండే బంధుమిత్రసేవకులు (4)
10) మహాకవి కాళిదాసు రచించిన ఒక నాటకంలోని నాయిక (4)
11) ఎటునుంచైనా కుడుతుంది జాగ్రత్త (2)
13) ప్రధానమైన పెద్ద రాజవీధిని ఇలా అంటారు (4)
14) మోసపూరిత పథకం (2)
15) తిండి లేదా మాట విషయంలో దీనిని అదుపులో ఉంచుకోవడం మంచిది (3)
17) ఒకవిషయంపై అదేపనిగా ధ్యాస (2)
18) వరస (4)
20) మేకులు వేయు లేదా తాళ్ళతో కట్టే గుంజ (2)
21) భట్టనారాయణకవి రచించిన ప్రముఖ సంస్కృత నాటకం (5)
22) సూర్యుడు (5)

**నిలువు**

1) పూర్వకాలకవులు తమ రచనలను వీటిమీద రాసేవారు (5)
2) అసహ్యం, జుగుప్స (3)
3) కుయుక్తులు పన్నేవాణ్ణి-నక్క అంటారు(5)
4) తిరిపం (2)
7) భాగం (2)
8) తొట్రుపాటు (4)
9) తోడ్పాటు (4)
12) ధైర్యం, తెలివి (3)
16) పైకొచ్చిన పెడబొబ్బలు (5)
17) సమస్తప్రజానీకం (ఈ వింతసమాసం చాటింపులలో చూస్తాం) (5)
18) వేడిపాత్రలను దింపే సాధనం (4)
19) మనోజ్ఞం, అందం (4)

## పదరసం - 483 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వా[1] | కి | లి[2] | | వే[3] | గి | ర[4] | పా | టు[5] | |
| తా | | త | | ద | | మ | | పా | |
| వ[6] | ల్ల | మా | లి[7] | న | | ణ[8] | మ | ర | వి |
| ర | | | క | | బ్రే[9] | మ | | పొ | |
| ణం[10] | ర[11] | భ | ఆ | | | హ[12] | ల్లు | | |
| | తి | | | శ్రీ[13] | క[14] | ర్షి | | కం[15] | బ[16] |
| ఆ[17] | గ | డా | లు[18] | | ట్టు | | చి[19] | | డ |
| లా | | | ణా | | బా[20] | ద | ర | బం | దీ |
| ప | | చో[21] | ర | బా | టు | | కా | | ది |
| ను[22] | టి | | తి | | | శ్రీ[23] | లం | క | |

'అరవింద సమేత' సినిమా తర్వాత నాలుగేళ్లకు 'ఆర్.ఆర్.ఆర్.' మూవీ వచ్చింది. ఎన్టీఆర్‌తో పాటు రామ్ చరణ్ హీరోగా నటించిన ఆ సినిమా జాతీయ స్థాయిలో చక్కని విజయాన్ని అందుకుంది. అంతేకాదు... ఆస్కార్ వేదికపై బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో అవార్డునూ దక్కించు కుంది. ఆ తర్వాత రెండేళ్లకు వచ్చిన సినిమా 'దేవర'. 'మిర్చి'తో దర్శకుడిగా కెరీర్ ప్రారంభించిన కొరటాల శివ 'ఆచార్య'తో తొలి పరాజయాన్ని ఎదుర్కొన్నాడు. గతంలో ఎన్టీఆర్‌తో 'జనతా గ్యారేజ్' వంటి హిట్ సినిమా తీసిన కొరటాల ఇప్పుడు 'దేవర'తో మరో హిట్ ఇస్తాడా? 'ఆచార్య' పరాజయాన్ని మరిచేలా చేస్తాడా? అనే అందరూ ఆలోచించారు. పలుమార్లు వాయిదా పడిన 'దేవర'విడుదల ఎట్టకేలకు సెప్టెంబర్ 27న జనం ముందుకు వచ్చింది. విశేషం ఏమంటే... 23 సంవత్సరాల క్రితం ఇదే తేదీన ఎస్. ఎస్. రాజమౌళి - ఎన్టీఆర్ కాంబినేషన్ లో 'స్టూడెంట్ నంబర్ 1'మూవీ విడుదలైంది.

# వెండితెరను ఎరుపెక్కించిన దేవర

'దేవర' విషయానికి వస్తే..... ఇది స్వాతంత్ర్యానికి పూర్వం మొదలైన కథ. కోస్తా సముద్ర తీర ప్రాంతంలోని పల్లెల్లో నివశించే మత్స్య కారులు... ఈ దేశ సంపద పరాయి దేశాల వాళ్లు తరలించుకుపోకుండా కాపాడుతుంటారు. భయం అంటే తెలియని ఆ నాలుగు పల్లెల ప్రజల గొప్పతనాన్ని అప్పటి రాజులు కూడా గుర్తించి, వారి ఆలనాపాలనా చూసుకుంటారు. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వాలు వారిని వట్టించుకోవు. దాంతో వారు సముద్ర ప్రయాణికులను దోచుకుంటూ జీవిస్తుంటారు. వీరి తెగింపు చూసి కొందరు స్వార్థపరులు అక్రమ ఆయుధాలను దొంగిలించే పనికి వీరిని పురమా యిస్తారు.

ఆ ఆయుధాలతోనే సమాజంలో అరాచకాలకు పాల్పడుతూ ఉంటారు. ఆ నాలుగు గ్రామాలను తన అదుపులో ఉంచుకునే దేవర (ఎన్టీఆర్) మొదట్లో ఆ పనికి సై అన్నా... ఆ తర్వాత తాము చేసే పని కారణంగా తమ పల్లె వాసులకూ అన్యాయం జరుగుతోందని గ్రహిస్తాడు. ఆ తప్పు మరెవరూ చేయకుండా కట్టడి చేస్తాడు. చేపలు పట్టుకునే జీవితాన్ని సాగిద్దామని హితబోధ చేస్తాడు. దేవరలోని మంచితనం, మానవత్వం మిగిలిన పల్లె వాసులకు, వాటి పెద్దలకు లేకపోవడంతో వారు సముద్రంలోకి వెళ్లి తీరతామని పట్టుబడతారు. వారిని నిలువ రించడం కోసం దేవర కుటుంబాన్ని, పల్లెను వదిలి సముద్రం మీదనే మకాం పెట్టి, సముద్రంలోకి దోచుకోవడానికి వచ్చే వాళ్ల ఆట కట్టిస్తుంటాడు. అయితే 'దేవర'ను ఎదుర్కొనడానికి దీర్ఘకాలం యువకులకు తర్ఫీదును ఇచ్చిన 'భైర' (సైఫ్ అలీఖాన్) కోరిక నెరవేరిందా?తండ్రి సముద్రంలోకి వెళ్లిపోవడంతో దేవర కొడుకు వర ఏం చేశాడు? అతని కుటుంబానికి ఎదురైన కష్టాలు ఏమిటీ? అనేదే సినిమా ప్రథమ భాగం కథ. ఈ సినిమా ద్వితీయ భాగం రావాల్సి ఉంది. నిజానికి దేవర కథలో ఎలాంటి కొత్తదనం లేదు. అక్రమ ఆయుధాలను తెలిసో తెలియకో, డబ్బుల కోసమో సరఫరా చేసే కథానాయకులు ఒకానొక సమయంలో జ్ఞానోదయం కలిగి, ఆ పని ఆపేయడం, వాటి ద్వారా సమాజానికి హాని చేస్తున్న వారితో పోరాటం జరపడం అనేది కొన్నేళ్లుగా సినిమాలలో చూస్తున్నాం. ఇది కూడా అలాంటిదే. అయితే కథానాయకుడి పోరాట, ఆరాటాలకు ఇందులో సముద్రం వేదిక అయ్యింది. అంతే. సముద్రంలోని నౌకలను దోచుకోవడం, సముద్రం మీద, లోపల పోరాటాలు చేయడం అనేవి తెలుగువారికి కాస్తంత కొత్తగా అనిపిస్తాయి. వీటికి సంబంధించిన మేకింగ్ మీద పెట్టిన శ్రద్ధ రచయిత, దర్శకుడు కొరటాల శివ మిగిలిన సన్నివేశాల మీద పెట్టలేదు.

దేవర కుటుంబానికి సంబంధించిన సన్నివేశాలు, ద్వితీయార్థంలో వచ్చే దేవర కొడుకు, తంగ (జాన్వీ కపూర్) మీద తీసిన సన్నివేశాలు అన్నీ తేలి పోయాయి. చాలా కృత్రిమంగా ఉన్నాయి. దాంతో ఏ సన్నివేశం తోనూ ప్రేక్షకుడు మమేకం కాలేదు. ఎన్టీఆర్ తన నటనతో రక్తి కట్టించాడు.తను కనిపించినంత సేపు బాగానే ఉంటుంది. మిగతా సన్నివేశాలను చూస్తున్నప్పుడు అనహనం వెంటాడుతూ ఉంటుంది. పైగా ఇది దాదాపు మూడు గంటల నిడివి గల సినిమా. అక్కడికీ కొంత ట్రిమ్ చేశారని అంటున్నారు.

కథను పకడ్బందిగా రాసుకోవడంలోనే కాదు... సన్నివేశాల చిత్రీకరణలోనూ దర్శక నిర్మాతలు సీరియస్‌గా లేరనిపిస్తుంది. గతంలో 'ఆచార్య' చిత్రంలోనూ చిరంజీవి సరసన కాజల్‌ను నాయికగా పెట్టుకుని కొన్ని సన్నివేశాలు చిత్రీకరించి, ఆ తర్వాత పూర్తిగా ఆ పాత్రను తొలగించారు. ఇందులోనూ కొన్ని సన్నివేశాలతో పాటు ఓ యుగళ గీతాన్ని సైతం తీసేశారు. అంటే... సినిమా నిడివి ఎంత వస్తుంది? ఆ సన్నివేశాలు, పాటలు అవసరమా?కాదా? అనే ఆలోచనతో చేయలేదన్న మాట. ఒక్క రోజు షూటింగ్ అంటే రూ. లక్షల వ్యయం. మరి అంత అనాలోచి తంగా షూటింగ్ చేస్తే చివరకు నష్టపోయేది నిర్మాతే కదా! పేరున్న నటీనటులు చాలామంది ఉన్నా, శివ వారి నుండి ఆశించిన స్థాయిలో నటనను రాబట్టు కోలేకపోయాడు.

అయితే సాంకేతిక నిపుణుల పనితనం బాగా కనిపిస్తుంది. రత్నవేలు సినిమాటోగ్రఫీ, అనిరుధ్ రవిచందర్ నేపథ్య సంగీతం, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ చిత్రాన్ని చాలా వరకూ నిలబెట్టాయి. తొలి రోజు భారీ వసూళ్ళు సాధించినా అవి నిదానంగా తగ్గుముఖం పట్టాయి. ఎన్టీఆర్ సోదరుడు కళ్యాణ్ రామ్ సమర్పణలో కొసరాజు హరికృష్ణ, మిక్కిలినేని సుధాకర్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు.

రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేసిన ఏ హీరోకైనా ఆ తర్వాత పరాజయం తప్పదని పరిశ్రమలో ఓ నమ్మకం ఏర్పడిపోయింది. అలా నటించిన హీరోల చిత్రాలు దానిని నిజం చేశాయి. దాదాపు 23 సంవత్సరాల క్రితం మొదలైన ఈ సెంటిమెంట్‌ను కారణాలు ఏవైనా మన హీరోలు అదే బాటలో సాగారు.

చిత్రం ఏమంటే.. 'త్రిపుల్ ఆర్' తర్వాత రామ్ చరణ్ కొరటాల శివ దర్శకత్వంలోనే 'ఆచార్య'లో నటించాడు. అది ఫ్లాప్ అయ్యింది. అలానే 'త్రిపుల్ ఆర్' తర్వాత ఎన్టీఆర్ సైతం కొరటాల దర్శకత్వంలోనే 'దేవర' చేయడం కాకతాళీయం. కానీ ఈ ఇద్దరినీ రాజమౌళి సెంటిమెంట్ నుండి బయట పడేయడంలో కొరటాల శివ విఫలమయ్యాడు. వెండితెరను ఎరుపెక్కించిన 'దేవర' యాక్షన్ ప్రియులకు నచ్చుతుందేమో కానీ మిగిలిన వారిని ఆకట్టుకోవడం కష్టమే!

అరుణ
సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

శ్రీ గురుభ్యోనమ: శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠం శృంగేరి పాలిత జైమాతాది

# శ్రీ కనకదుర్గా శ్రీ నాగలక్ష్మీ అమ్మవార్ల శరన్నవరాత్రోత్సవములు

కనకదుర్గా క్రాస్ రోడ్స్, బషీర్‌బాగ్, భాగ్యనగర్ - 500 029.

ఫోన్ : 040 - 2323 7431, 2323 0858 | e-mail : kdnltemple@gmail.com

శ్లో॥ దేహి సౌభాగ్యం ఆరోగ్యం దేహిదేవి పరం సుఖం రూపం దేహి జయం దేహి యశోదేహి ద్విషో జహి:

సనాతనముగా బషీర్‌బాగ్ చౌరస్తాలో వెలిసియుండి భక్తులకు కొంగుబంగారమై సదా కాపాడుతూ
శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీశారదా పీఠాధీశ్వర అనంత శ్రీవిభూషిత శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారు
మరియు శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో
శ్రీ క్రోధినామ సంవత్సర ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి గురువారము **03.10.2024** నుండి ఆశ్వీయుజ శుద్ధ దశమి
శనివారము **12.10.2024** వరకు శ్రీ కనకదుర్గా, శ్రీ నాగలక్ష్మి అమ్మవార్లకు శరన్నవరాత్రోత్సవములు జరుగును.
కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని
అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని మనవి.




## కార్యక్రమ వివరములు

**02.10.2024** బుధవారము (మహాలయ అమావాస్య)
ఉ॥ **8.25** ని॥లకు మూల విరాట్టులకు మహాబలాభిషేకము

| | | | |
|---|---|---|---|
| 03.10.2024 | గురువారము | పాడ్యమి | శ్రీ శైలపుత్రీదేవి అలంకారం |
| 04.10.2024 | శుక్రవారము | విదియ | శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం |
| 05.10.2024 | శనివారము | తదియ | శ్రీ వైష్ణవిదేవి అలంకారం |
| 06.10.2024 | ఆదివారము | చవితి | శ్రీ మహాగౌరీదేవి అలంకారం |
| 07.10.2024 | సోమవారము | పంచమి | శ్రీ సిద్ధిధాత్రి అలంకారం -లక్ష కుంకుమార్చన |
| 08.10.2024 | మంగళవారము | షష్ఠి | శ్రీ సరస్వతి అలంకారం (మూల నక్షత్రం) |
| 09.10.2024 | బుధవారము | సప్తమి | శ్రీ మహాకాళీదేవి అలంకారం |
| 10.10.2024 | గురువారము | అష్టమి | శ్రీ మహాలక్ష్మి అలంకారం ( సద్దుల బతుకమ్మ ) |
| 11.10.2024 | శక్రవారము | నవమి | శ్రీ మీనాక్షిదేవి అలంకారం - మహా పూర్ణాహుతి |
| 12.10.2024 | శనివారము | దశమి | శ్రీ విజయదుర్గ అలంకారం - శమీ పూజ |

12.10.2024
శనివారం రాత్రి 7.30 ని॥లకు
నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో

## రావణ దహనం

తదుపరి శమీపూజ.
ఘటోహరతి

Guruseva Dhurina, Padmasri **Dr.V.R. GOWRISHANKER** (C.E.O. and Administrator, Sri Sharada Peetham Sringeri)
**KASI V.RAO** (Branch Head) | **M. RAMARAJU** (Chairman)

## భక్తులకు విజయదశమి శుభాకాంక్షలు

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 48


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.90/-




వెల : ₹.390/-




వెల : ₹.220/-




వెల : ₹.360/-

వెల : ₹.200/-




వెల : ₹.360/-




వెల : ₹.300/-

వెల : ₹.200/-

వెల : ₹.90/-




వెల : ₹.100/-




వెల : ₹.250/-




వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687